ANDHRA JYOTI; Vijayawada; Regd. No. H 543 ★★ Telephone: 4343

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	నెలకు అడ్వాన్సు	హోల్డ్ అవుట్
	రూ. పై	రూ. పై
ఒక మాసానికి	3-25	3-75
మూడు మాసాలకు	9-50	11-25
ఆరు మాసాలకు	19-00	22-50
సంవత్సరానికి	38-00	45-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

సంపుటి 7 :: సంచిక 82 | విజయవాడ, సెప్టెంబర్ 22, 1966 గురువారం | 6 పేజీలు :: 10 పైసలు

భవనంలో మహానగరం

మాస్కో, సెప్టెంబర్ 21— అయిదువేల్ల మంది లక్షలమంది నివసించడానికి వీలైన ఒక భవనానికి ఒక మాస్కో ఇంజనీరు డిజైను తయారుచేశాడు. 35 కిలోమీటర్ల వైశాల్యంతో 1,500 మీటర్ల ఎత్తువుండే ఒక కూచి ఆకారపు నిర్మాణాన్ని ఈ ఇంజనీరు డిజైను చేశాడు. అది ఇప్పటి మాస్కో నగర కేంద్రం అంత విస్తీర్ణంలో వుంటుంది. నేటి మాస్కోనగర జనాభాకు ఎనిమిది రెట్లుమందికి అందులో వసతి కల్పించవచ్చు.

వచ్చే ఎన్నికలలో స్త్రీలకు నూటికి 15 వంతుల సీట్లు

ఎర్నాకుళం ప్రదేశ్ మహిళా కాంగ్రెసు విభాగాల కన్వీనర్ల సభలో అభ్యర్థన

"తగిన ప్రాతినిధ్యం" ఇవ్వాలనే కేంద్ర ఎలెక్షన్ కమిటీ వైఖరిపై వివిమర్శ

ఎర్నాకుళం, సెప్టెంబర్ 21— ప్రదేశ్ కాంగ్రెసు కమిటీల మహిళా విభాగాల కన్వీనర్లు, జాయింట్ కన్వీనర్ల వార్షిక సమావేశం నేడిక్కడ ఎ. ఐ. సి. సి. ఆహ్వానన సంఘం కార్యాలయంలో ప్రారంభమైనది.

ఆంధ్రప్రదేశ్ మినహా మిగిలిన రాష్ట్రాల నుంచి దాదాపు 30 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఎ. ఐ. సి. సి కార్యాలయంలో మహిళా విభాగం కార్యదర్శి శ్రీమతి ముకుల్ బెనర్జీ, వచ్చే ఎన్నికలలో మహిళల పటిష్టీకరణ గురించి నిర్దేశించిన పత్రకంపై రెండు రోజులపాటు జరిగేసమావేశంలో చర్చిస్తారు.

సమావేశానికి కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీ కె. సి. అబ్రహాం ప్రారంభోత్సవం చేస్తూ, దేశంలో సగంమంది జనాభాకు సంబంధించిన కార్యకలాపాలను నిర్వహిస్తున్న మహిళా విభాగం కృషికి ఎంతో ప్రాధాన్యం వున్నదని అన్నారు. అయితే మహిళా విభాగాలు అంత శక్తిమంతంగా వ్యవహరించడంలేదని ఆయన అన్నారు.

దీనికి కారణం రాజకీయాలలోని కక్ష నిష్ఠురాలను ఎదుర్కొనే శక్తియుక్తులను మహిళలు ఇంకా అలవరచుకొనవలసివుందనవి, కిధుల కొరత కూడా మరికొంతవరకు దోహదంచేసినదని ఆయన అన్నారు.

దేశంలో సామాన్యుణ కాంగ్రెసును సమర్థించగలరని, అందుచేత మహిళా కార్యకర్తలు మామూలు ప్రజలనుంచి ప్రోత్సాహాన్ని పొందాలని అన్నారు.

ఉన్నతాదర్శాలను చూసి కాంగ్రెసులోకి వచ్చే రోజులు గతించాయని, పోషణం, ప్రజాస్వామ్యం లక్ష్యసాధనకు ప్రజలలో విశ్వాసం కలుగజేయడం నేటి కర్తవ్యం అని ఆయన అన్నారు.

శ్రీమతి ముకుల్ బెనర్జీ మాట్లాడుతూ, ఈ సమావేశంలో ఇతర సమస్యలతోపాటు వచ్చే ఎన్నికలలో మహిళలకు నూటికి 15 వంతుల సీట్లు యివ్వాలనే కోర్కెప్రాతిపదికగురించి చర్చించడం జరగగలదని అన్నారు.

మహిళలకు "తగిన ప్రాతినిధ్యం" ఇచ్చేందుకు ప్రయత్నించాలని కేంద్ర ఎలెక్షన్ కమిటీ ఇటీవల నిర్ణయించినదని, ఈ నిర్ణయం మహిళలకు సంతృప్తికరంగా లేదని అనేమె అన్నారు.

కేరళ ప్రదేశ్ కాంగ్రెసు మహిళా విభాగాల కన్వీనర్ శ్రీమతి లీలామోదర మీనన్ స్వాగతం చెప్పారు.

జనరల్ ఎన్నికల సందర్భంలో కాంగ్రెసు అభ్యర్థులనుంచి దరఖాస్తులకు అక్టోబర్ 10వ తేదీని ఆఖరురోజుగా ప్రదేశ్ ఎలెక్షన్ కమిటీ నిర్ణయించింది.

'సంఘవిద్రోహశక్తులపై ఆంక్షలు అవసరం'

ఈ కృషిలో విద్యార్థులు ప్రముఖపాత్ర వహించవచ్చునని ప్రధాని ఇందిర ఉద్బోధ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21— సంఘ విద్రోహశక్తులపై సమాజం కొన్ని ఆంక్షలు విధించాలని, ఈ దృష్టి అందరిలోను కలిగించవలసి వున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సూచించారు.

ఈ కృషిలో విద్యార్థులు ప్రముఖ పాత్ర నిర్వర్తించవచ్చునని ఆమె అన్నారు.

నేటి ఉదయం తమను కలుసుకున్న అస్సాం విద్యార్థి బృందం సభ్యులతో ఆమె సంభాషిస్తూ విద్యార్థులు తమకు తాముగా సంఘటితమై ఏదో నిర్మాణాత్మకమైన పనిచేయవలసి, ప్రయోజనం లేని వాటిలోకి వారు తమ శక్తిని వృథా చేసుకొనరాదని అన్నారు.

ఇప్పుడు దేశం అత్యంత క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొంటున్నదని, ఈ పరిస్థితిని రాష్ట్రానికి ప్రభుత్వం శక్తికొద్దీ పాటుపడుతున్నదని ప్రధాని చెబుతూ వివిధ సమస్యల పరిష్కారంలో ప్రజల్వాసికి ప్రజల సహకారం పూర్తిగా అవసరమన్నారు.

అస్సాం విద్యార్థులు ప్రధాని కొన్ని విషయాలు పరిశీలిస్తూ తమ రాష్ట్రంలో ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు పెద్ద సమస్యలు ఎదుర్కొంటున్నట్లున్నట్టు తెలిపారు.

తరచుగా సంభవిస్తున్న వరదలతో రాష్ట్రాభివృద్ధి కార్యక్రమాలు తుడుచుపెడుతున్నవని వారు చెబుతూ జాతీయ స్థాయిలో ఈ వరదల సమస్యను పరిష్కరించాలని కోరారు.

అస్సాంలో ఆహారం కొరత వున్నదని కమ్యూనికేషన్ సౌకర్యాలు కూడా తగినంతగా లేవని వారు పేర్కొన్నారు.

గిరిజనులకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుతో తమ వ్యతిరేకిస్తున్నామని విద్యార్థులు ప్రధానికి తెలుపుతూ దీనివల్ల ప్రజల అసలు సమస్యలు పరిష్కారం కాకూలవన్నారు.

ఢిల్లీ-లాహోర్ లమధ్య 'హాట్‌లైన్' ఏర్పాటు

పని ప్రారంభించినట్టు వార్త

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21— ఇండియా, పాకిస్తాన్ దేశాల ప్రధాన సైనికాధికారుల మధ్య జరగవలసి వెబ్‌సాట్ సంభాషణలకు ఏర్పాటు ఒకటి ఇటీవలే ఏర్పడినట్టు తెలిసింది. ఢిల్లీ-లాహోర్ మధ్య 'హాట్‌లైన్' ఏర్పాటు సంబంధించిన పని ఈ వారమే చేపట్టడం జరిగినట్టు తెలియవస్తుంది.

ఇండో-పాక్ సరిహద్దులో ఉద్రిక్తతలు తగ్గించడానికి ఇటువంటి మధ్య వైర్లెస్ ఏర్పాటు చేయగలదానికి ఇండియా ప్రధాన సైనికాధికారి జనరల్ జయంతనాథ్ చౌధురి, పాక్ సైన్యాధిపతి జనరల్ మూసాఖాన్ మధ్య ఇటీవలే ఒక అవగాహన జరిగింది.

అమృత్‌సర్, లాహోర్ మధ్య టెలిఫోన్ సర్క్యూట్‌లు కలవు. టెలిఫోన్ లైన్ కంటే, దానిని రక్షణ శాఖ వినియోగానికి అప్పగించింది.

గిరిజనులకు మంత్రివర్గంలో హెచ్చు ప్రాతినిధ్యమివ్వాలని, ఆ ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాలతో పరికి పన్నుహితపంబంధం కల్పించాలని వారు కోరారు.

ఈ అంశాలను తాను పరిశీలించగలనని ప్రధాని వాగ్దానం చేశారు.

అదుపుతప్పి పయనిస్తున్న సర్వేయర్ రోదసినౌక

వవదేవ్, సెప్టెంబరు 21— చంద్రమండల పరిశోధనకు అమెరికా ప్రయోగించిన సర్వేయర్-2 రోదసినౌక అదుపుతప్పి ప్రయాణం చేస్తున్నట్టు నేడిక్కడ రోదసి శాస్త్రజ్ఞులు తెలిపారు.

అంతకుముందు దాన్ని సక్రమ పథంలో పెట్టడానికి ప్రయత్నం జరిగిందని వారు తెలిపారు.

ఈ చిక్కు ప్రయోగానికి వైఫల్యానికి కారణభూతం కావచ్చునన్న భయ సందేహాలను కూడా వారు వ్యక్తపరచారు.

"ఏమి జరిగిందో మాకు తెలియడంలేదు" అని రోదసి పరిశోధన సంస్థ అధికారిఒకరు అన్నారు.

అకస్మాత్తుగా తాము సర్వేయర్‌ని కోల్పోయామని. ఈ చిక్కు ఎలా కలిగిందో తెలుసుకొనడానికి తాము ప్రయత్నిస్తున్నామని ఆయన చెప్పారు.

ఆ రోదసి నౌకను అదుపుకి తాము ప్రయత్నించి, విఫలమైనామని ఆయన అన్నారు.

ఈ రోదసి నౌక భూమినుంచి 103,570 మైళ్ళ దూరం ప్రయాణం చేసిన తర్వాత చిక్కు ఏర్పడిందని, అది గంటకు 4 224 మైళ్ళ వేగంతో ప్రయాణం చేస్తున్నదని ఆయన తెలిపారు.

ఈ సర్వేయర్ నౌకను అదుపులో పెట్టలేకపోతే అది చంద్రమండలంపై నుంచి తంగా దిగడానికి బదులు కూలిపోయి, విధ్వంసమయ్యే ప్రమాదం కలదని భావిస్తున్నారు.

ఈ రోదసినౌక బరువు 2204 పౌనుడు. ఇది సాలెపురుగు ఆకృతిలో కలదు, దీనిలో శక్తివంతమైన టెలివిజన్ కెమెరా అమర్చబడి ది. అమెరికన్ రోదసియాత్రికుడు చంద్రమండలంలో దిగడానికి అనువుగా వుండగల ప్రదేశాన్ని సూచించే చిత్రాలను తీయడానికి ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించారు.

అంతా సవ్యంగా జరిగితే ఈ రోదసి నౌక 63 గంటలపాటు ప్రయాణించి సప్తవారం నాడు చంద్రమండలాన్ని చేరవలసి వున్నది.

సుకర్ణోకు పార్లమెంటు ఆదేశం

గత అక్టోబర్ తిరుగుబాటుకు కారణాలను తెలపవలసినదిగా

జకార్తా, సెప్టెంబర్ 21— గత అక్టోబర్‌లో జరిగిన కమ్యూనిస్టుల వికల తిరుగుబాటుకు గల కారణాలను వివరించవలసినదిగా ప్రెసిడెంట్ సుకర్నోను ఇండోనేసియా పార్లమెంట్ కోరింది.

ఈ తిరుగుబాటుకు గల కారణాలను సమగ్రంగా వివరించవలసిందిగా కోరుతూ పార్లమెంటు గత రాత్రి ఒక మెమోరాండాన్ని రూపొందించింది.

ఇండోనేసియన్ కమ్యూనిస్టు పార్టీ నిషేధించాలని, తాను మార్క్సిస్టునని చెప్పుకొనేవాడనికూడా ఇండోనేసియా పార్లమెంట్ ప్రెసిడెంట్ సుకర్నోను కోరింది.

బహుళజాతి సమితి పోటీ సంస్థను ఏర్పాటు చేయడానికి ఉద్దేశించిన నూతనంగా ఆవిర్భవించిన దేశాల మహాసభను కాలనిర్ణయంలేకుండా వాయిదా వేయవలసిందిగా ఇండోనేసియా ప్రభుత్వాన్ని పార్లమెంటు కోరింది.

పార్లమెంట్ స్పీకర్, అయన డిప్యూటీలు సుర్లోను కలుసుకొని ఈ మెమోరాండం సమర్పిస్తారు.

ఇండోనేసియా ఆర్థిక చిక్కులు

ప్రధాని ఇందిరతో జకర్తా ప్రతినిధివర్గం చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21— ఇండోనేసియా ఆర్థిక వ్యవహారాల మంత్రి సుల్తాన్ హామెంగ్‌బీ నేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకొని ఇండోనేసియా ఆర్థిక పరిస్థితిని గురించి చర్చించారు.

ఇండోనేసియా ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణం గృహనిని గురించి ప్రధానికి వివరించినట్లు తెలుస్తున్నది. ఇండోనేసియాకు ఇండియా పదకోట్ల రూపాయల అప్పును మంజూరుచేసింది.

తేలికరకం విమానాల ఇంజన్

బెంగుళూరులో ఉత్పత్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21— తేలికరకం విమానాలకు వినియోగపడే నాలుగు సీటెంగల విస్టన్ ఇంజన్ ను బెంగుళూరులోని హిందూస్తాన్ ఎయిరోనాటిక్స్ సంస్థ రూపొందించింది.

ఈ ఇంజన్‌ను 60 గంటలపాటు పరీక్షించారు. విమానాలకు దీనిని అమర్చవచ్చునని నిర్ధారించారు.

పుష్పక విమానానికి ఈ ఇంజన్‌ను వినియోగిస్తారు.

ఒంకూరా కాల్పులలో గాయపడినవారిలో ఒకని మృతి

కలకత్తా, సెప్టెంబర్ 21— ఒంకూరాలో నిన్న జరిగిన పోలీసుకాల్పులలో గాయపడిన ఏడుగురిలోను ఒకరు నేడు ఉదయం ఒంకూరా ఆస్పత్రిలో మరణించినట్టు నేడిక్కడకు సమాచారం చేరింది. (యు.ఎన్.ఐ)

పాక్ విద్రోహవర్గ నాయకునికోసం అన్వేషణ

కాశ్మీర్ పోలీసుల గాలింపు

శ్రీనగర్, సెప్టెంబరు 21— పాకిస్తాన్ విద్రోహ మేజర్ అమానుల్లా కోసం హైహామా ప్రాంతంలో కాశ్మీర్ పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు.

మేజర్ అమానుల్లా పాకిస్తాన్ ఆక్రమిత ప్రాంతానికి తిరిగి పారిపోయే అవకాశాలున్నవుటికి ఆ విద్రోహికోసం అన్వేషణ కొనసాగిస్తున్నట్టు పోలీసుసూపరింటెండెంట్ సయ్యద్ అహమ్మద్ షా పత్రికల వారితో అన్నారు.

తొమ్మిది రోజులక్రితం అమానుల్లా ఇద్దరు విద్రోహులను పోలీసులు పట్టుకున్నారు.

మాంట్రియెల్‌లో జరుగనున్న కామన్‌వెల్త్ ఆర్థిక మంత్రుల సమావేశంలో పాల్గొనడానికి వెడుతున్న ఆర్థిక మంత్రి శ్రీ శచీంద్ర చౌధురితో అప్పుడే ఉత్తరప్రదేశ్ పర్యటన ముగించుకువచ్చిన ప్రధాని ఇందిరాగాంధి పాలం విమానాశ్రయంలో ముచ్చటిస్తున్నదృశ్యం

సమితి అధ్యక్షుడుగా ఆఫ్ఘన్ ప్రతినిధి ఎన్నిక: జనరల్ అసెంబ్లీ ప్రారంభం

న్యూయార్క్, సెప్టెంబర్ 21— ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశం నిన్న ఇక్కడ ప్రారంభమైనది. ఈ సమావేశానికి అధ్యక్షుడుగా ఆఫ్ఘనిస్థాన్ ప్రతినిధి అబ్దుల్ రహ్మాన్ పజ్వాక్ ఎన్నికైనారు.

ఈ సమావేశం డిసెంబరు 20 వ తేదీ వరకు జరుగుతుంది.

జనరల్ అసెంబ్లీలో అధ్యక్ష పదవి విరమణచేస్తున్న ఇటలీ విదేశాంగమంత్రి అమింటార్ ఫన్‌ఫానీ ప్రారంభోత్సవం జరిపారు.

ప్రారంభ సమావేశానికి మొత్తం 117 మంది ప్రతినిధులు హాజరైనారు.

ఐక్యరాజ్యసమితి చరిత్రలోనే అత్యంత కీలకమైనదని కాగలదని భావిస్తున్న ఈ సమావేశం భారత కాలమానం ప్రకారం గత అర్ధరాత్రి 12.40 గంటలకు ప్రారంభమైనది.

ఈ సమావేశంలో వియత్నాం యుద్ధం, దక్షిణాఫ్రికా సమస్యలు, నానాటికి అధ్వాన్నమౌతున్న ప్రాచ్యపరిస్థితి రాజ్యాలసంబంధాలు, నదవి విరమణచేయాలని నిర్ణయించుకొన్నట్టు ఉథాంట్ చేసిన ప్రకటన వల్ల ఉత్పన్నమైన సమస్యలు ప్రధాన చర్చనీయాంశాలు కాగలవని అనుకొంటున్నారు.

గుయానాకు సభ్యత్వం

జనరల్ అసెంబ్లీలో కొత్తగా స్వాతంత్ర్యం పొందిన గుయానాను చేర్చుకొన్నారు. గుయానాకు సభ్యత్వ మివ్వాలన్న తీర్మానాన్ని భారత ప్రతినిధి శ్రీ జి. పార్థసారథి బలపరిచారు.

ఆ సందర్భంలో ఆయన గుయానా నాయకులు, ప్రజలతోగల ఇండియా సన్నిహిత సంబంధాలను గురించి ప్రస్తావించారు.

ఫన్‌ఫానీ ప్రసంగం

నదవి విరమణ చెస్తున్న జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు ఫన్‌ఫానీ సభ్యులకు స్వాగతం చెబుతూ. వియత్నాం యుద్ధం ప్రపంచ యుద్ధంగా మారే ప్రమాదం కలదని, ఈ సమస్యకు శాంతియుత పరిష్కారం కనుగొనడానికి జనరల్ అసెంబ్లీ కృషి చేయాలని ఉద్బోధించారు.

అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోగా ఈ సమస్యను పరిష్కారమార్గాన్ని కనుగొనడం సాధ్యపడవచ్చునన్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

ఈ సంవత్సరాంతం వరకు తాము కదవిలో వుండగలనని మొన్న ఉథాంట్ చేసిన ప్రకటనపట్ల ఫన్‌ఫానీ హర్షం వెలిబుచ్చగా, ఈ ఏడాది అంతర్జాతీయ పరిస్థితి మెరుగుపడి ఉథాంట్ ఈ సంవత్సరాంతం తర్వాత కూడా ప్రధాన కార్యదర్శి పదవిలో వుండగలరన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

వియత్నాంలో యుద్ధానికి స్వస్తిచెప్పి, శాంతిని పునరుద్ధరించవలసిందిగా పజ్వాక్ ప్రత్యేక విజ్ఞప్తిచేశారు. ప్రపంచంలో ఎక్కడ యుద్ధం జరిగినా అది తప్పేనని ఆయన అన్నారు.

జనరల్ అసెంబ్లీకి అమెరికా వైస్ ప్రెసిడెంట్ రాక

జనరల్ అసెంబ్లీ ప్రారంభ కార్యక్రమాన్ని తిలకించవ ప్రపంచ నాయకులలో అమెరికా వైస్-ప్రెసిడెంట్ హ్యూబర్ట్

(మిగతా 3 వ పేజీలో)

"ఇవాళ మాకు బడిలేదోచ్! మా మేస్టర్లంతా సమ్మెచేస్తున్నారోచ్!"

అదుపుతప్పి పయనిస్తున్న సర్వేయర్ రోదసినౌక

వవదేవ్, సెప్టెంబరు 21— చంద్రమండల పరిశోధనకు అమెరికా ప్రయోగించిన సర్వేయర్-2 రోదసినౌక అదుపుతప్పి ప్రయాణం చేస్తున్నట్టు నేడిక్కడ రోదసి శాస్త్రజ్ఞులు తెలిపారు.

అంతకుముందు దాన్ని సక్రమ పథంలో పెట్టడానికి ప్రయత్నం జరిగిందని వారు తెలిపారు.

ఈ చిక్కు ప్రయోగానికి వైఫల్యానికి కారణభూతం కావచ్చునన్న భయ సందేహాలను కూడా వారు వ్యక్తపరచారు.

"ఏమి జరిగిందో మాకు తెలియడంలేదు" అని రోదసి పరిశోధన సంస్థ అధికారిఒకరు అన్నారు.

అకస్మాత్తుగా తాము సర్వేయర్‌ని కోల్పోయామని. ఈ చిక్కు ఎలా కలిగిందో తెలుసుకొనడానికి తాము ప్రయత్నిస్తున్నామని ఆయన చెప్పారు.

ఆ రోదసి నౌకను అదుపుకి తాము ప్రయత్నించి, విఫలమైనామని ఆయన అన్నారు.

ఈ రోదసి నౌక భూమినుంచి 103,570 మైళ్ళ దూరం ప్రయాణం చేసిన తర్వాత చిక్కు ఏర్పడిందని, అది గంటకు 4 224 మైళ్ళ వేగంతో ప్రయాణం చేస్తున్నదని ఆయన తెలిపారు.

ఈ సర్వేయర్ నౌకను అదుపులో పెట్టలేకపోతే అది చంద్రమండలంపై నుంచి తంగా దిగడానికి బదులు కూలిపోయి, విధ్వంసమయ్యే ప్రమాదం కలదని భావిస్తున్నారు.

ఈ రోదసినౌక బరువు 2204 పౌనుడు. ఇది సాలెపురుగు ఆకృతిలో కలదు, దీనిలో శక్తివంతమైన టెలివిజన్ కెమెరా అమర్చబడి ది. అమెరికన్ రోదసియాత్రికుడు చంద్రమండలంలో దిగడానికి అనువుగా వుండగల ప్రదేశాన్ని సూచించే చిత్రాలను తీయడానికి ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించారు.

అంతా సవ్యంగా జరిగితే ఈ రోదసి నౌక 63 గంటలపాటు ప్రయాణించి సప్తవారం నాడు చంద్రమండలాన్ని చేరవలసి వున్నది.

బీహార్ అసెంబ్లీనుంచి ప్రతిపక్షాల వాకౌట్

పాట్నా, సెప్టెంబరు 21— జనసంఘానికి చెందిన ఇద్దరు సభ్యులు ప్రతిపాదించిన వాయిదా తీర్మానంపై చర్చకు అనుమతించలేదనే కారణంతో బీహార్ అసెంబ్లీ నుంచి ప్రతిపక్ష సభ్యులు నేడు వాకౌట్ చేశారు.

అయిదు నిమిషాల తరువాత తిరిగి ప్రతిపక్ష సభ్యులు సభకు హాజరయ్యారు.

తిరుగుబాటు

పీకింగ్, సెప్టెంబరు 21— ఎయిర్ ఫ్రాన్సుకు చెందిన బోయింగ్-707 విమానం నిన్న పారిస్ నుంచి వస్తుండగా తైవాను పశ్చిమ యూరోపియన్ దేశాల నుంచి విమానం వస్తేను ప్రారంభమైంది.



సెప్టెంబరు 26 వ తేదీన
మా
హిమయత్‌నగర్ (హైదరాబాద్)
బ్రాంచి
హిమయత్‌నగర్‌లో డోర్ నెం 3-6-630 గల
క్రొత్త భవనమునకు
(ప్రస్తుతము వున్న భవనమునకు సరిగా రోడ్డు అవతలివైపునకు)
మారుచున్నది
టెలిఫోన్ నెం: 33872
ది ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్
(రిజిస్టర్డు ఆఫీసు: మచిలీపట్నం—సెంట్రల్ ఆఫీసు: హైదరాబాద్.)
కె. యస్. దత్, చైర్మన్
ANDHRA BANK LTD.
టి. ఆర్. భగవత్, జనరల్ మేనేజరు.

SWASTIK

1960 సెప్టెంబర్ 22 గురువారం
[illegible] వత్సర
భాద్రపద శుద్ధ అష్టమి
అష్టమి : ఉ॥ 8.10 మూల : ఉ॥ 12.06
వర్జ్యం : సం 10.28 నుంచి 12.06 వరకు
.. రా॥ 10.22 .. 12.05 ..

1960 సెప్టెంబర్ 23 శుక్రవారం
[illegible] నవరాత్ర [illegible]
భాద్రపద శుద్ధ నవమి
నవమి ఉ॥ 9.09 పూర్వాషాఢ : సం 1.47
వర్జ్యం : రా॥ 10.37 నుంచి 12.16 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

మన నౌకాబలం

అండమాన్ దీవులవద్ద ఈమధ్య కొన్ని జలాంతర్గాములు కనిపించినట్ట. అని ఎవరివైనదీ గుర్తుపట్టడం సాధ్యంకాలేదుకాని, ఆ ప్రాంతాలలో వాటి ఉనికిని మాత్రం అధికారవర్గాలు ధ్రువపరచినట్టు తెలుస్తున్నది.

ఈ వార్త నిజమైతే, ఇండియా ఆందోళన పడవలసిన విషయమే. రక్షణ శాఖ అప్రమత్తంగా వుండి తగు జాగ్రత్తలు తీసుకోవలసిన సందర్భమే.

ఆ జలాంతర్గాములు చైనా నుంచి పాకిస్తాన్ వెడుతున్నవై వుండవచ్చు. చైనా గత సంవత్సరం ఇండో-పాక్ సంఘర్షణ తర్వాత పాకిస్తాన్‌కు ఆయుధ సహాయం మొదలు పెట్టింది. వాటిని పాకిస్తాన్ అవకాశం వచ్చినప్పుడెల్లా ఇండియాను బెదరించడానికే నన్నట్టు ప్రదర్శిస్తున్నది కూడా. చైనా పాకిస్తాన్‌కు ఆధునికమైన ఆయుధ సామగ్రిని చాలా సరఫరా చేసింది. దానిలో జలాంతర్గాములు కూడా వున్నట్టు ఆమధ్య వార్తలు వచ్చాయి. ఆ విధంగా చైనా ఇచ్చిన జలాంతర్గాములే చిటగాంగ్ స్థావరంవైపు వెడుతూ కనిపించి వుండవచ్చు.

ఇండియాకు సుదీర్ఘమైన కోస్తా వున్నది. కాని, దాని దీర్ఘతకు తగినంతగా నౌకాబలం మాత్రం లేదు. ఉన్నది కూడా చాలవరకు పాతబడినదే. ఆధునిక యుద్ధ పద్ధతులలో విమానదళానిది అగ్రతాంబూల మైనప్పటికి, పదాతిదళాన్ని, నౌకాదళాన్ని కూడా నిర్లక్ష్యం చేయడానికి వీలులేదు. అందులో సుదీర్ఘ తీర ప్రాంతం కలిగిన ఇండియావంటి దేశం నౌకాదళాన్ని అశ్రద్ధచేయడానికి తగలే వీలులేదు.

చైనా దురాక్రమణ యుద్ధం తర్వాత మన వివిధ సైనిక దళాల లోపాలను మొదటి సారిగా మనం గుర్తించాము. ఆధునిక ఆయుధాల కొరత, ముఖ్యంగా పర్వత ప్రాంతాలలో పోరాటానికి తగు సాధన సంపత్తి, శిక్షణ గల పదాతి దళాల కొరత తెలిసివచ్చింది. అలాగే, శబ్దవేగాన్ని అధిగమించిపోగల జెట్ విమానాల కొరత కూడా తెలిసివచ్చింది. ఈ కొరతలను తీర్చడానికి వెంటనే ఇండియా తీవ్ర యత్నాలను ప్రారంభించింది. పదాతిదళానికి, విమానదళానికి ఆధునిక సాధనసంపత్తిని సమకూర్చుకొనడానికి ఏదో విధంగా కృషి ప్రారంభమైంది. అది చాలవరకు నెరవేరగల సూచనలు కూడా కనబడుతున్నాయి.

కాని, వీటితో సమానమైన ప్రాముఖ్యం కలిగినదే నౌకాదళం కూడా. గత సంవత్సరం ఇండో-పాక్ యుద్ధంలో పాకిస్తాన్ మన వాణిజ్యనౌకలను కొన్నిటిని పట్టుకొనడం, మన కొంత నష్టపోవడం జరిగింది. ప్రధానంగా పదాతి దళాలు, విమానదళాలే ఆ యుద్ధంలో పాల్గొన్నప్పటికి నౌకాదళానికి కూడా కొంత పని తగిలింది. మున్ముందు చైనాతోగాని, పాకిస్తాన్‌తోగాని ఎన్నడైనా యుద్ధం సంభవిస్తే నౌకాదళం ప్రాముఖ్యం మరింత పెరుగుతుంది.

ఈ పరిస్థితికి మనం సిద్ధంగావుండడం అవసరం. ఒకవంక పాకిస్తాన్ తన మూడు రకాల సైనిక దళాలను అభివృద్ధి చేసుకొనడానికి విశ్వప్రయత్నం చేస్తున్నది. ఎక్కడ వీలైతే అక్కడి నుంచి ఆధునిక ఆయుధ సామగ్రిని సంపాదించడానికి తహతహలాడిపోతున్నది. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఇండియా కూడా తీవ్రకృషి చేయాలి. ఇటీవల బంగాళాఖాతంలో శత్రు జలాంతర్గాములు చొరబడుతున్న వన్న వార్తలు నిజమైతే ఇండియాకూడా జలాంతర్గాములతో సహా అన్నిరకాల యుద్ధ నౌకలను సమృద్ధిగా సేకరించుకొనడంపై శ్రద్ధ వహించవలసి వుంటుంది.

సమితి: ఇండొనీసియా

తాను గడీపుగా, తన దేశానికి ప్రెసిడెంట్‌గా వుండగానే, డాక్టర్ సుకర్ణో తన విధానాలన్నీ పేక మేడలవలె కూలిపోతున్న దృశ్యాన్ని చూస్తున్నాడు. ఇంత దురదృష్టం మరే రాజ్యాధినేతకు పట్టదేమో!

విశ్వరాజ్యసమితిలో తన సభ్యత్వాన్ని ఇండొనీసియా రద్దుచేసుకుని ఇరవై నెలలైంది. కేవలం మలేసియాకు— తాను గుర్తించని రాజ్యానికి— భద్రతాసంఘంలో సభ్యత్వం లభించిందన్న ఆగ్రహంతో డాక్టర్ సుకర్ణో ఈ బాల్యచేష్టకు పాల్పడ్డాడు. సమితిని ఇచ్చ వచ్చినట్టు తిట్టిపోశాడు. అది త్వరలో అంతరించిపోక తప్పదని జోస్యం చెప్పాడు. సమితిపై ఆయన చేసిన విమర్శలన్నీ కొట్టివేయదగినవి కావుకాని, కేవలం వాటిని పురస్కరించుకుని సమితి నుంచి వైదొలగడంలో, దాన్ని బలహీనపరచాలని యత్నించడంలో ఆయన రాజనీతిజ్ఞత ఏకోశానా వ్యక్తం కాలేదు.

అప్పటిలో ఆయన చర్యకు కొన్ని దుష్ట శక్తుల ప్రోద్బలం కూడా కారణమైంది. ముఖ్యంగా సమితిలో సభ్యత్వంలేని చైనా తోక తెగిన సక్కవలె ఆయనను ప్రోత్సహించింది. తాను తప్పుకుంటే పాకిస్తాన్‌వంటి కొన్ని దేశాలు కూడా సమితికి రాజీనామా పెడతాయని ఆయన ఆశించాడు. వీటన్నిటిని కలుపుకుని సమితికి పోటీగా మరొక ప్రపంచ సంస్థను నెలకొల్పాలని ఆయన కలలుకన్నాడు. దానికి జకర్తాను కేంద్రంగా చేయాలని, "న్యూలెస్ ఆఫ్ ఎమర్జింగ్ నేషన్స్" పేరుతో బ్రహ్మాండమైన భవనాన్ని చైనా ధన సహాయంతో ప్రారంభించాడు కూడా.

ఆ భవన నిర్మాణానికివలెనే ఆయన కలలకు కూడా "బ్రేక్" పడింది. అప్పటిలో ప్రగల్భాలు పలికిన పాకిస్తాన్ సమితినుంచి తొలగలేదు సరిగదా, చైనాతో ఇండొనీసియాకువిరోధం వచ్చే విధంగా పరిస్థితి తారుమారై పోయింది. ఇండొనీసియా కొత్త నాయకత్వం సమితి సభ్యత్వానికి తిరిగి దరఖాస్తు పెట్టుకుంది. దీనితో ఇండొనీసియా ఇటీవలి సంవత్సరాలలో ప్రారంభించిన ఒక వృథా ప్రదక్షిణం పూర్తయి, తిరిగి సభ్య ప్రపంచంలో పడినట్టవుతున్నది.

పులిమనిషి

బ్రాజిల్‌లో ఒక బాలుడు కాలాలను తన్నడం వల్లా పులిగా మారిపోతున్నాడట. కనీసం అలాగని వాడు నివసించే "ఫలాం" గ్రామంలోని ప్రజలు నమ్ముతున్నారు.

వాడిని పరీక్షించిన ప్రభుత్వాధికారులు అదేమీ లేదని, అదంతా వాడి భ్రమ అని కొట్టేశారు. కాని, గ్రామస్థులు అప్పుడప్పుడు ఆ బాలుని వంటిమీద పులిచారలు కనిపిస్తున్నట్టు, చేతులు పంజాలవలె మారిపోతున్నట్టు, ఉండుండి వాడు అకస్మాత్తుగా కిరిచి పోయి జంతువులను వేటాడి తింటున్నట్టు చెబుతున్నారు. ఆ బాలుడు కూడా తనకు పులివలె బలశాలి కాలాలనే కోర్కె కలిగిందని, ఒక భారతీయ యోగి ఇచ్చిన మూలిక మహత్యంవల్ల పులిగా మారిపోతున్నానని చెబుతున్నాడట.

దేహబలం కావాలని కోరుకోగా, పులి వంటి క్రూరజంతువుగా మారిపోవాలని వాడెందుకు కోరుకున్నాడో? రాబర్ట్ లూయీ స్టీవెన్స్ వ్రాసిన నవలలోవలె డాక్టర్ జెకిల్ వంటి పరమ సజ్జనులకు కూడా మిస్టర్ హైడ్ వలె పరమ దుర్జనులుగా మారిపోతే బాగుండుననే అజ్ఞాతవాంఛ మనసులో మెదులుతూనే వుంటుందేమో!

అయినా, మానవులు మృగాలుగా మారిపోవాలని ప్రత్యేకించి కోరుకోవాలా? ఎన్ని జంతు లక్షణాలు మానవులలో లేవు? కొందరు గోవులవలె సాధువులు; కొందరు సాక్షాత్తు గోముఖ వ్యాఘ్రాలే. కొందరు సింహంవలె తీవ్ర బంకబోస్తే, మరి కొందరు అచ్చం గ్రామసింహాలే. కొందరిది మేకపోతు గాంభీర్యం. కొందరు గాడిదచాకిరీ చేస్తారు. కొందరు గడ్డితింటారు. కొందరి జిత్తులు నక్కలవైనా అంతుపట్టవు. కొందరు పసిపిట్టవలె వాగుతారు. కొందరు బక ధ్యానంలో నిష్ణాతులు. కొందరు మహాకవి కీట్సువలె కవితా పక్షాలపై (On the wings of Poesy) భావాంబర వీథులలో ఎగిరిపోతారు.

జగన్నాటకంలో మానవునిది అద్వితీయమైన పాత్ర. అతడు ధరించలేని రూపం ఏముంది?

ప్రపంచ రాజకీయాలు

కామన్వెల్త్ — బ్రిటిష్ ప్రజల మోజు తగ్గిందా?

వెనుకటి ముగిసిన కామన్‌వెల్త్ ప్రధానుల సభ కొందరు ఆశించినట్టు పెద్దగా సాధించిందిలేదు; కొత్తగా సాధించకపోయేలేదు సమానికి. కామన్‌వెల్త్ సభ ఎప్పుడూ అలాంటి పరిస్థితిలో వుండదు. అది పెద్దగా సాధించేదీవుండదు. ఏమీ సాధించలేకనూపోదు. కామన్‌వెల్త్ వ్యవహారమే అలాంటిది కామన్‌వెల్త్ పరమైతే కావచ్చు కాని, ఆ పరిణామం చాలా నెమ్మదిగా, మనకు కనిపించనంత నెమ్మదిగా జరుగుతుంది.

అయితే, కొందరు అనవచ్చు— ఈ కామన్‌వెల్త్‌లో కొత్త సభ్యులు చేరుతున్నప్పటికీ, వచ్చే కొన్ని సంవత్సరాల వరకు వారు చేరినప్పటికీ, కామన్‌వెల్త్ విస్తృతి ప్రారంభమైనదని!

ఈ మాటలో నిజం లేకపోలేదు. ఈ సారి సమావేశానికి అయిదురాజ్యాల అధినేతలు హాజరు కాలేదు. ముఖ్యంగా ముగ్గురు ఆఫ్రికన్ రాజ్యాల అధినేతలు, కామన్‌వెల్త్‌లోని నల్లగింట మూడు వంతుల జనాభాకు ప్రాతినిధ్యం వహించే ఇండియా, పాకిస్తాన్‌ల అధినేతలు-ఇందిరా గాంధి, అయూబ్‌ఖాన్‌లు— రాలేదు. వీరు రాకపోవడానికి న్యాయమైన కారణాలే వున్నాయి, ఈ సమావేశంలో ముఖ్యమైన నిర్ణయాలు జరుగుతాయని గాని, అని కామన్‌వెల్త్ భవిష్యత్తునే తేల్చివేస్తాయనిగాని వీరు భావించి వున్నట్లయితే తప్పక హాజరై వుండేవారే.

అయితే, కామన్‌వెల్త్‌పట్ల ఆసక్తి సన్నగిల్లడం విదేశాలలో మాత్రమే జరగలేదు. కామన్‌వెల్త్ కేంద్రంలోనే అది తప్పలేదు. ఉదాహరణకు, కామన్‌వెల్త్ సమావేశం రేపు జరుగుతుందనగా, బి బి సి వారిని ఒక వ్యాఖ్యాత ఒక సాధారణ ప్రశ్న వేశాడు— కామన్‌వెల్త్ ప్రయోజనం అమెరికా దృష్టిలో ఏమిటని! అమె తియ్యటి కంఠస్వరంతో, క్లుప్తంగా సమాధానమిచ్చింది. "ఏమీలేదు. ఏమీ లేదు" అంటూ. ఆమె అభిప్రాయం బ్రిటన్‌లోని అత్యధిక సంఖ్యాకుల అభిప్రాయాన్ని ప్రతిబింబిస్తున్నదని చెప్పవచ్చు. ఇదివరకైతే బ్రిటిష్ సార్వభౌముని దగ్గర నుంచి సామాన్య వ్యక్తివరకు కామన్‌వెల్త్ అంటే మహత్తర సంస్థ అని చెప్పేవారు. బ్రిటిష్ సామ్రాజ్యం కరిగిపోయినా, బ్రిటిష్ ప్రజలు ఆ పరిస్థితికి తట్టుకున్నారు. అయితే, కామన్‌వెల్త్ అనేవి బహుజాతుల సంస్థ అనే అభిప్రాయానికి అనుగుణంగా వారు తమను తాము మలచుకోగలిగారా, అంటే లేదు.

కామన్‌వెల్త్ ఇప్పటి రూపాన్ని దొరలలోని ఒక వర్గం మొదటి నుంచి హర్షించడం లేదు. పాత బ్రిటిష్ కామన్‌వెల్త్‌పట్ల వారికి బాలా అనాసక్తి, అభిమానం వుండేవి. ఎందువల్లనంటే, వారి అవగాహనలైన రాజరికం, క్రైస్తవ ఆధిపత్యం, ప్రపంచాధిపత్యం, పెట్టుబడిదారీ విధానం మొదలైనవాటికి అది ప్రాతినిధ్యం వహించింది. మరి, ఇప్పటి కామన్వెల్త్ వీటిలో దేనికీ ప్రాతినిధ్యం వహించడయ్యె! అందువల్ల, దానిపట్ల వారికి అసక్తిలేకపోవడంలో ఆశ్చర్యమే మున్నది? కాకపోతే, కామన్‌వెల్త్ వుండాలని మాత్రం వీరు కోరుకుంటారు.

"ఆకాశరామన్న" లేఖ

ఇటీవల కన్సర్వేటివ్‌పార్టీకి చెందిన ఒక "ఆకాశరామన్న" "టైమ్స్" పత్రికలో కామన్‌వెల్త్‌ను గురించి వ్రాస్తూ కామన్‌వెల్త్‌ను ఒక "ఫార్స్" అని పేర్కొన్నాడు. మొత్తంమీద అతడు అన్న ఈ మాట కామన్‌వెల్త్‌పట్ల ఈ దేశంలో గల అభిప్రాయాన్ని ప్రతిబింబిస్తున్నదని చెప్పవచ్చు.



అయితే, అధికారపూర్వక సమావేశాలలో కామన్‌వెల్త్ ఆశయ లక్ష్యాలను గురించి ఉగ్గడించడం, విశిష్టమైన సిద్ధాంతాల మధ్య సంఘర్షణ జరుగుతున్న నేటి ప్రపంచంలో సమైక్య సాధనలో అది కీర్యహిస్తున్న పాత్రను ప్రశంసించడం అలవాటు అయింది. కామన్వెల్త్‌వల్ల అంతర్జాతీయ సంస్థలలో బ్రిటన్‌కు కలుగుతున్న ప్రతిష్ఠ, పారిశ్రామికరంగంలో దానికి కలుగుతున్న ప్రయోజనాలు లేకపోలేదు అంతేకాక, కామన్వెల్త్‌వల్ల అగ్రరాజ్యంగా బ్రిటన్ ప్రతిపత్తి పెరుగుతున్నదికూడా. ప్రపంచంలో మూడవ వంతు జనాభాగల దేశాలతో కూడిన కామన్వెల్త్‌లో అగ్రరాజ్యమైన బ్రిటన్‌కు కేవలం అయిదు కోట్ల జనాభాతో యూరప్‌లో ఒక మూలవున్న రాజ్యంగా పరిగణించడానికి వీలులేదు.

"గొడ్డుబోయిన ఆవు"

అయితే, కామన్వెల్త్ నూతన స్వరూప స్వభావాలను గురించి బ్రిటిష్ ప్రజలకు వివరించి చెప్పడానికి అధికారులు ఎలాంటి ప్రయత్నంచేయలేదు. పోతే, కామన్వెల్త్ వాస్తవ స్వరూపాన్ని గురించి ప్రజలకు వివరించడానికి బ్రిటిష్ పత్రికలు, ప్రచార సాధనాలు చేసే ప్రయత్నాలను బ్రిటిష్ ప్రభుత్వం నిరుత్సాహపరచింది కూడా. పైగా, కామన్వెల్త్ గొడ్డుబోయిన ఆవు అని, దాని పోషణ బ్రిటన్‌కు మితిమీరిన భారంగా వున్నదని కొన్ని పత్రికలు ప్రచారం చేస్తున్నాయి. ముఖ్యంగా కామన్ మార్కెట్టులో బ్రిటన్ ప్రవేశానికి కామన్‌వెల్త్‌తో దాని సంబంధం ఒక అవరోధంగా వున్నప్పుడు, ఈ ప్రచారం మరింత జోరుగా సాగింది.

ఆ ప్రయత్నాలన్నీ విఫలమైనతరువాత కామన్‌వెల్త్‌పట్ల మరింత సభ్యంగా వ్యవహరించడానికి బ్రిటన్‌లో ప్రయత్నం జరిగింది. ఆ తరువాత బ్రిటన్‌లో విల్సన్ అధ్యక్షతన ఏర్పడిన లేబర్ ప్రభుత్వం కొత్త కామన్‌వెల్త్‌పట్ల మరింత శ్రద్ధాసక్తులతో వ్యవహరించగలదని అందరు ఆశించారు. ఎందువల్లనంటే, కామన్‌వెల్త్‌పట్ల తనకు హెచ్చు శ్రద్ధాసక్తులు కలవన్న అభిప్రాయాన్ని లేబర్‌పార్టీ తెలిగిస్తూ వచ్చింది.

విల్సన్ కల్పించిన ఆశాభంగం

దురదృష్టవశాత్తు, ఇతర విషయాలలో తనపై పెట్టుకున్న ఆశలను లేబర్‌ప్రభుత్వం ఎలా వమ్ము చేసిందో, దీని విషయంలోకూడా అలాగే చేసింది. చిన్న విషయం కావివ్వండి, పెద్దవిషయం కావివ్వండి, బ్రిటన్‌లోకి కామన్‌వెల్త్ దేశాలనుంచి ప్రజల వలస విషయం కావివ్వండి-కామన్‌వెల్త్‌కు సంబంధించిన ఏ విషయమైనా విల్సన్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరించసాగింది. కామన్ మార్కెట్టు విషయంలో అవ్యక్తిప్రధాని మార్మిలన్ కామన్‌వెల్త్ రాజ్యాల విశ్వాసం కోల్పోగా, మొన్న రొడీషియా సమస్యపై విల్సన్ కామన్‌వెల్త్ రాజ్యాల నమ్మకాన్ని మరింతగా కోల్పోయాడు. మితవాదానికి బ్రిటిష్ మాజీ మంత్రి మెక్లియోడ్ ప్రసంగపు విషయం పొందగలిగిన జాలియస్ నైరేర్‌వంటి వారు విషయం రొడీషియా సమస్యపై బ్రిటన్ పైకిరిని విరసించారు.

ఇప్పుడు లీవర్‌బ్రూక్ పత్రికలు మాత్రమేగాక "న్యూస్‌వీక్", "ఎకనమిస్ట్"వంటి పత్రికలు విషయం కామన్‌వెల్త్ ఎప్పుడో తనిపోయిందని, కాకపోతే ఆ కళేబరాన్ని తొలగించవలసి వున్నదని మొన్న వ్రాశాయి.

కాగా, కామన్‌వెల్త్‌పట్ల బ్రిటిష్ ప్రభుత్వం అభిప్రాయం ఎలాంటిదైనప్పటికి, దానిపట్ల బ్రిటిష్ ప్రజాభిప్రాయం మాత్రం ఏమీ బాగాలేదు. మరి, ఒకప్రక్కన కామన్‌వెల్త్ కేంద్రంలోనే దానికి వ్యతిరేకంగా అలాంటి ప్రచారం జరుగుతుంటే, ఇక ఆఫ్రో-ఆసియన్ రాజ్యాలలోని వారు ఎంత పట్టించారం చేస్తే మాత్రం ప్రయోజన మేమిటి? కాబట్టి, కామన్‌వెల్త్ నిర్వీర్యత అయితే ఏర్పడగల పరిస్థితికి అన్ని రాజ్యాలు సిద్ధంగా వుండడం మంచిది.

చైనాలో రెడ్ గార్డుల వెర్రిచేష్టలు

"సాంస్కృతిక విప్లవ"ాన్ని కొనసాగిస్తున్న రెడ్‌గార్డుల దర్యలను గురించి పీకింగ్‌లోని తన విలేకరి పంపిన వార్తను మొన్న "ప్రావ్దా" ప్రకటించింది. చైనా పత్రికలు తెలియజేస్తున్న ప్రకారం "మహత్తర గ్రామికవర్గ సాంస్కృతిక విప్లవంలో ఒక కొత్త ఉద్భవి ప్రారంభమయింది"దని "ప్రావ్దా" విలేకరి వ్రాస్తున్నాడు. ఈ 'కొత్త ఉద్భవి' రెడ్‌గార్డులు పీకింగ్ వీధులలో విజృంభించడానికి సంబంధించినది. వార్తాపత్రికలు రెడ్‌గార్డులను "దెబ్బతీసే దళాలు", "ఇంట్రపిడ్ వాన్‌గార్డ్స్" అని పేర్లుపెట్టాయి.

ప్రస్తుతం రెడ్‌గార్డ్స్ కార్యకలాపాల విశిష్ట లక్షణం ఏమిటంటే, యంత్రాగారాలు, విద్యాసంస్థలు, పట్టణ, రాష్ట్ర పార్టీ కమిటీలపైన, ప్రభుత్వ అధికారులపైన మరింత తీవ్రంగా దాడిజరపడం, అన్ని పార్టీ కమిటీల నుంచి "సత్యులను తొలగించడం, కొత్తవారిని చేర్చడం" జరగాలని రెడ్‌గార్డ్స్ బహిరంగంగా జెబుతున్నారు.

"ప్రావ్దా" విలేకరి తెలియజేస్తున్న కొన్ని వాస్తవ విషయాలు ఇవి:

చైనా యువజన కమ్యూనిస్టు లీగ్ పత్రిక "చుంగో క్వింగ్నాన్ పావ్" ఆగస్టు 19 వ తేదీన ప్రచురించబడలేదు. పైగా రెడ్‌గార్డులు పత్రికలు కొత్తవి "హాన్ వుమిన్ పావ్", "హాన్‌కౌమిన్ చాన్‌పావ్" ప్రకటించబడ్డాయి

ఈ సందర్భంలో ఈ సమస్యలు ఉత్పన్నమవుతాయి, పార్టీలో సంబంధంలేని యువజనులు, పాఠశాల విద్యార్థులు కమ్యూనిస్టులను ఎందుకు విమర్శించవలసి వస్తున్నది? పార్టీ సంస్థల నవిని ఎందుకు అంతగా కట్టవలసివస్తున్నది? చైనా కార్మికవర్గం పాల్గొనకుండా ఈ "గ్రామికవర్గ" ఉద్యమం ఎలా నెడుస్తున్నది? న్యాయమైన ప్రజాఅధికారసంస్థలు స్థానంలో వేరే సంస్థలు ఎందుకు రావలసి వచ్చింది? రాజ్యాంగ చట్టాన్ని, ప్రాథమిక న్యాయ సూత్రాలను ఎందుకు ఉల్లంఘించవలసివస్తున్నది? చైనా ప్రజా రిపబ్లిక్‌లో మన సోషలిస్టు వ్యవస్థ బృహత్తర సంస్కరణ కోసం" యివ్వబడుతున్న పిలుపులో వెనుకవున్న విషయం ఏమిటి?

చైనా ప్రచారం ఇటీవల అంతకంతకూ ఎక్కువగా చైనా ప్రజా రిపబ్లిక్‌లో సంభవించిన ఖండాంతర ప్రాముఖ్యం గురించి వ్రస్తావిస్తున్నది. సాంస్కృతిక విప్లవాన్ని చైనా పరిహద్దుల అవతలకు కూడా విస్తరింపజేశామని రెడ్‌గార్డులు ప్రకటిస్తున్నారు. చైనా పత్రికలలో ప్రకటించబడిన ఒక వ్యాసంలో ఇలా వ్రాయబడింది: "రెడ్‌గార్డులు యావత్ప్రపంచానికి గంభీరంగా ఇలా తెలియజేస్తున్నారు: "మేము విప్లవం తుపానును చైనాలో ప్రారంభించి పారద్రోలగలం. మేము విప్లవం తుపానును ప్రపంచమంతటా రగిలిస్తాము. మావోసేతుంగ్ భావాల వెలుగు ప్రపంచపు అన్ని మూలలకు ప్రసరించుగాక!" విదేశాంగమంత్రి చెన్‌యి చేసిన ఒక అధికార ప్రకటనలో కూడా ఇలాంటి వంతానే అవలంబించాడు. "ఈ మహత్తర సాంస్కృతిక విప్లవం అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో ఒక మహత్తరమైన ప్రారంభం. ప్రపంచం విప్లవం ప్రస్తుత దశపైన, భవిష్యత్తు దశపైన అభేద్యమైన, దూరదృష్టితో కూడిన ప్రభావాన్ని కలుగజేస్తుందనడంలో సందేహం లేదు." అని ఆయన వ్రగల్భాలు పలికాడు. ("టాస్")

"లోకసభ నియమాలను వేను ఉల్లంఘించలేదు"

బొంబాయి సభలో శ్రీ మధులిమాయే ప్రకటన

బొంబాయి, సెప్టెంబర్ 21— లోకసభ నిబంధనలను తాను ఎప్పుడూ ఉల్లంఘించలేదని, ఈ విషయం న్యాయాధ్యక్ష విచారణ సంఘం ముందు తాను నిరూపించగలనని పార్లమెంటు సభ్యుడు శ్రీ మధులిమాయే నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

ప్రోగ్రెసివ్ గ్రూప్ అధ్యర్యాన జరిగిన సభలో ఆయన ప్రశ్నలకు జవాబు చెబుతూ తాను పార్లమెంటులో న్యాయబద్ధమైన విధంగా వ్యవహరించడం జరిగినదని అన్నారు.

కాంగ్రెసు తనకున్న మెజారిటీతో వాస్తవ విషయాలను వెల్లడించనీయకుండా అవరోధం కల్పిస్తున్నదని ఆయన అన్నారు. అప్పుడప్పుడు జట్టువిరుద్ధ చర్యలకు పథకం కాంగ్రెసు దిగజారినదని ఆయన ఆరోపించారు.

తన ప్రవర్తన ప్రజాస్వామ్యంపట్ల ప్రజల విశ్వాసం సన్నగిల్లడానికి దోహదకరంగా పరిణమించినదనే వాదన శ్రీ మధులిమాయే త్రోసిపుచ్చుతూ, వాస్తవ విషయాలను తాను వెల్లడించడంవలన ప్రజల విశ్వాసం మరింతగా పెరిగినదని అన్నారు.

స్పీకర్‌గా ఎన్నికయిన తరువాత ఆయన తన పార్టీతో సంబంధాలను విడనాడాలని, స్పీకర్‌గా ఎవరూ పోటి పెట్టరాదని ఆయన సూచించారు. స్పీకర్ పదవివల్ల తనకు పార్టీలో ఆధిపత్యం వున్నదని అన్నారు.

వార్తల లోనివ్యక్తి

అరబ్ రిపబ్లిక్ కొత్త ప్రధాని

ఎమ్. ఎస్. సోలిమన్

శ్రీ మకారియా మొహిద్దిన్ స్థానంలో అరబ్ రిపబ్లిక్ ప్రధానిగా శ్రీ మహమ్మద్ సిద్కీ సోలిమన్ నియమింపబడడం దాలామందికి ఆశ్చర్యం కలిగించింది. ఎందువల్లనంటే, సోలిమన్ ఎప్పుడు రాజకీయవేత్త కాదు. ఆయన కొంతకాలం సైన్యంలో పనిచేశాడు. వస్తుతః ఆయన ఇంజనీరు. ప్రధానిగా నియమింపబడే తప్పటికి ఆయన అరబ్‌రిపబ్లిక్ ప్రభుత్వంలో అస్వాన్‌డాము నిర్మాణశాఖ మంత్రి.

శ్రీ సోలిమన్ నియామకం జరగగానే బహుశా రష్యాతో మరింత సన్నిహితత్వం కోసమే ప్రెసిడెంట్ నాసర్ ఆయనను నియమించి వుంటాడని భావించారు. అస్వాన్‌డాము నిర్మాణానికి మొదట ఆర్థిక సహాయాన్ని బాగ్దాదుచేసి, ఆ పిదప అమెరికా పైకి తగ్గినందున, రష్యా ముందుకు వచ్చి, ఆ పథకాన్ని తానే నిర్వహించింది అందువల్లనే, ప్రధానిగా అస్వాన్‌డాము నిర్మాత నియామకం ఉపయోగపడాలని భావించింది.

శ్రీ సోలిమన్ 1952 లో ఈజిప్టులో విప్లవానికి కారణభూతులైన "ఫ్రీ ఆఫీసర్స్ గ్రూపు" లోనివాడు కాదు. ఆయన పూర్వం ప్రధానులుగావున్న అలీ సబ్రీ, మకారియా మొహిద్దీన్ లిద్దరు ఈ గ్రూపుకు చెందినవారే. ఇప్పుడు ఆ గ్రూపుకు చెందని సోలిమన్‌ను ప్రధానిగా నియమించడంవల్ల నాసర్ తన పూర్వ విప్లవ సహచరులకు దూరమౌతున్నాడా? అన్న అనుమానం కలుగుతున్నది లేదా, ఇంతవరకే విధాన నిర్ణయాలకు సంబంధించినంతవరకు అంతంతమాత్రమైన అధికారాలను కలిగివున్న అరబ్‌రిపబ్లిక్ ప్రధాని పదవి ఇప్పుడు మరింతగా ప్రాముఖ్యాన్ని కోల్పోయిందా? అన్న సందేహానికి కూడా అస్కారం కలుగుతున్నది.

శ్రీ సోలిమన్ పరిపాలనా నిపుణుడుగా ఖ్యాతి వహించాడు. ముఖ్యంగా అత్యంత క్లిష్టమైన అస్వాన్‌డాము నిర్మాణంలో ఆయన ప్రదర్శించిన శక్తి సామర్థ్యాలు, ప్రతిభా విశేషాలు నాసర్‌ను అలరించాయి. తర్వాతనుండే ఈ "ప్రమోషన్."

శ్రీ సోలిమన్ తూఫ్ ఎనే గ్రామంలో ఒక సామాన్యకుటుంబంలో 1918 లో జన్మించాడు. కయిరో విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ శిక్షణ తీసుకున్న తరువాత ఆయనకు మిలిటరీ సర్వీసుపై మోజుకలగగా, సైనిక అకాడమీలో చేరాడు. జాతీయ ఉత్పత్తి సంస్థ ప్రధాన కార్యదర్శిగా నియమించిందే సమయంనాటికి ఆయన వయస్సు 38 సంవత్సరాలు మాత్రమే. తుపోలో వుండగానే సోలిమన్ అస్వాన్ డాము నిర్మాణ పథకాలను రూపొందించాడు. 1962 లో శ్రీ సోలిమన్ అస్వాన్‌డాము నిర్మాణశాఖ మంత్రిగా నియమింపబడ్డాడు. రాజకీయ వేత్త కాకపోయినప్పటికి, నాసర్ మంత్రివర్గంలో కీలక స్థానం పొందగలిగిన జాలియస్ నైరేర్‌వంటి వారు వయస్సు రొడీషియా సమస్యపై బ్రిటన్ పైకిరిని విరసించారు.

ఇప్పుడు లీవర్‌బ్రూక్ పత్రికలు మాత్రమేగాక "న్యూస్‌వీక్", "ఎకనమిస్ట్"వంటి పత్రికలు వయస్సు కామన్‌వెల్త్ ఎప్పుడో తనిపోయిందని, కాకపోతే ఆ కళేబరాన్ని తొలగించవలసి వున్నదని మొన్న వ్రాశాయి.

కాగా, కామన్‌వెల్త్‌పట్ల బ్రిటిష్ ప్రభుత్వం అభిప్రాయం ఎలాంటిదైనప్పటికి, దానిపట్ల బ్రిటిష్ ప్రజాభిప్రాయం మాత్రం ఏమీ బాగాలేదు. మరి, ఒకప్రక్కన కామన్‌వెల్త్ కేంద్రంలోనే దానికి వ్యతిరేకంగా అలాంటి ప్రచారం జరుగుతుంటే, ఇక ఆఫ్రో-ఆసియన్ రాజ్యాలలోని వారు ఎంత పట్టించారం చేస్తే మాత్రం ప్రయోజన మేమిటి? కాబట్టి, కామన్‌వెల్త్ నిర్వీర్యత అయితే ఏర్పడగల పరిస్థితికి అన్ని రాజ్యాలు సిద్ధంగా వుండడం మంచిది.

337 మీటర్ల ఎత్తున "రెస్టారెంట్"

మాస్కో, సెప్టెంబర్ 21— మాస్కోలోని కాంక్రీటు టెలివిజన్ స్తంభం నిర్మాణం పూర్తి అయిన తర్వాత తెరువబడే "రెస్టారెంట్" 337 మీటర్ల ఎత్తున వుంటుంది.

ఈ రెస్టారెంట్‌కు చెందిన మూడు హాళ్ళలో ఒకే వ్యాయామం మూడు వందలమంది పంక్తిభోజనం చేయడానికి వీలవుతుంది. పేటుక్కు వేయబడి వుండే భాగం గంటకొకసారి ఒక ప్రదక్షిణం చేస్తుంది. మూడు పొరల గాజు కిటికీలనుంచి ఆ సమయంలో మాస్కో నగరమంతా కనబడుతుంది.

వంటకాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన ఒక లిఫ్టులో క్రిందినుంచి పైకి వచ్చేస్తుంది.

జనవాక్యం

శ్రీ అంకాల చిత్రకళాకారీతులు: ఒక పరామర్శ

ఇటీవల ఒక తెలుగు దినపత్రికలో విజయవాడ వార్తలు శీర్షిక కింద ప్రసిద్ధ చిత్రకారులు శ్రీ అంకాలకు సన్మానం విషయమైన వార్తలో—"శ్రీ అమంచర్ల గోపాలరావు ఆ వేళలో మాట్లాడుతూ వీరి చిత్రాలలో కీర్తిశేషులు దామెర్ల రామారావు, ప్రమోదకుమార చటర్జీ, అడివి బాపిరాజు గార్ల ప్రభావం కనిపిస్తు దని పేర్కొన్నారు" అని వున్నది.

ఆహూతులలో శ్రీ అయ్యంకి వెంకటరమణయ్యగారు మాట్లాడుతూ వైవారల ప్రభావం వీరి చిత్రాలలో లేదని అనుభవపూర్వకంగా చెప్పారు. శ్రీ సుబ్బారావుగారి వంటి ఉత్తమ చిత్ర శిల్పికి సన్మానం జరిపి నందుకు శ్రీ కె. వేణ

విద్యావిధానంలో వ్యవసాయానికి ప్రాధాన్యం

కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం సూచన

కోయంబత్తూరు, సెప్టెంబర్ 21—

వ్యవసాయ రంగాన్ని ఆధునిక పద్ధతులలో అభివృద్ధి పరచాలంటే మన విద్యా విధానంలో వ్యవసాయానికి ప్రాధాన్యం వుండాలని కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు వివరించారు

ఇక్కడ శ్రీ అవినాశలింగం హోం సైన్సు కాలేజీలో "రూపాయివిలువ తగ్గింపు, వ్యవసాయాభివృద్ధి" అన్న అంశంపై శ్రీసుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ దేశసౌభాగ్యం వ్యవసాయ రంగం అభివృద్ధిపైన, ఆహారంలోస్వయంపోషకత్వం సాధించడంపైన ఆధారపడి వున్నదని, వాటితోపాటు వ్యవసాయానికి సంబంధించిన ఆర్థిక వ్యవస్థ స్వయంపోషకంగా వుండాలని అన్నారు.

ఈ పురోగతిని మనం సాధించకపోతే, పరిశ్రమలు, రవాణా, విద్య వంటి రంగాలలో ఎంతగా అభివృద్ధిని సాధించినా మన మనుష్యుల పరిస్థితి కాపోవని ఆయన హెచ్చరించారు.

వ్యవసాయాభివృద్ధి దేశ ఆర్థికాభివృద్ధి ఒకదానితో మరొకటి ముడిపడి వున్నవని శ్రీ సుబ్రహ్మణ్యం చెబుతూ పెక్కు సంవత్సరాలుగా సూటికి 60 మందిపైగా వ్యవసాయంపై ఆధారపడుతున్న ఇండియా వంటి దేశంలో వ్యవసాయ రంగంలో సాధించిన పురోగతిపై మన దేశ ఆర్థిక వ్యవస్థపై తన్నుక ప్రసరించగలదన్నారు.

ఈ సభకు మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ్ అధ్యక్షత వహించారు.

రూపాయి విలువ తగ్గింపు గురించి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రస్తావిస్తూ ఇది అనివార్యమైనదని, ఇప్పుడు ఈ పరిస్థితిని ఎలా పరిష్కరించ ఎక్కువప్రయోజనకరంగామార్చాలన్నదే మనం యోచించాలని అన్నారు.

పైన, పాకిస్తాన్ దురాక్రమణం ఫలితంగా మన దేశంలో ఉత్పత్తి కార్యక్రమానికు అవరోధాలేర్పడడాన్ని గురించి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రస్తావించి ఈ కారణంగా మన పద్దులలో అధిక భాగాన్ని రక్షణ సన్నాహాలకు మళ్ళించవలసి వచ్చిందన్నారు.

కడచిన పదహారేళ్ళలో దేశం గణనీయమైన అభివృద్ధిని సాధించిన జనాభా పెరుగుదల వల్ల అది లెక్కలోకి రాకుండా పోయిందని ఆయన అన్నారు.

వ్యవసాయోత్పత్తులు తగ్గినందువల్ల, ప్రజలలో కొనుగోలు శక్తి హెచ్చినందువల్ల ధరలు పెరిగినవని ఈ పరిస్థితులన్నిటిని ప్రభుత్వం యోచించవలసి వచ్చినదని శ్రీ సుబ్రహ్మణ్యం చెబుతూ ఈ దుస్థితి కారణం వివరణకు రూపాయి విలువ తగ్గింపు ఉత్తమమైన చర్యగా భావించబడినదన్నారు.

రష్యన్ నాయకులతో కుమారమంగళం చర్చలు

సుహృద్భావ వాతావరణంలో జరిగినట్టు ప్రకటన

మాస్కో, సెప్టెంబరు 21— సోవియెట్ రక్షణమంత్రి మార్షల్ రోడియన్ మాలినోవస్కీ, సోవియెట్ సైనిక నిబ్బంది ప్రధానాధికారి మార్షల్ యుకోవ్‌లతో తన చర్చలు సుహృద్భావ, మైత్రీపూర్వక వాతావరణంలో జరిగినట్టు భారత సైనిక నిబ్బంది ప్రధానాధికారి జనరల్ కుమారమంగళం విన్న ఇక్కడ చెప్పాడు.

వారితో జరిగిన సంభాషణలలో కాష్మీర్ సమస్యాన్ని కాపాడాలని ఇండియా అభిలషిస్తున్నట్టు వారు చెప్పారని జనరల్ కుమారమంగళం అన్నాడు.

జనరల్ కుమారమంగళం, ఆయన భార్య నిన్న ఇక్కడ నుంచి లెనిన్‌గ్రాడ్ వెళ్ళారు.

జనరల్ కుమారమంగళం పర్యటన కార్యక్రమాన్ని సోవియెట్ పత్రికలు ప్రముఖంగా ప్రచురిస్తున్నవి.

రాష్ట్ర నాలుగవ ప్రణాళికముసాయిదా

ప్లానింగ్ అధికారులతో ముఖ్యమంత్రి చర్చలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 21 — రాష్ట్ర నాలుగవ ప్రణాళిక ముసాయిదా తుదిరూపానికి, అక్టోబరు 11వ తేదీన జరగనున్న ప్రణాళిక సలహా సంఘం సమావేశం ముందుంచడానికు సంబంధించి ప్లానింగ్ అధికారులతో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వివరంగా చర్చించడం జరిగింది.

నాలుగవ ప్రణాళిక స్వరూపం గురించి నిర్దేశించిన సూచనలకు అనుగుణంగా ప్రణాళికను ఏ విధంగా తీర్చిదిద్దాలన్నదే ప్రస్తుత ప్రభుత్వానికి స్పష్టమైన సమస్య.

రాష్ట్రానికి అవసరమైన విధులను సమకూర్చే నిమిత్తం వనరులను పెంచే అవకాశాలను గురించి అధికారులతో నేడు ముఖ్యమంత్రి చర్చించినట్టు తెలుస్తున్నది

రాజమండ్రిలో ఇరువురి దుర్మరణం

రాజమండ్రి, సెప్టెంబరు 21— వినాయక చవితినాడు 17 సంవత్సరాల విద్యార్థి శ్రీ బట్టు వెంకటరావు గోదావరి నదిలో స్నానం చేయబోయి నీట మునిగి దుర్మరణం పాలయాడు. ఇతను పెద్దాపురం వాస్తవ్యుడని తెలియవచ్చినది.

ఇక్కడి అల్కాట్ తోటలో కె. శేషం రాజు అనే టెలిగ్రాఫికి లైన్‌మన్ విద్యుద్ఘాతం వల్ల దుర్మరణం చెందాడు.

ఇతను పనిచేసున్న టెలిగ్రాఫ్ లైన్‌కు చేరువనే కలకరెంటు తీగలు తగిలి, టెలిగ్రాఫ్ తీగలలోకి విద్యుచ్ఛక్తి ప్రవరించినదని తెలుస్తున్నది.

రిచర్డ్‌సన్ హిందుస్తాన్ లిమిటెడ్

వాటాల పంపిణీ వివరాలు

బొంబాయి, సెప్టెంబరు 21— రిచర్డ్‌సన్ హిందుస్తాన్ లిమిటెడ్‌వారు ఇటీవల 12.5 లక్షల రూపాయలకు వాటా ధనం కావాలని ప్రకటించారు. వీరు కోరిన మొత్తానికి తొమ్మిది రెట్టింపుల హెచ్చుగా దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 24 వేల దరఖాస్తులు చేశాయి. బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజీవారితో సంప్రతించిన పిదప ఈ కంపెనీవారు 90 వాటాల వరకుగల దరఖాస్తులు లాట్లలో వచ్చిన దరఖాస్తుదారులు ఒక్కొక్కరికి పది వాటా లివ్వబడుతాయి. దీని ఫలితంగా పది వాటాల కోసం దరఖాస్తులు పెట్టినవారిలో 25 శాతానికి, 20 లేదా 30 వాటాలకోసం దరఖాస్తులు పెట్టినవారిలో 33 శాతానికి, 40 వాటాలకోసం దరఖాస్తులు పెట్టినవారిలో 50 శాతానికి, 50 వాటాలకోసం పెట్టినవారిలో 60 శాతానికి, 60 వాటాలకోసం పెట్టినవారిలో 75 శాతానికి, 70 వాటాలకోసం దరఖాస్తులు పెట్టినవారిలో 80 శాతానికి, 80 వాటాలు కోరినవారిలో 83 శాతానికి, 90 వాటాలు కోరినవారిలో 85 శాతానికి వాటాలు లభించగలవు.

"యాటంబాంబును ఇండియావిర్మించాలి"

మంత్రి పి. వి. జి. ఉద్ఘాటన

హైదరాబాద్, సెప్టెంబర్ 20 — దేశ రక్షణ నిమిత్తం ఇండియా యాటంబాంబును తయారు చేయాలని రాష్ట్ర సాంస్కృతిక వ్యవసాయ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేడిక్కడ అన్నారు.

సాలార్‌జంగ్ మ్యూజియం ఆవరణలో ఏర్పాటుచేసిన ఆయుధాల ప్రదర్శనను నేటి సాయంత్రం ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ పి. వి. జి. రాజు పై విధంగా అన్నారు.

యాటంబాంబులను తయారు చేయాలన్న అభిమతం ఇండియాకు లేనప్పటికీ, మన సాయుధ దళాలను పటిష్ఠపరించే కృషిలో లోపం వుండరాదని అన్నారు.

ఇతర దేశాల అంతర్జాతీయవ్యవహారాలలో జోక్యం చేసుకోవాలన్న అభిమతం ఇండియాకు లేనప్పటికీ, పాకిస్తాన్ కాని లేదా చైనా కాని లేదా ప్రపంచంలోని ఏదేశమైనగాని మన దేశ అంతరంగిక విషయాలలో జోక్యం చేసుకోవడాన్ని ఎట్టి పరిస్థితులలో కూడా సహించి వూరుకోవరాదని మంత్రి శ్రీ పి. వి. జి. అన్నారు.

హైదరాబాద్ నవాబులు సేకరించిన రెండువందల రకాల ఆయుధాలను మ్యూజియంలో ప్రదర్శించారు. వాటిలో చిన్నరకం కుపాకులు, పిస్టల్స్, రివాల్వర్లు వున్నాయి.

ఈ ఆయుధాలపై కళాత్మకమైన చక్కని బొమ్మలుకూడా చిత్రించి వున్నాయి.

ప్రదర్శనలోవున్న ఆయుధాలన్నింటిలోను టిప్పుసుల్తాన్ ఉపయోగించిన రివాల్వరు అందరినీ ఆకర్షించింది.

సాలార్‌జంగ్ మ్యూజియం మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి. డి. కృష్ణస్వామి తొలుత మంత్రి శ్రీ పి. వి. జి. రాజుకు స్వాగతం చెప్పారు.

రాజస్థాన్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం

జైపూర్, సెప్టెంబర్ 21— రాజస్థాన్ మంత్రివర్గంపై "అవిశ్వాస తీర్మానాన్ని అసెంబ్లీ ఈనెల 22, 23, 26, 27 తేదీలలో చర్చిస్తుంది.

ప్రతిపక్షాలు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానాన్ని చర్చకు తీసుకోవాలని అసెంబ్లీలోనున్న పోటీవాదాలను నిర్ణయించింది.

రాష్ట్రంలో ఆహార పరిస్థితి గురించి నేడు అసెంబ్లీ చర్చిస్తున్నది.

నాగార్జునసాగర్ ప్రాజెక్టులను విధులు

సత్వరం అభివృద్ధి చేయాలని శ్రీ కె. ఎల్. రావు వివరణ

విజయవాడ, సెప్టెంబర్ 20— నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన నిధులను సమకూర్చేపని సమీప భవిష్యత్తులో మరి రెండు సంవత్సరాలలో నాగార్జునసాగర్‌వల్ల ప్రజలకు ఉపయోగం చేకూరగలదని కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖ స్టేట్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుపనిచేయడానికి ఈ నిమిత్తం కేంద్ర ప్రభుత్వం కాయకులు కృషిచేస్తున్నదని అన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు నిధులను సమకూర్చే సమస్యకు ఒక పరిష్కారమార్గం కనుగొన్నట్టయితే, ఆహార ధాన్యాల దిగుమతికి పెద్ద ఎత్తున ఖర్చు పెడుతున్న ధనాన్ని పొదుపుచేయవచ్చునని ఆయన సూచించారు.

నాగార్జునసాగర్ క్రింద 30 లక్షల ఎకరాల భూమి సాగునీటిలోకి రాగలదని, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలలోని డ్రెయినేజి పథకాల విషయమై మిశ్రా కమిటీ చేసినసిఫారసులను అమలుజరపడానికి సత్వరకాల విషయమై మిశ్రా కమిటీ చేసినసిఫారసులను అమలుజరపడానికి సత్వరకాలలో ఎకరాల సాగునీటిలోనికి రాగలవని అన్నారు. ఈ పథకాలు విజయవంతంగా అమలు జరిగితే దేశంలోని ఆహార పరిస్థితి చక్కబడగలదని డాక్టరు రావు చెప్పారు. ఈ పథకాల అమలుకు 60 కోట్ల రూపాయల ధనం కావలసి వుంటుందని అన్నారు.

నందిగామ తాలూకా నీటి పారుదల విషయాలకు సంబంధించిన మహాసభకు మొన్న వందర్లపాడులో ప్రారంభోత్సవం చేస్తూ డాక్టర్ రావు పై విధంగా అన్నారు.

కానసభ్యుడు శ్రీ కాకాని వెంకటరత్నం సభకు అధ్యక్షత వహించారు.

నాగార్జునసాగర్ కాల్వ విస్తరణతో వచ్చే మూడు సంవత్సరాల కాలంలో నందిగామ, మైలవరం, తిరువూరు, నూజివీడు తాలూకాల రైతులకు ఇతోధిక ప్రయోజనాలు చేకూరగలవని అన్నారు.

కృష్ణాజిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పి. కోటేశ్వరరావు ప్రసంగిస్తూ, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన వందలాది రైతులతో ఒక ప్రత్యేక రైలు వచ్చే నవంబరు నెల మొదటి వారంలో ఢిల్లీ వెడుతుందని, ఆంధ్రలో డ్రెయినేజి పథకాలపై మిశ్రా కమిటీ సిఫారసులను అమలు చేయవలసిన అవసరతను వివరించే నిమిత్తం రైతులు ఈ విధంగా ఢిల్లీ వెడుతున్నట్టు చెప్పారు.

శ్రీ కాకాని వెంకటరత్నం ప్రసంగిస్తూ, ఇరిగేషన్ పొదుపుశాఖలను పొందించడానికి ఉద్దేశించబడిన అభివృద్ధి పథకాల అమలు విషయంలో అధికారులకు పూర్తిగా సహకరించవలసిందిగా రైతులకు విజ్ఞప్తి చేశారు.

వందర్లపాడు సంస్థానాధీశుడు శ్రీ కె. వెంకటేశ్వర్లు స్వాగతం చెప్పారు. శ్రీ అడుసుమిల్లి సూర్యనారాయణ వందన సమర్పణ చేశారు.

ఢిల్లీలో ఎగుమతి, దిగుమతుల సలహా సంఘ సమావేశాన్ని ప్రారంభిస్తున్న కేంద్ర వాణిజ్య మంత్రి మనూభాయ్ షా (మధ్య వ్యక్తి)

టిటో ఇండియా పర్యటన

అక్టోబర్ 16వ తేదీ నుంచి అయిదు రోజులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20— అక్టోబర్ 16వ తేదీ నుంచి అయిదు రోజులపాటు ప్రెసిడెంట్ టిటో అధికార హోదాలో ఇండియా పర్యటించగలరని తెలుస్తున్నది.

న్యూఢిల్లీలో బక్స్ అనే రిపబ్లిక్, యుగోస్లావియా, ఇండియాల త్రైపాక్షిక శిఖరాగ్ర సమావేశం ప్రారంభం కావడానికి కొంచెం ముందుగా ఆయన ఈ పర్యటన జరుపుకొని వస్తారు.

స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి, రాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీల అందుకేసిన ఆహ్వానాలను పురస్కరించుకొని ఆయన ఈ పర్యటన జరుపుకున్నారు.

అలీనరాజ్యాల శిఖరాగ్ర సభ విషయమై ఇటీవల టిటో, ఇందిరా గాంధీలమధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగినట్టు తెలుస్తున్నది.

ఇండియాలో టిటో కార్యక్రమాన్ని గురించి బ్రహ్మాండమైన చర్చలు జరగుతున్నవి.

ఆయన పర్యటనను గురించి త్వరలో అధికార ప్రకటన జరగగలదు.

ఇప్పటి కార్యక్రమం ప్రకారం టిటో పత్నీసమేతంగా ఇండియా వచ్చి ఢిల్లీలో రెండు రోజులుండగలరని, మరి మూడు రోజులపాటు యితర ప్రాంతాలను సందర్శించగలరని తెలుస్తున్నది.

రాష్ట్రంలో 920 గ్రామాలకు కొత్తగా విద్యుచ్ఛక్తి సౌకర్యం

1966-67 సంవత్సరంలో కల్పించడానికి పథకం సిద్ధమైనట్టు శ్రీ జె. వి. వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 20—

రాష్ట్రంలో 920 గ్రామాలను 1966-67 సంవత్సర కాలంలో విద్యుదీకరణ చేయడానికి ఒక పథకం సిద్ధం చేయబడిందట్టు రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షులు శ్రీ జె. వి. నరసింగరావు నిన్న ఇక్కడ వెల్లడించారు.

రు. 4.20 లక్షల రూపాయల ఖర్చుతో 13,900 పంపుసెట్లను కొనుగోలుచేయడం జరిగిందని, ఇందునిమిత్తం ప్రణాళికలలో రు. 2.91లక్షలు మాత్రమే సమకూర్చడం జరిగిందని శ్రీ నరసింగరావు తెలియజేశారు.

ఎలక్ట్రిసిటీ బోర్డు సెక్రటేరియట్‌లో ఏర్పాటు చేయబడిన సూపరింటెండెంటు ఇంజనీర్ల సభకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ జె. వి. నరసింగరావు పై విధంగా అన్నారు.

విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో సాధించిన అభివృద్ధిని సమీక్షించడానికి, విద్యుచ్ఛక్తి పథకాల అమలులో వచ్చిన ఆటంకాలను పరిశీలించడానికి, విద్యుచ్ఛక్తి పథకం ఎంత త్వరగా అమలు జరగగలదో సిఫారసు చేయడానికి సూపరింటెండెంటు ఇంజనీర్ల సభ ఏర్పాటు చేయబడింది.

వ్యవసాయాభివృద్ధి పథకాలకు ఇతోధిక ప్రాధాన్య యివ్వవలసిన దృష్ట్యా పథకాల అమలుకు కావలసిన నిధులను ఏకీభావంగా లభ్యంచేయడం జరుగుతుందని, కావున పథకాలను అమలు జరపవలసిందిగా అధికారులకు ఆయన విజ్ఞప్తిచేశారు.

బోర్డు సాధించిన కార్యక్రమాల విషయమై ప్రస్తావించి, కొన్ని కార్యక్రమాలను చేపట్టినప్పటికీ, ఇంకా సాధించవలసినవి చాలా వున్నదని ఆయన అన్నారు.

దేశంలోని ప్రస్తుత ఆర్థిక పరిస్థితి గురించి ప్రస్తావించి, ఇందులో కనీసం 10 శాతాన్ని తగ్గించవలసిందిగా అనుసరించి అధికారులకు సలహా నిచ్చారు.

కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికముసాయిదా

తగు సవరణలు చేయవచ్చునని సాదిక్ అలీ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 — కాంగ్రెసు ఎన్నికల ప్రణాళిక ముసాయిదాలో ఏవైనా మార్పులు అవసరమైతే ఎర్రాకుళంలో ఈ వారంలో జరుగనున్న ఎ. ఐ. సి. సి. సమావేశంలో వాటిని చేయవచ్చునని కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ నేడిక్కడ పార్లమెంటు సభ్యులకు వివరించారని తెలుస్తున్నది.

ఎన్నికల ప్రణాళిక ముసాయిదాపై రెండు రోజులపాటు జరిగిన చర్చకు ఆయన సమాధానమిస్తూ సభ్యులుచేసిన సూచనలన్నింటిని కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ముందుంచగలమన్నారు.

ఎన్నికల ప్రణాళిక ముసాయిదాపై జరిగిన చర్చలో శ్రీమతి విజయలక్ష్మీపండిట్, శ్రీ అమరనాథ్ విద్యాలంకార్, శ్రీ మహావీరత్యాగి, శ్రీ మాదుర్ ప్రభృతులతో సహా పలువురు ఈ ప్రణాళికను విమర్శించారు.

పీంగ్‌ను సందర్శించగోరిన 600 మంది యువకులకు పాస్‌పోర్టు నివ్వడానికి జపాన్ ప్రభుత్వం నిరాకరించినట్టు టోక్యో వార్త.

మధ్యప్రదేశ్‌లో తిరిగి పెక్కుచోట్ల అల్లర్లు

రట్లాంలో బాష్పవాయువు ప్రయోగించగా 56 మందికి గాయాలు: మహౌలో లాఠీచార్జి

భోపాల్, సెప్టెంబర్ 20—

మధ్యప్రదేశ్‌లోని పెక్కు పట్టణాలలో విద్యార్థుల ప్రదర్శనలు నేడు కూడా కొనసాగాయి.

రట్లాంవద్ద ఆగ్రహావేశాలతో రెచ్చిపోయి రాళ్ళు రువ్వుతున్న అల్లరిమూకను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువును ప్రయోగించగా 56 మంది గాయపడ్డారు. ఇందోర్ సమీపంలోని మహౌ కంటోన్మెంటుపద్ద ప్రదర్శకులపై పోలీసులు లాఠీఛార్జి చేశారు.

ఈ సంఘటనలో 56మందికి గాయాలు తగిలాయి. వారిలో 63మంది పోలీసులు. వారిలో ఆరుగురికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

నేటి సాయంత్రం వరకు ఇక్కడకు అధికారిక్యా అందిన సమాచారం ప్రకారం నెహోపురి, విదిశా, జబల్పూరు మున్నగు జిల్లా పట్టణాలలో విద్యార్థుల ప్రదర్శనలు జరిపారని తెలియవచ్చింది. అయితే ఉజ్జయిని, ఇందోర్‌లలో మాత్రం పరిస్థితి ప్రశాంతంగా వున్నది. కర్ఫ్యూ కార్యక్రమం ప్రకారం రెండు నగరాలలోను కర్ఫ్యూను రద్దుచేయడం జరిగింది.

జబల్పూరులో కాలేజీలకు విద్యార్థుల గైర్‌హాజర్

డివిజనల్ కేంద్ర కార్యాలయమున్న జబల్పూరు పట్టణంలోని వివిధ కళాశాలకు చెందిన విద్యార్థులు క్లాసులకు హాజరుకాలేదు. విద్యార్థి ప్రదర్శనం విషయమై పోలీసులు అవలంబిస్తున్న వైఖరిని నిరసిస్తూ తరువాత విద్యార్థులు తమ తమ కాలేజీలలో పోర్టేడుగా సభలు జరిపారు. విద్యార్థుల అల్లర్ల కారణంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో మూసివేయబడిన విద్యా సంస్థలన్నింటినీ తిరిగి తెరవవలసిందిగా విద్యార్థులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పట్టాను రైల్వేలో ప్రధాన రైల్వేస్టేషన్ వున్న రట్లాం పట్టణంలో డిగ్రీ కాలేజీకి చెందిన 500 మంది విద్యార్థులు నేటి ఉదయం పట్టణ వీధులగుండా ఊరేగింపు జరిపారు. గ్వాలియర్, ఉజ్జయినిలలో విద్యార్థులపై పోలీసులు మితిమీరి ప్రవర్తించడంతో సరవనా వినాదాలు కూడాచేస్తూ ఊరేగింపు జరిపారు. తరువాత వారు కలెక్టరు కార్యాలయం ముందు కొంతసేపు ప్రదర్శన జరిపారు. తిరిగి వెళ్ళిపోయే సమయంలో విద్యార్థులు మునిసిపల్ ఆఫీసుపై దాడి చేశారు. ఈ దాడిలో మునిసిపల్ ఆఫీసు భవనం కొంతదెబ్బతిన్నదని, కొన్ని రికార్డులు కూడా ధ్వంసమయ్యాయని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

విద్యార్థులు అంతటితో ఆగకుండా మునిసిపల్ కార్యాలయం ఆవరణలో వున్న రెండు ట్రాలీలను మెయిన్‌రోడ్డు మీదకు తీసుకువచ్చి, ఒక దానికి నిప్పు అంటించారు. అప్పుడు ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు. అయితే ప్రదర్శకులు తిరిగి రాళ్ళు రువ్వడం ఫలితంగా పెక్కుమందికి గాయాలు తగిలాయి.

రట్లాంలో "ఉద్రిక్తత" దృష్ట్యా ఇందోర్ నుంచి అదనంగా పోలీసు బలగాన్ని రప్పించారు.

భోపాల్‌కు 60మైళ్ళ దూరంలో వున్న విదిశాలో నిషేధపు ఉత్తర్వులను ఉల్లంఘించి ప్రదర్శనలు నిర్వహించడానికి ప్రయత్నించిన 16 మంది విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు.

శివపురీలో కూడాపిద్యార్థులు గుంపుగా బయలుదేరి సమావేశం జరిపారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన అల్లర్ల సందర్భంగా అరెస్టు కాబడిన వారిని విడుదల చేయాలని కోరుతూ తీర్మానించారు.

మహౌ కంటోన్మెంటువద్ద పోలీసు స్టేషన్‌పై విద్యార్థులదాడి

ఇందోర్‌కు 15 మైళ్ళ దూరంలో వున్న మహౌ కంటోన్మెంటువద్ద పోలీసుస్టేషనుపై 150 మంది విద్యార్థులు దాడిచేసి, రాళ్ళు రువ్వగా పోలీసులతో సహా పెక్కు మందికి గాయాలు తగిలాయి.

విద్యార్థులను చెదరగొట్టడానికి పోలీసులు లాఠీఛార్జి చేశారు.

22వ తేదీన శ్రీమతి లలితాశాస్త్రి తాష్కెంట్ సందర్శన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20— స్వర్గీయ లాల్‌బహదూర్ శాస్త్రి సతీమణి శ్రీమతి లలితా శాస్త్రి, ఆమె కుటుంబ సభ్యులు ఈ నెల 22వ తేదీన తాష్కెంట్‌ను సందర్శించ నున్నారు.

వారు ఉజ్బెకిస్థాన్ ప్రభుత్వానికి అతిథులుగా వుంటారు.

ఈ పర్యటనకోసం ఢిల్లీనుంచి తాష్కెంటుకు, తాష్కెంట్‌నుంచి తిరిగి ఢిల్లీకి రష్యా ప్రత్యేక విమానాన్ని ఏర్పాటుచేసినట్టు ఒక ప్రకటన వెలువడింది.

"ఏ విషయంలోను విదేశాల ఒత్తిడికి ప్రభుత్వం లొంగబోదు"

—ప్రధాని ఇందిర స్పష్టీకరణ

ముజఫర్‌పూర్, సెప్టెంబర్ 20—

ఇండియా విదేశాల ఒత్తిడికి లొంగి ఏ పనిని చేయడంలేదని, ఎన్నడూ అలా చేయబోదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి స్పష్టంచేశారు.

ఇక్కడ నేడు జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ఆమె ప్రసంగిస్తూ ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యంసాధనకే ప్రజలు దీక్షతోను కృషి సాగించాలని ఉద్బోధించారు.

ముమ్మంతు రామన్న గడ్డు రోజులను ఎదుర్కొనడానికి దేశం సన్నద్ధం కావాలని, సమైక్యాన్ని ప్రదర్శించవలసిన అవశ్యకత నేడు హెచ్చుగా వున్నదని అన్నారు.

ప్రధాని న్యూఢిల్లీ రాక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20— బీహార్‌లో రెండు రోజులపాటు పర్యటించిన తర్వాత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు రాజధానికి తిరిగివచ్చారు.

వినోబా భావేతో ప్రధాని ఇందిర చర్చలు

పూసా (ఉత్తర బీహార్), సెప్టెంబర్ 20. ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడ సర్వోదయ నాయకుడు ఆచార్య వినోబా భావేను కలుసుకుని అరగంటసేపు ఆయనతో సంభాషణలు జరిపారు.

తర్వాత శ్రీమతి గాంధి ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ వినోబాజీతో చర్చలు తనకు చాలా ఉత్తేజాన్ని కలిగించినవన్నారు.

దేశాన్ని ఎదుర్కొంటున్న పెక్కు సమస్యల పరిష్కారానికి వీలుగా గ్రామ సీమలను స్వయంపోషకత్వంగా రూపొందించడానికై వినోబాజీ గ్రామదానోద్యమాన్ని ప్రారంభించారని, ఈ ఉద్యమాన్ని ప్రజలు జయప్రదం చేయాలని ఆమె కోరారు.

వినోబాజీని కలుసుకొనాలని చిరకాలంగా తాను అభిలషిస్తున్నానని, అందువల్లనే తాను ఢిల్లీనుంచి యింతదూరం వచ్చానని ప్రధాని అన్నారు.

వినోబాభావే ఇక్కడి ప్రజల మధ్య నివసించడం ఆ ప్రజలఅదృష్టమని ఆమె పేర్కొంటూ, ఋషిపుంగవులను గౌరవించడం మనకు అనాదిగా వస్తున్న ఆచారమని, జీవితంలో తన్నతమైన నైతిక విలువలకు మనం ఇప్పటికీ ప్రాధాన్య మిస్తామని అన్నారు.

నేడే ఎన్నికలానికి ప్రధాని ఇందిర రాక

తిరువేంద్రం, సెప్టెంబర్ 21— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఎ.ఐ.సి.సి. సమావేశంలో పాల్గొనడానికి సెప్టెంబర్ 22 వ తేదీన ఎర్నాకులం వస్తారు.

రెండు రూపాయల దొంగనోట్లు ముద్రించే ముఠా పట్టివేత

—మద్రాసు పోలీసుల చర్య

మద్రాసు, సెప్టెంబరు 21—

వెయ్యి రూపాయల విలువగల రెండురూపాయల దొంగనోట్లను ఇంతవరకు పోలీసులు దక్షిణ భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో స్వాధీనపరచుకొన్నారు. రిజర్వు బ్యాంకి చేసిన హెచ్చరిక ఆధారంగా పోలీసులు ఈ చర్యను గైకొన్నారు.

ఈ సంవత్సరం మార్చి, ఏప్రిల్ మధ్య మద్రాసు రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో రెండు రూపాయల దొంగనోట్లు చెలామణిలో వున్నాయి.

దొంగనోట్ల ముద్రణకు వినియోగించే ప్రెస్సు, ఇతర పరికరాలను పోలీసులు స్వాధీనపరచుకొన్నారు.

నేరంలో నిమ్మకు నూజప్పాశ్చర్యపై ఈ నెల రెండవ వారంలో పోలీసులు దాడిచేసి ఈ పరికరాలను స్వాధీనపరచుకొన్నారు. ప్యాక్టరీ యజమానిని కూడా అరెస్టు చేశారు. బెంగుళూరులోని పోలీసుమోడియోలో ట్లాకులు తయారుచేశారని, అస్టూడియోలో పనిచేసే అసిస్టెంట్‌నుకూడా అరెస్టుచేశారని అధికారిక్యా తెలియచ్చింది.

అరెస్టుచేసినవారిని కృష్ణగిరిలో కస్టడీలో వుంచారు.

కాశ్మీర్‌లో హిందూ దేవాలయాలపై అరిష్టం వహిస్తున్న ధర్మర్ ట్రస్టుకాదు కలుకాన్ని బోధించడానికి త్వరలోనే ఒక ఇన్‌స్టిట్యూట్‌ను నెలకొల్పుతున్నట్టు జమ్మూ వార్త.

నర్మదానదిపై ఆనకట్టు

మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రుల ఒప్పందం

భోపాల్, సెప్టెంబర్ 20— నర్మదానదిపై "జలసంధి" ఆనకట్ట విషయంలో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రులు ఒప్పందానికి వచ్చారు.

మధ్యప్రదేశ్ నీటిపారుదల శాఖామంత్రి శ్రీ ఆర్.పి. శర్మ నేడు రాష్ట్ర శాసనసభలో ఈ విషయం తెలిపారు.

గుజరాత్ మంత్రివర్గంపై అవిశ్వాసతీర్మానంఓటమి

అహమ్మదాబాద్, సెప్టెంబర్ 20 — గుజరాత్ మంత్రివర్గంపై స్వతంత్రపార్టీ ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం నేడు రాష్ట్ర శాసనసభలో వీగిపోయింది.

ఈ తీర్మానంపై జరిగిన చర్చలో కాంగ్రెసువక్తలకు ప్రతిపక్షసభ్యులకుమధ్య పెక్కుసార్లు తీవ్ర వాగ్వివాదాలు జరిగాయి

జంటనగరాల వార్తలు

ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలోని ముక్కు, చెవి వ్యాధుల శాఖలు

ప్రతాప్‌గిరిజీ కోఠీకి తరలింపు

హైదరాబాద్, సెప్టెంబర్ 21— ఉస్మానియా ప్రభుత్వ ఆసుపత్రిలోని ముక్కు, చెవి, గొంతు వ్యాధులకు చికిత్స చేసే విభాగాలను సుల్తాన్ బజార్‌లోని ప్రతాప్‌గిర్‌జీ కోఠీ వద్ద కొత్తగా నిర్మించిన ఇ. ఎన్. టి. ఆసుపత్రిలోనికి తరలించడం జరుగుతుందని అక్టోబరు అక్టోబరు ఒకటవ తేదీనుంచి పని చేయడం ప్రారంభిస్తాయని ఉస్మానియా జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంటు నేడు ప్రకటించారు.

కావున ఆయా వ్యాధులతో బాధపడుతున్నరోగులు ఇ. ఎన్. టి. ఆసుపత్రికి అక్టోబరు ఒకటి నుంచి వెళ్ళవలసి

కొన్నిరాష్ట్రాల నాయకత్వంలో మార్పులు చేయాలని పట్టిడి

కాంగ్రెసు అధిష్ఠానవర్గం అప్రమత్తంగా వ్యవహరిస్తున్నట్టు శ్రీ మనియెన్ వెల్లడి

డార్జిలింగ్, సెప్టెంబర్ 21—

అస్సాం, ఉత్తర ప్రదేశ్, ఒరిస్సా, మరికొన్ని రాష్ట్రాల ప్రస్తుత నాయకత్వంలో మార్పు తీసుకురావడానికి కొన్ని వర్గాలు పట్టిడి చేస్తున్న విషయం కాంగ్రెసు అధిష్ఠాన వర్గం దృష్టికి వచ్చినదని ఏ ఐ సి సి. కార్యదర్శి టి. మనియెన్ నిన్న ఇక్కడ వెల్లడించారు.

శ్రీ మనియెన్ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ఈ విషయం వెల్లడించారు.

వివిధ రాష్ట్రాల సంస్థలపై కాంగ్రెసు అధిష్ఠాన వర్గం పట్టుబిగి వదలలేదని ఆయన అన్నారు.

ప్రస్తుత రాష్ట్రాల నాయకత్వంలో ఎట్టి మార్పు తీసుకురాకూడదని అధిష్ఠానవర్గం అభిప్రాయపడుతున్నదని, ఈ పైఖరితోనే వ్యవహరిస్తున్నదని ఆయన స్పష్టపరచారు.

ఇండియాతో దౌత్య సంబంధాలను తైవాన్ ఆకాంక్ష

శ్రీ ముల్కా గోవిందరెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21—తైవాన్ (కామ్రేడ్ చాంగ్ చైన) ఇండియాతో సమ్మైత్రి, మైత్రీసంబంధాలతోపాటు దౌత్యసంబంధాలు కూడా నెలకొల్పుకోవాలని ఉత్సాహంగా ఉన్నట్టు రాజ్యసభలో ప్రశ్నోత్తరాలిస్తూ శ్రీ ముల్కా గోవిందరెడ్డి నిన్న ఇక్కడ అన్నారు.

తైవాన్ తదితర కొన్ని దేశాల వర్తమాన సంకటం-యుద్ధకలహాలపై శ్రీ గోవిందరెడ్డి ఉమ్మడి ప్రకటనను వివరించారు.

మక్ మహాన్ రేఖను ఇండియా చైనాల సరిహద్దుగా గుర్తించాలని తాము తైవాన్‌ను మాంచంటున్నట్టు శ్రీ రెడ్డి చెప్పారు. ఈ విషయానికి రాగల ప్రాధాన్యతనిస్తూ పరిశీలించడం జరుగుతుందని తైవాన్ విదేశాంగ సచివుడు తమతో అన్నట్టు శ్రీ గోవిందరెడ్డి వెల్లడించారు.

సరిహద్దు సమస్యపై కమ్యూనిస్టు చైనా ఇండియాతో యుద్ధానికి దిగదని తైవాన్ విదేశాంగ మంత్రి తనతో చెప్పినట్టు శ్రీ రెడ్డి అన్నారు. ఇది సంప్రతింపులద్వారానే పరిష్కారం కావలసిన సమస్య అని ఆయన చెప్పినట్టు శ్రీ రెడ్డి వివరించారు.

కాశ్మీర సమస్యను గురించి చర్చిస్తూ తాను ఇండియా పక్షమను వ్యతిరేకిస్తున్నట్టు బ్రిటిష్ ప్రధాన్యతకి కూడ ఇదే సలహా ఇచ్చినట్టు శ్రీ చాంకైషేక్ తనతో చెప్పినట్టు శ్రీ రెడ్డి అన్నారు.

నేతా మిత్రుడు చంద్రబోసు మరణించిన వదంతులను గురించి ఇంకా దర్యాప్తు జరుపుతున్నట్టు తైవాన్ ప్రజలు తనతో చెప్పారని ఆయన అన్నారు. అంతేగాక ఇండియా ప్రభుత్వం ఒక యాత్రా సంఘాన్ని పంపించి ఈ సమస్య యథార్థతను పరిశీలించాలని శ్రీ గోవిందరెడ్డి కోరారు.

విద్యుద్ఘాతానికి కుటుంబం బలి

కోయంబత్తూరులో దుస్సంఘటన

కోయంబత్తూరు, సెప్టెంబరు 21— ఒక కుటుంబానికి చెందిన ముగ్గురు- భార్య, భర్త, వారి కుమారుడు అత్యంత విషాదకర పరిస్థితులలో మరణించిన ఉదంతం ఒకటి తెలియవచ్చింది.

12 సంవత్సరాల వయస్సుగల వరదరాజన్ ఇంటిలోగల "హాంగర్" నుంచి వస్త్రాన్ని తొలగించగా ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతానికి గురియై సహాయం కోసం కేకలు వేయగా అతని తల్లి కుమారుడిని అతి కష్టంగా తీసుకుంటే విడిపించడానికి యత్నిస్తుండగా ఆమె కూడా దానికి గురియైనది. వారిని కాపాడడానికి వెళ్ళిన తండ్రి కూడా విద్యుద్ఘాతానికి గురి అయినాడు.

వారి మృతదేహాలను పరిశీలించిన ప్రభుత్వ వైద్యుడు వారు విద్యుద్ఘాతం వల్ల మరణించినట్టు పేర్కొన్నాడు.

ప్రధానితో సోవియెట్ రాయబారి సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్న సాయంత్రం అరిగి రాగానే ఆమెను సోవియెట్ రాయబారి శ్రీ ఎ. ఎ. జెనెర్కోవ్ కలుసుకున్నారు.

అర్థాత పంజాబ్ గవర్నర్ శ్రీ ధర్మవీర ప్రధానితో సమావేశం జరిపారు. ఆయన తన రాష్ట్ర పరిస్థితిని ప్రధానికి వివరించినట్టు తెలుస్తున్నది.

కొత్త ఏజంట్లు

ది. 21-9-66 నుంచి ఈ దిగువ ఉదహరించినవారు "ఆంధ్రజ్యోతి" దిన పత్రికను తమ స్వంత బాధ్యతపై పంపిణీ చేయడానికి ఏజంట్లుగా నియమితులైనారు.

గుంటూరు జిల్లా

T. వీరయ్య — పెదనందిపాడు

Y. సుబ్బారావు — కాకుమాను

మహబూబ్‌నగర్ జిల్లా

యస్. చంద్రయ్య — మహబూబ్‌నగర్

సర్క్యులేషన్ మేనేజర్

"ఆంధ్రజ్యోతి"



ఆసియాలో అమెరికా ప్రభుత్వం విధానాలు

కొత్త వలసపరిపాలనా పద్ధతులను నెలకొల్పేవిగా వున్నవని ఫుల్‌బ్రైట్ విమర్శ

థాయిలాండ్ మరొక వియత్నాం కాగలదని హెచ్చరిక

వాషింగ్టన్, సెప్టెంబర్ 21—

ఆసియాలో అమెరికా విధానం కొత్త వలస పాలనాపద్ధతులను నెలకొల్పుతున్నదని తాను అభిప్రాయపడుతున్నట్టు సెనెటర్ విలియం ఫుల్‌బ్రైట్ నిన్న చెప్పారు.

సెనెట్ విదేశ సంబంధాల సంఘం రహస్య సమావేశానంతరం ఆయన పైవిధంగా వ్యాఖ్యానించారు. ఆ కమిటీకి అధ్యక్షుడు ఆయనే.

ఉత్తర థాయిలాండ్‌లో కమ్యూనిస్టు వ్యతిరేక చర్యలు గైకొనవలసిన అవసరం లేకపోయినప్పటికీ థాయిలాండ్‌లో 25 వేల మంది అమెరికన్ సైనికులు కలరని. విదేశాంగ కార్యదర్శి శ్రీ విలియం బండీ ఇటీవల చేసిన ప్రకటనను దృష్టిలో వుంచుకుని ఫుల్‌బ్రైట్ పై ప్రకటన చేశారు.

సెనెట్ విదేశ సంబంధాల కమిటీముందు శ్రీ బండీ నిన్న సాక్ష్యమిచ్చారు.

ఈ కమిటీ సమావేశం ముగిసిన తర్వాత ఫుల్‌బ్రైట్ మాట్లాడుతూ విదేశాల దాడులను అమెరికా సేనలు ప్రతిఘటించినప్పటికీ అంతర్గతగా తిరుగుబాటులను అణచివేయడానికి శక్తిసామర్థ్యాలుగల సుస్థిర ప్రభుత్వాలను నెలకొల్పవచ్చునని అమెరికా ప్రభుత్వం అభిప్రాయపడుతున్నట్టు తనకు తోస్తున్నదని అన్నారు.

థాయిలాండ్ మరొక వియత్నాం కాగల ప్రమాదం కలదని ఫుల్‌బ్రైట్ హెచ్చరించారు.

కమిటీ సమావేశాలు బహిరంగంగా జరగాలని ఆయన కోరారు. అయితే తమ దేశంలో అమెరికా సేనల ఉనికిని రహస్యంగా వుంచాలని థాయిలాండ్ ప్రభుత్వం పట్టుబడుతున్న కారణంగా అమెరికన్ ఉన్నతాధికారులనుంచి రహస్యంగా సాక్ష్యాన్ని సేకరించడానికి ఫుల్‌బ్రైట్ అంగీకరించారు.

మద్య నిషేధం అమలుకు చర్యలు

రాజస్థాన్ అసెంబ్లీ అంచనాల సంఘం సూచన

జైపూర్, సెప్టెంబర్ 21— మద్య నిషేధానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని రాజస్థాన్ అసెంబ్లీ అంచనాల సంఘం 28వ నివేదికలో సూచించింది.

మద్య నిషేధాన్ని త్వరలో కనీసం దశలవారీగా అమలుజరగకపోయిన పక్షంలో, మరికొంతకాలంపోయిన తరువాత ఆదాయపు పన్నుల రూపేణా మద్య నిషేధం అమలుజరపడం సాధ్యపడదనే సందేహాన్ని వ్యక్తం చేశారు.

అఖిలభారత మద్య నిషేధం మహాసభ

వచ్చే నవంబరులో ఇందోర్‌లో

విజ్ఞాపకం సెప్టెంబరు 21— అఖిలభారత మద్యనిషేధం తృతీయ మహాసభ ఇందోర్‌లో వచ్చేనవంబర్ నాలుగు, అయిదు తేదీలలో జరుగుతుంది.

గతవర్షం శతజయంతి నాటికి మొత్తం దేశంలో మద్యనిషేధం అమలుపరచాలనే కోర్కె సాధనకు ఈ మహాసభ కృషి చేస్తుంది.

మహాసభకు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప ప్రారంభోత్సవం చేస్తారు.

మద్యనిషేధం మహాసభతోపాటు మహిళల మహాసభం కూడా జరుగుతుంది.

కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశానికి వచ్చిన విదేశాంగమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్‌కు లండన్‌లో ప్రధాని విల్సన్ (ఎడమ చివర) స్వాగతమిచ్చారు. ఎడమ నుంచి రెండవవారు కామన్‌వెల్త్ సంబంధాల మంత్రి శ్రీ హెచ్చర్ బాడెక్. మూడవవారు కామన్‌వెల్త్ సెక్రటేరియట్ ప్రధానకార్యదర్శి శ్రీ అర్నాల్డ్ స్మిత్

"సమస్యానిజాన్ని రూపుమాపగలం"

మురార్జీదేశాయ్ ఉద్బోధ

బార్డా, సెప్టెంబర్ 21—ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులను అధిగమించడానికి మనం పొదలాలేవు. ప్యాక్టరీలలోను అధికోత్పత్తి సాధించడంతోపాటు వస్తువులను మితంగా వాడుకోవాలని మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీదేశాయ్ మొన్న ఇక్కడ అన్నారు.

గత ఏడాది జరిగిన పంట తక్కువగా కావడం కారణమైన ఇండోనేషియా కమ్యూనిస్టు పార్టీని ఖండించడంలో ప్రెసిడెంట్ సుకార్నో విఫలం కావడానికి విద్యార్థులు తిరిగి విమర్శించారు.

యూనివర్సిటీ కార్యావరణ నిమిత్తం వెంటనే 2500 మంది విద్యార్థులు సమావేశమై కమ్యూనిస్టులకు ఆశ్రయం ఇచ్చే వారిని తుడిచిపెట్టగలమని హెచ్చరించారు.

జకర్తా విద్యార్థుల ప్రతిజ్ఞ

జకర్తా, సెప్టెంబర్ 21— ఇండోనేషియా నుంచి కమ్యూనిజాన్ని పూర్తిగా తొలగించగలమని ఇండోనేషియా యూనివర్సిటీ విద్యార్థులు మొన్న తమ ప్రతిజ్ఞ తీసుకొన్నారు.

గత ఏడాది జరిగిన విఫల తిరుగుబాటుకు కారకులైన ఇండోనేషియా కమ్యూనిస్టు పార్టీని ఖండించడంలో ప్రెసిడెంట్ సుకార్నో విఫలం కావడానికి విద్యార్థులు తిరిగి విమర్శించారు.

యూనివర్సిటీ కార్యావరణ నిమిత్తం వెంటనే 2500 మంది విద్యార్థులు సమావేశమై కమ్యూనిస్టులకు ఆశ్రయం ఇచ్చే వారిని తుడిచిపెట్టగలమని హెచ్చరించారు.

మధ్య జావాలో కమ్యూనిస్టుల స్థావరం సైనికుల స్వాధీనం

జకర్తా, సెప్టెంబర్ 21— మధ్య జావాలో నిగెలాగల్ పెద్దఎత్తున కాల్పులు జరిగిన అనంతరం బలీయమైన కమ్యూనిస్టుల కేంద్రాన్ని ఇండోనేషియా సైనికులు ఆక్రమించుకొన్నారు.

ఈ సందర్భంలో కొంతమంది కమ్యూనిస్టులు పట్టుబడ్డారని, మరికొంత మంది అడవులలోకి పారిపోయారని బంజామాన్ ప్రాంతంలో సైనికాధికారి లెఫ్టినెంట్ కర్నల్ ముల్జాని చెప్పారు.

గత కొద్ది మాసాలలో సైన్యానికి, సాయుధ కమ్యూనిస్టులకు మధ్య బహాటంగా పోరాటం జరిగినట్టు ప్రకటించడం ఇదే మొదటిసారి.

మైకా పరిశ్రమపై లేవీలో కొన్ని మినహాయింపులు

కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21— ఎగుమతి చేసే పరిశ్రమలకు అవసరమైన సహాయాన్ని ప్రభుత్వం అందజేయగలదని కేంద్రవాణిజ్య శాఖ కార్యదర్శి శ్రీ కె. బి. లాల్ నిన్న చెప్పారు.

అయితే ఇండియాలోను, విదేశాలలోను పరస్పర మధ్యగల వ్యత్యాసం తొంగిందడం సాధ్యపడదని ఆయన అన్నారు.

"అమెరికాతో ఇండియా వాణిజ్య" అనే పేరున్న ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ మైకా విషయంలో లేవీ విధించిన కొన్ని మినహాయింపులను ప్రకటించారు.

బీహారు నుంచి పోటీచేయడానికి ప్రధాని విముఖత

పాట్నా, సెప్టెంబర్ 21—వచ్చే జనరల్ ఎన్నికలలో బీహారు నుంచి పోటీ చేయవలసిందిగా తనకు చేసిన సూచనను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చిరునవ్వుతో తిరస్కరించారు.

రాజ్‌భవన్‌లో జరిగిన పత్రికాగోష్ఠి సందర్భంలో బీహారు నుంచి లోకసభకు పోటీ చేయవలసినదిగా అహ్వానించితే అది ఎలా వుండగలదని ఆమెను ప్రశ్నించడం జరిగింది.

"బీహారు ప్రజలు నన్ను ఆహ్వానించడంకు వారికి కృతజ్ఞతలు, కాని నామట్టుకు నాకు అది ఉచితంగా కనపడడం లేదని" శ్రీమతి గాంధి అన్నారు. అనేక రాష్ట్రాల నుంచి పోటీ చేయవలసిందిగా తనకు ఆహ్వానాలు వచ్చాయని ప్రధాని అన్నారు.

"సోషలిస్టు సమాజ స్థాపనకు యత్నించాలి"

కాంగ్రెసు వాదులకు ప్రధాని విజ్ఞప్తి

ముజఫర్‌పూర్(బీహార్), సెప్టెంబరు 21— కాంగ్రెసు సంస్థ లక్ష్యంపట్ల నిష్ఠావంతులు కావాలని సోషలిస్టు సమాజ స్థాపనకు కృషి చేయాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఇక్కడ కాంగ్రెసు కార్యకర్తలకు ఉద్బోధించారు.

కాంగ్రెసులోని మహిళా కార్యకర్తలు నిర్దేశించి ఆమె ప్రసంగిస్తూ స్వాతంత్ర్యోద్యమంతోపాటు వారు పురుషులతో కలసి పోరాడారని అన్నారు.

కలసి పనిచేయడానికి, లేదా వారికి మధ్య తారతమ్యాలను తొలగించడానికి ప్రజలు సాంఘిక, ఆర్థిక సమానతలను మెరుగు పరచడానికి కాంగ్రెసు వాదులు పాటుపడాలని ఆమె కోరారు.

"పర్యటనాన్ని తిరిగి పరిశీలించండి"

ఉ థాంట్‌కు అమెరికా వైస్-ప్రెసిడెంట్ విజ్ఞప్తి

న్యూయార్క్, సెప్టెంబర్ 21— వియత్నాం కార్యదర్శి పదవికి రాజీనామా చేయవలసిందిగా ఉ థాంట్‌కు అమెరికా వైస్-ప్రెసిడెంట్ హ్యూబర్ట్ హంఫ్రీ నిన్న విజ్ఞప్తిచేశారు.

అతర్వార అమెరికన్ పత్రికలవారితో మాట్లాడుతూ "ఉ థాంట్ మనస్సు మార్చుకొన్నట్టు సూచనలేవీ లేవు" అని హంఫ్రీ అన్నారు.

జనరల్ అసెంబ్లీ సమావేశం ప్రారంభమైన కొద్ది సేపటిలో హంఫ్రీ ఉ థాంట్‌ను కలుసుకొని 40 నిమిషాలు చర్చలు జరిపారు. అంతకుముందు సోవియెట్ విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికో ఉ థాంట్‌నుకలుసుకొన్నారు.

ఆ సమావేశం కేవలం లాంఛనప్రాయమైనదని సోవియెట్ ప్రతినిధి డాక్టర్ ఫెడొరెంకో చెప్పినప్పటికీ, వియత్నాం, ప్రధాన కార్యదర్శి భవిష్యత్తును గురించి వారు చర్చించినట్టు తెలుస్తున్నది.

ఉ థాంట్‌తో తాను ప్రసంగించ సమస్యలను గురించి చర్చించినట్టు హంఫ్రీ చెప్పారు.

వియత్నాం సమస్య పరిష్కారానికి సంప్రతింపులకు సమితి ప్రధానకార్యదర్శి కార్యక్రమాన్ని రూపొందించడాన్ని రెండో క్రాట్ సెనెటర్ మైక్‌మన్స్‌ఫీల్డ్ చేసిన ప్రతిపాదనను గురించి తాము చర్చించలేదని హంఫ్రీ తెలియజేశారు.

రాజీనామా చేయాలన్న ఉ థాంట్ కర్తవ్యాన్ని గురించి ప్రశ్నించగా హంఫ్రీ ఈ క్రింది సమాధానం చెప్పారు:

"ఆయన కృషిని మేము బలపరచుతున్నాము అని ఆయనకు తెలుసు. జనరల్ అసెంబ్లీ 21వ వార్షిక సమావేశం ముగిసేవరకు ఆయన పదవిలో వుండడం మాకు సంతోషకరంగావుంది."

క్రీడావస్తు పరిశ్రమ ఆధునికీకరణ

శ్రీ భోస్లా వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21—క్రీడా పరికరాల పరిశ్రమలను అభివృద్ధిపరుచుటకు అధ్యక్షుడు శ్రీ ఎన్. భోస్లా నేడిక్కడ మాట్లాడుతూ, దేశంలో క్రీడావస్తువుల పరిశ్రమ ఆధునికీకరణ, సమీకృత యంత్రాలను దిగుమతిచేసుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా ఒకటి నేటాయించినట్టు తెలియజేశారు.

క్రీడా వస్తువుల ఎగుమతుల నిలువనుబట్టి వచ్చే కాలం దాపున అర్థిక సహాయం చేసే పద్ధతి ఈ సంవత్సరం జూన్ ఆరవ తేదీ నుంచి అమలులోకి వచ్చిందని, ఇది మంచిదని కేవిస కృషి పరిణమిస్తుందని ఆయన అన్నారు.

కాస్టన్ చేపుకు సమీపాన పీకుస్నర మైళ్ళలో వున్న అంబాలా మార్కెట్ వద్ద కర్మాగారానికి సెప్టెంబర్ 23 వ తేదీన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రారంభోత్సవం చేస్తారు.

సన్‌యాత్ సెన్ పతి ఇంటిపై రెడ్‌గార్డ్స్ దాడి

అస్తిని ప్రభుత్వానికి అప్పగించాలని ఒత్తిడి

చైనాలో ప్రస్తుత సంఘటనలు కమ్యూనిస్టు సిద్ధాంతాలను అపకీర్తిపాలుచేసేవిగా వున్నవని ఇజ్వెస్తియా విశిత విమర్శ

హాంకాంగ్, సెప్టెంబరు 21—

షాంఘైలో చైనా రిపబ్లిక్ వ్యవస్థాపకుడు డాక్టర్ సన్‌యాత్ సేన్ సతీమణి శ్రీమతి సుంగ్ చింగ్‌లింగ్ ఇంటిపై రెడ్‌గార్డ్సు దాడిచేసినట్టు కొమింటాంగ్ అనుకూల పత్రికలు నిన్న వెల్లడించాయి.

శ్రీమతి సుంగ్ వయస్సు 76 సంవత్సరాలు. ఆమె ఒంటరిగా జీవిస్తూ గడపుతున్నారని రెడ్‌గార్డ్సు అరోపిస్తూ తన వద్ద నున్న రత్నాలు, వజ్రాలను ప్రభుత్వానికి అప్పగించాలని కోరినట్టు ఆ పత్రిక తెలియజేసింది.

చైనా నుంచి వచ్చిన యాత్రికుల ద్వారా ఈ వివరాలు తెలిసినట్టు ఆ పత్రిక పేర్కొన్నది.

శ్రీమతి సుంగ్ ప్రస్తుతం చైనా ప్రభుత్వం ఉపాధ్యక్షురాలు. ఆమె కొమింటాంగ్ చైనా నాయకుని భార్య శ్రీమతి చాంగ్‌కైషేక్ సోదరికూడా.

వారంరోజుల క్రితం రెడ్‌గార్డ్సు ఉద్యమం ప్రారంభమైనప్పటినుంచి శ్రీమతి సుంగ్ పేరు ప్రజలలో అంతగా వినబడడంలేదు.

ఆమెను విమర్శించినవర్గం ప్రధాని చౌ ఎన్-లై రెడ్‌గార్డ్సును కలిసేటట్టు పీకింగ్ నుంచి గత వారంలో టాస్ వార్తాసంస్థ తెలియచేసింది.

ఇజ్వెస్తియా విశిత విమర్శ

మాస్కో, సెప్టెంబర్ 21— చైనాలో ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలు విప్లవకరమైనవని, దానివల్ల కమ్యూనిస్టు సిద్ధాంతాలకు ముప్పువస్తుందా లేదు అప్రతిష్ఠ వాటిల్లునని సోవియెట్ ప్రభుత్వ వార్తాసంస్థ ఇజ్వెస్తియా నిన్న రాత్రి విమర్శించింది.

"అంతర్జాతీయ సోషలిస్టు సిద్ధాంతాలు" అన్న పేరుతో వ్రాసిన సుదీర్ఘ వ్యాసంలో ఈ విమర్శ చేశారు. ఆ వ్యాసకర్త పేరు 'బోవిన్' అని పేర్కొనబడింది. ఈ పేరుతో ఇంతకు మున్నెన్నడు 'ఇజ్వెస్తియా'లో వార్తలు వెలువడలేదు. బహుశా సోవియెట్ ఉన్నతోద్యోగి ఈ పేరుతో వ్యాసంవ్రాసి వుండొచ్చని అనుకొంటున్నారు.

మావో కాంతి విజ్ఞప్తులు చేసిన తర్వాత చైనా తన సోవియెట్ వ్యతిరేక ఉద్యమాన్ని తీవ్రతరం చేసినదని ఆ వ్యాసంలో ఆరోపించారు.

వాద్రాకూటం రాజ్యాల సైనిక విన్యాసాలు

దక్షిణ బొహీమియాలో నిర్వహణ

ప్రాగ్, సెప్టెంబరు 21— తూర్పు యూరోపియన్ దేశాలు నిన్న జరిపిన సైనిక విన్యాసాలతో దక్షిణ బొహీమియా ప్రతిధ్వనించింది.

నాలుగు కమ్యూనిస్టు దేశాల ట్యాంకులు, విమానాలు, సైనికులు ఈ విన్యాసాలలో పాల్గొన్నవి. రెండవ ప్రపంచ యుద్ధం అర్థాత యూరప్‌లో ఇంత పెద్ద ఎత్తున ఎన్నడు సైనిక విన్యాసాలు జరగలేదని చెబుతున్నారు.

ఈ విన్యాసాలలో కమ్యూనిస్టు దేశాలు పశ్చిమ దేశాలతో పోరాడుతున్నట్టుచూపారు.

ఈ దేశాలను రెండుగా విభజించారు. ఈ రెండు పక్షాలు తమతమ వైమానికదాడుల మద్దతుతో పరస్పరంపోరాడుకొన్నవని చెకోస్లొవాకియా వార్తాసంస్థ పేర్కొన్నది. అన్యాత్ర యుద్ధం జరిగితే శత్రు సైనికులను ఏవిధంగా ఎదుర్కొనేది ఈ విన్యాసాలలో ప్రదర్శించారు.

చెకోస్లొవాకియా రక్షణమంత్రి జనరల్ బొహుమిల్ లాయ్‌స్కీ అధ్యక్షతనే జరిగిన ఈ విన్యాసాలకు సోవియెట్ యూనియన్, పోలాండ్, హంగరీలకు మిగతా ఆరు రాజ్యాల రక్షణమంత్రులు హాజరైనారు.

నియోజకవర్గాల పునర్విభజన సమస్య

సుప్రీం కోర్టు తీర్పు

న్యూఢిల్లీ సెప్టెంబరు 21— నియోజకవర్గాల పునర్విభజనపై దిలిమిటేషన్ కమిషన్ నిర్ణయం తుది నిర్ణయంగా పరిగణించబడాలని సుప్రీం కోర్టు నిన్న ఒక తీర్పులో స్పష్టపరచింది.

ఈవిధంగా పరిగణించకపోయినట్లయితే ఏ ఓటరైన ఆ నియోజకవర్గం ఎన్నిక జరగకుండా ఎంతకాలం ఆటంకం నివారించడానికి ఒక కొత్త మంచి మార్గం కల్పించినట్టు తెలుస్తున్నది.

ఈ తీర్పు ప్రకారం ఎన్నికల పిటిషన్ కేసులో ఏ ఓటరైన ఆ నియోజకవర్గం ఎన్నిక జరగకుండా ఎంతకాలం ఆటంకం నివారించడానికి ఒక కొత్త మంచి మార్గం కల్పించినట్టు తెలుస్తున్నది.

ఈ తీర్పు ప్రకారం ఎన్నికల పిటిషన్ కేసులో ఏ ఓటరైన ఆ నియోజకవర్గం ఎన్నిక జరగకుండా ఎంతకాలం ఆటంకం నివారించడానికి ఒక కొత్త మంచి మార్గం కల్పించినట్టు తెలుస్తున్నది.

ఉత్తర వియత్నాం సరిహద్దు ప్రదేశంలో భీషణ పోరాటం

హానోయ్ సైనికులపై విమాన దాడులు

సైగాన్, సెప్టెంబర్ 21—ఉత్తర వియత్నాం సరిహద్దు ప్రదేశంలో మొన్న అమెరికా మెరైన్స్‌కు ఉత్తరవియత్నాం సైనికులకు మధ్య భీకరపోరాటం జరిగినట్టు అమెరికా సైనిక ప్రతినిధి నిన్న ఇక్కడ చెప్పారు.

ఉత్తర వియత్నాం సరిహద్దుకు దక్షిణంగా అయిదు మైళ్ళ దూరంలో వున్న గ్రామంలో ఈ పోరాటం జరిగింది అరు మైళ్ళ వెడల్పుగల ఈ మండలంలో మొన్న రాత్రి రెండు లక్ష్యాలపై అమెరికా బాంబర్ విమానాలు బాంబులు వేశాయి.

వియత్నాంగ్ అయారాలు కలవని అనుమానిస్తున్న ప్రాంతాలపై అమెరికన్ విమానాలు దాడిచేశాయి.

విప్లవికమండలం లోపల అమెరికన్ విమానాలు సగటున రోజుకొకటి చొప్పున దాడిచేస్తున్నట్టు అమెరికా ప్రతినిధి చెప్పారు.

ఉత్తర వియత్నాంలో ఒకే పట్టణంపై నూరు విమానాల కూల్చివేత

ఉత్తర విజయాలలో నిన్న పట్టణం మొత్తం నూరు అమెరికన్ విమానాలను కూల్చివేసినట్టు ఉత్తర వియత్నాం వార్తా సంస్థ నిన్న తెలియజేసింది.

అఖండ విజయం సాధించినందుకు నిన్న ప్రజలను అభినందిస్తూ హోచిమిన్ సందేశం ఉత్తర వియత్నాం వార్తా సంస్థ ప్రచురించింది.

వాద్రాసులో హిందీ వ్యతిరేక ఉద్యమం

డి. ఎం. కె. సన్నాహాలపై ముఖ్యమంత్రి విమర్శ

కోయంబతూరు, సెప్టెంబర్ 21—వచ్చే రిపబ్లిక్ దినోత్సవంనాడు తిరిగి రాష్ట్రంలో హిందీ వ్యతిరేక ఆందోళనను ప్రారంభించాలని డి.ఎం.కె. సన్నాహాలు చేస్తున్నట్టు మద్రాసుముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం నేడు పెల్లడించారు.

ప్రభుత్వానికి ఈ విషయంలో అధికార పూర్వకమైన సమాచారం అందినదని ఆయన అన్నారు.

రాజకీయ ప్రయోజనం సాధనకు విద్యార్థులను వినియోగించుకొనడానికి డి.ఎం.కె. చేస్తున్న ప్రయత్నాలను ఆయన నిరసించారు. వచ్చే ఎన్నికలలో విద్యార్థులకు డి.ఎం.కె. కొన్ని సీట్లు యివ్వే ఏర్పాటు కూడా చేసుకొన్నదని ఆయన అన్నారు.

డి.ఎం.కె. ఆందోళనను కఠినంగా అణచివేయగలమని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

జనరల్ కుమారమంగళం గౌరవార్థం మాస్కోలోని భారత రాయబారి శ్రీ కేవల్ సింగ్ మొన్న విందు చేశారు.

ఈ విందుకు మార్షల్ యుకోవ్, మార్షల్ రోట్మిస్ట్రోవ్, మార్షల్ పోకాల్ వస్కి ప్రభృతులు హాజరైనారు.

నిషేధిత ఆయుధాలు

పార్టీ విదేశాంగ మంత్రి డీన్ రస్క్ ప్రభృతులు వున్నారు.

అసెంబ్లీ 93 అంశాల అజెండాను చర్చించవలసివుంది.

రాజకీయ సంఘం అధ్యక్షుడుగా ఈక్వెడార్ ప్రతినిధి ఎన్నిక

జనరల్ అసెంబ్లీ రాజకీయ సంఘం అధ్యక్షునిగా ఈక్వెడార్ శాశ్వత ప్రతినిధి డాక్టర్ లియోపోల్డో బెర్టెస్ ఎన్నికైనారు.

ప్రత్యేక రాజకీయ సంఘం అధ్యక్షుడుగా పోలెండు ప్రతినిధి సూక్స్ జాకోబ్‌సన్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ఆర్థిక సంఘం అధ్యక్షుడుగా బోర్డాన్ ప్రతినిధి మెక్సికో ఎన్నికైనారు.

సాంఘిక కమిటీ అధ్యక్షురాలుగా మెక్సికో విదేశాంగ మంత్రి జీ శ్రీమతి హెలియా దస్టాలీ ఎన్నికైనారు.

నియోజకవర్గాల పునర్విభజన సమస్య

సుప్రీం కోర్టు తీర్పు

న్యూఢిల్లీ సెప్టెంబరు 21— నియోజకవర్గాల పునర్విభజనపై దిలిమిటేషన్ కమిషన్ నిర్ణయం తుది నిర్ణయంగా పరిగణించబడాలని సుప్రీం కోర్టు నిన్న ఒక తీర్పులో స్పష్టపరచినది.

ఈవిధంగా పరిగణించకపోయినట్లయితే ఏ ఓటరైన ఆ నియోజకవర్గం ఎన్నిక జరగకుండా ఎంతకాలం ఆటంకం నివారించడానికి ఒక కొత్త మంచి మార్గం కల్పించినట్టు తెలుస్తున్నది.

ఈ తీర్పు ప్రకారం ఎన్నికల పిటిషన్ కేసులో ఏ ఓటరైన ఆ నియోజకవర్గం ఎన్నిక జరగకుండా ఎంతకాలం ఆటంకం నివారించడానికి ఒక కొత్త మంచి మార్గం కల్పించినట్టు తెలుస్తున్నది.

సబర్మతి నియోజకవర్గం నుంచి పోటీచేయడం

కేంద్ర హోం మంత్రి శ్రీ నందా వివరణ

అహమ్మదాబాద్, సెప్టెంబరు 21—కేంద్ర హోం మంత్రి శ్రీ జి. ఎల్. నందా నిన్న తమ సబర్మతి నియోజకవర్గాన్ని సందర్శించారు.

వచ్చే ఎన్నికలలో తాను ఇదే నియోజకవర్గం నుంచి పోటీచేయడంలో పరస్పరంలేదని ఆయన కాంగ్రెసు కార్యకర్తల సభలో మాట్లాడుతూ అన్నారు.

15 సంవత్సరాలుగా తాను ఈ నియోజకవర్గం ప్రతినిధిగా వ్యవహరించానని, అయితే కేంద్ర హోం మంత్రిగా పనిభారం పెరగడంవలన ఇప్పటివలే ఎక్కువకాలం గడపవలసి వస్తోందని అన్నారు. అందువల్ల ఈవర్యాయం మరొక నియోజకవర్గంనుంచి పోటీ చేయబోవడం లేదని అన్నారు.

దేశం నేడు అనేక ప్రమాదాలను ఎదుర్కొంటున్నదని, అందువల్ల దూరంగా వున్న తన నియోజకవర్గంలో ఎన్నిక సమయం ఎక్కువకాలం తాను వినియోగించలేని స్థితిలో వున్నానని అన్నారు.

ఈ కారణంచేత తాను వచ్చే ఎన్నికలలో ఇదే నియోజకవర్గం నుంచి పోటీ చేయలేని స్థితిలో వున్నానని ఆయన వివరించారు.

కొత్తగా ఎనిమిది లైట్‌హౌసులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21— ఇండియా తీరప్రాంతాలలో కొత్తగా ఎనిమిది లైట్ హౌసులను నెలకొల్పాలని కేంద్ర లైట్ హౌసు సలహాసంఘం నిర్ణయించింది.

ఇందుకు 1.53 కోట్ల రూపాయల వ్యయం కాగలదు.

లక్కడీవ్, మినికోయ్, అమినిదీవ్, కిల్తాన్, సుహెమిషర్‌లలో కొత్త లైట్ హౌసులు ఏర్పాటుచేయడంవలన దక్షిణ భారతదేశ తీరప్రాంతాల నుంచి ఆఫ్రికాకు వెళ్ళే నౌకలకు అధిక వెలుపాయం కలుగగలదు.

నాల్గవ ప్రణాళిక

18 వేల కోట్లకు తగ్గించాలని వాణిజ్య సమాఖ్య సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21—నాల్గవ ప్రణాళికను 18 000 కోట్లకు తగ్గించాలని భారతీయ వాణిజ్య మండలుల సమాఖ్య తరిగి సూచించినది.

దేశీయ వనరుల దృష్ట్యా ఈ చర్య అవసరమని సమ

సహకార బ్యాంకి ఉద్యోగుల మిషం

కాకినాడలో ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, సెప్టెంబరు 21— స్థానిక కోవరేటివ్ సెంట్రల్ బ్యాంకి ఉద్యోగుల సంఘానికి 17 వ శాఖీయ ఆంధ్రప్రదేశ్ బ్యాంకి ఉద్యోగుల ఫెడరేషన్ ప్రథమ కార్యదర్శి శ్రీ ఎ. సుందరరావు ప్రారంభోత్సవం చేస్తూ, ఆంధ్రలోని 25 బ్యాంకుల ప్రెసిడెంట్లు సమావేశమై అతిత్వరలోనే ఉద్యోగులకు న్యాయంచేకూర్చవలసినదిగా కోరారు తూర్పుగా తాత్కాలిక సమాయం కాంక్షన్ చేయవలెనని సూచించారు. తాత్కాలిక సమాయం అందచేసిన కొన్ని బ్యాంకుల పాలకవర్గానికి ఆయన తమ కృతజ్ఞతలు వ్యక్తపరిచారు.

సమావేశానికి కాకినాడ కోవరేటివ్ సెంట్రల్ బ్యాంకి కోశాధికారి శ్రీ కావల శ్రీరామమూర్తి అధ్యక్షత వహిస్తూ, బ్యాంకి అభివృద్ధిమీదనే ఉద్యోగుల అభివృద్ధి ఆధారపడి వుంటుందని, ఉద్యోగులు తమ కోరికలకోసం బాధ్యతలను వదలరు గుర్తించవలెనని, రాష్ట్రం మొత్తంపై ఉద్యోగుల సమస్యలతోపాటు స్థానిక సమస్యలను కూడా అవగాహనం చేసికొనవలెనని అభిలషించారు.

కాకినాడ కోవరేటివ్ సెంట్రల్ బ్యాంకి రైతుల్లో శ్రీ నిత్తగంటి కోనేటిరావు ప్రసంగిస్తూ కోవరేటివ్ ఉద్యమం అభివృద్ధి సిబ్బంది సహకారంపై ఆధారపడి వున్నదని, ఉద్యోగుల పేరిట ప్రజలు గుర్తించే విధంగా వ్యవహరించవలెనని హెచ్చరించారు.

ప్రారంభంలో శ్రీ ఎస్. వీరభద్రరావు స్వాగతవచనం సమర్పించారు. శ్రీ పి. ఎ. రామారావు సందేశాలను చదివారు. శ్రీ ఎం. ఆర్. కె. శర్మ వందన సమర్పణంచేశారు. బ్యాంకి కార్యదర్శి శ్రీ ఎస్. సత్యయ్య కార్యక్రమ స్వాగతం చెప్పారు.

ఈ సందర్భంగా సంఘానికి ఎన్నికయినవారు: అధ్యక్షులు: శ్రీ ఎస్. వీరభద్రరావు, ఉపాధ్యక్షులు: శ్రీ పి. ఎ. రామారావు, ప్రధాన కార్యదర్శి: శ్రీ ఆర్. వీరభద్రరావు, సంయుక్త కార్యదర్శి: శ్రీ కె. భాస్కరరావు, కోశాధికారి: శ్రీ ఎస్. రామారావు, రైతు రెప్రజెంటేటివ్: శ్రీ యుతులు పి. హెచ్. శాస్త్రిరావు, ఎస్. అప్పారావు, టి. వరదరాజులు, కె. రామచంద్రరావు, పి. కామేశ్వర, డి. సూర్యనారాయణ.

"బుంతు సంహిత"

చిత్తూరులో గ్రంథావిష్కరణ

చిత్తూరు, సెప్టెంబరు 21— జిల్లా స్వాధ్యాయవాది శ్రీ కత్తుల రామయ్య నేతృత్వంలో ఇటీవల ఆంధ్రజనసాహిత్య పరిషత్తు ఆధ్వర్యంలో బహుమతి అందుకొన్న "బుంతు సంహిత" గ్రంథావిష్కరణ సభకు సభాధ్యక్షత్వం కళాశాల ఆంధ్రశాస్త్రాధ్యక్షులు శ్రీ పి. వి. ఎన్. నరసింహారావు అధ్యక్షత వహిస్తూ, యువకవి, సాహిత్య పరిశోధకులు శ్రీ పేడవరం వేంకటనారాయణ కర్మ రచించిన "బుంతు సంహిత" ఆంధ్ర సాహిత్యంలో ప్రత్యేకమైన నాంది భాగగలదని, బుంతును గురించి ఇతర విమర్శక గ్రంథం తెలుగు భాషలో రాలేదని అభిప్రాయపడినారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీ పి. పురుషోత్తం వచ్చినవారిని స్వాగతం పలికారు. శ్రీ జి. రాంరాం ప్రార్థన చేశారు. జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ అధ్యక్షులు శ్రీ తుమ్మూరు చెంచుకృష్ణారెడ్డి గ్రంథాన్ని ఆవిష్కరించి కవిని సత్కరించారు.

చిత్తూరు సంస్కృత భాషా ప్రచారిణీ సభ ప్రధాన మంత్రి శ్రీ టి. కె. తిరుపెంగటాచార్యులు ఉపన్యసిస్తూ, "బుంతు సంహిత" సమగ్రమైన బృహద్గ్రంథ మన్నారు. ప్రత్యేకించి ఆంధ్రోపన్యాసకులు శ్రీ గాదేపల్లి శుక్రేశ్వరరావు వ్రాసిన పీఠికా ప్రత్యేకతను వివరించి, మానవ మనస్తత్వాన్ని బుంతులలో సమన్వయించి ఇలా గ్రంథంగా చిత్రీకరించడం గొప్ప విషయమని, ప్రకృతి వర్ణనం, దానిలోని ఉత్తమత్వాన్ని వివరించి చెప్పడం, విశ్వశ్రేయాన్ని లక్ష్యంగావుంచుకోవడం, శాస్త్రాన్ని శుభాంతం చేయడం మన సంప్రదాయమని అన్నారు.

శ్రీ పి. వేణు ఉపన్యసిస్తూ, కావ్యలక్షణం కలిగిన గ్రంథం "బుంతు సంహిత" అని, విస్తృతమైన పాండిత్య ప్రకర్ష పద్యాలలోనే తూగు ప్రాచీన కవులను తలపుకు తెస్తున్నదని అన్నారు. శ్రీ వరదాచార్యులు గోపాలచంద్ గ్రంథంపై చెప్పిన పద్య అభిప్రాయాలను చదివారు. కావ్యకర్త తమ పద్యాలను ఆంధ్ర సాహిత్య అకాడమీవారికి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ జయప్పరెడ్డి వందనసమర్పణం చేశారు.

వరదలచే పాడైపోయిన పోస్టల్, టెలిఫోన్ సౌకర్యాల పునరుద్ధరణ

భద్రాచలం, సెప్టెంబరు 21— గోదావరి వరదల వల్ల దెబ్బతిన్న పోస్టల్, టెలిఫోన్ సౌకర్యాలను వెంటనే యథావిధిగా నెలకొల్పి సందర్శన పోస్టల్, టెలిఫోన్ అధికారులను ఆంధ్ర ప్రాంతం పోస్టు మాస్టర్ జనరల్ శ్రీ ఎ. స్వామినాథన్ అభినందించారు.

భద్రాచలం, రూపవరం మొదలైన చోట్ల పోస్టాఫీసులు, టెలిఫోన్ లైనులు వరద నీటిలో కొట్టుకొని పోయాయి. వరదలు తగ్గుముఖం పట్టగానే సబ్ డివిజనల్ అధికారి శ్రీ ప్రభుదాస్, అయన సహోదరులు రాత్రింబవళ్ళు పనిచేసి తాత్కాలికంగా పోస్టల్ సంబంధాలను కలుగచేశారు.

రజకవృత్తికి గ్రామాలలో చెరువులు

కృష్ణాజిల్లా కలెక్టరు ఉత్తర్వు

విజయవాడ, సెప్టెంబరు 21 — గ్రామసీమలలోని రజకులు దుస్తులను ఉతుకుకొనేందుకై ప్రతి వంద్రాయతీకాను గల చెరువులలో ఒకదానిని వారికి ప్రత్యేకించడానికి వత్తర తరగణి తీసుకొనవలసినదిగా పంచాయతీ కార్యనిర్వహణాధికారులకు ఆదేశిస్తూ కృష్ణాజిల్లా కలెక్టరు తరపున శ్రీ పి. సుబ్రహ్మణ్యం ఉత్తర్వు చేశారు.

కృష్ణాజిల్లా రజకుల సేవా సంఘం అధ్యక్షులు శ్రీ రొయ్యూరు వెంకయ్య ప్రజారోగ్యంరక్షణార్థం రజకవృత్తికి తగు సౌకర్యాలు కల్పించవలసినదిగా చేసిన అభ్యర్థన మేరకు ఈ ఉత్తర్వు చేశారు.

శ్రీ వెంకయ్య నేడొక ప్రకటనచేస్తూ, రజకుల సేవా సంఘంవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

గుడివాడలో శ్రీ ఆవుల సంస్మరణ సభ

గుడివాడ, సెప్టెంబరు 21— ఇక్కడి శ్రీ అద్దుమిల్లి గోపాలకృష్ణయ్య పాఠశాలలో 13 వ శేదీన ఎ. ఎస్. ఆర్. కళాశాల ఆంగ్లోపన్యాసకులు శ్రీ గోపరాజు సాంబశివరావు అధ్యక్షతన శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి సంస్మరణసభ జరిగినది.

సాహిత్య అకాడమీ పత్రికా డాక్టరు ప్రవరవేని వెంకటేశ్వరరావు సభను ప్రారంభించారు. శ్రీయుతులు కాశాని నరసింహారావు, బి.వి. నరసింహారావు, వి. శ్యాసుందరరావు, కోణుగోపాలరావు వ్రక్తులు శ్రీ ఎ.జి.కె. స్వస్తికి కోహారు అర్పించారు. "మహాహృదయ" శ్రీ మెచరాల చిరంజీవి స్వామి వందనసమర్పణం చేశారు, సంతాప తీర్మానం కాచించారు.

విజయవాడ

విజయవాడ, సెప్టెంబర్ 21— స్థానిక ప్రముఖులు శ్రీ ఎం. తిరుపతిరాయుడు ఇంటి వద్ద విన్న పాయంత్రం శ్రీ కన్నగంటుల వెంకటేశ్వరరావు అధ్యక్షతన శ్రీ ఎ.జి.కె. స్మారకార్థం సమావేశం జరిగినది. దివి తాలూకానుంచి సుమారు నాలుగువందల మంది ప్రతినిధులు హాజరయారు. సమావేశానికి శ్రీ కంతంనేని రామకృష్ణయ్య అధ్యక్షత వహించారు.

సమావేశంలో శ్రీ దోనేపూడి సీతారామయ్య అధ్యక్షులు, శ్రీ వలసాని సత్యనారాయణ, శ్రీ పసగా రాఘవయ్య ఉపాధ్యక్షులు, శ్రీయుతులు చంద్ర అంజయ్య, మండవ వెంకట బసవ కటుంబరావు, కంతంనేని భవానీశంకర్ ప్రసాద్, మండలి రామారావు, కోనూరు సోమేశ్వరరావు, సైకం సూర్యప్రసాద్ కార్యదర్శులు. శ్రీ నాదెళ్ళ నారాయణరావు కోశాధికారిగా అభ్యర్థన సంఘాన్ని ఏర్పరచారు.

కార్యక్రమాల నిర్వహణకై వివిధ ఉపసంఘాలను ఏర్పాటుచేసి, వర్ధంతి మహోత్సవం వైభవోపేతంగా జరపడానికి చురుకుగా సన్నాహాలను కొనసాగిస్తున్నారు.

సమావేశ సంఘం కార్యాలయం కార్యదర్శులుగా శ్రీ కంతంనేని వెంకటేశ్వరరావు, శ్రీ ఉడుగుంటి వెంకట సుబ్బారావు వ్యవహరిస్తున్నారు.

కాకినాడ, సెప్టెంబరు 21—తూర్పు గోదావరి జిల్లా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ మహాసభ 26వ శేదీ సాయంత్రం ఇక్కడి కనకేపేట బాపూజీ ఎస్. రజు. ఎస్. హాస్టలులో కాపల పత్యుత్తు శ్రీ గెడ్డం మహాలక్ష్మి అధ్యక్షత జరుగుతుంది.

విజయవాడలో తేలప్రోలు రాజా హైస్కూల్ భవనానికి కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు శంకుస్థాపన చేశారు

మంత్రి శ్రీ శివరామప్రసాద్ షష్ట్యబ్ది ఉత్సవం

వచ్చేనెలలో జరపడానికి ఆహ్వానసంఘం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, సెప్టెంబరు 21— రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి శ్రీ ఎస్. ఆర్. శివరామప్రసాద్ షష్ట్యబ్ది పూర్తిమహోత్సవం వచ్చే నెల చివరి వారంలో పల్లవల్లిలో పెద్దయెత్తున జరపడానికి కార్యక్రమం నిర్ణయించడానికై పల్లవల్లి హయ్యర్ సెకండరీ స్కూలులో మొన్న సమావేశం జరిగినది. దివి తాలూకానుంచి సుమారు నాలుగువందల మంది ప్రతినిధులు హాజరయారు. సమావేశానికి శ్రీ కంతంనేని రామకృష్ణయ్య అధ్యక్షత వహించారు.

సమావేశంలో శ్రీ దోనేపూడి సీతారామయ్య అధ్యక్షులు, శ్రీ వలసాని సత్యనారాయణ, శ్రీ పసగా రాఘవయ్య ఉపాధ్యక్షులు, శ్రీయుతులు చంద్ర అంజయ్య, మండవ వెంకట బసవ కటుంబరావు, కంతంనేని భవానీశంకర్ ప్రసాద్, మండలి రామారావు, కోనూరు సోమేశ్వరరావు, సైకం సూర్యప్రసాద్ కార్యదర్శులు. శ్రీ నాదెళ్ళ నారాయణరావు కోశాధికారిగా అభ్యర్థన సంఘాన్ని ఏర్పరచారు.

కార్యక్రమాల నిర్వహణకై వివిధ ఉపసంఘాలను ఏర్పాటుచేసి, వర్ధంతి మహోత్సవం వైభవోపేతంగా జరపడానికి చురుకుగా సన్నాహాలను కొనసాగిస్తున్నారు.

సమావేశ సంఘం కార్యాలయం కార్యదర్శులుగా శ్రీ కంతంనేని వెంకటేశ్వరరావు, శ్రీ ఉడుగుంటి వెంకట సుబ్బారావు వ్యవహరిస్తున్నారు.

"తీవ్రమైన అక్రమాలకు బాధ్యులైన ఆఫీసర్లపై కఠిన చర్యలు"

—మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 21—

"తీవ్రమైన అవకతవకలకు బాధ్యులైన" కొందరు అధికారులపై కఠిన చర్యలను తీసికొనగలమని ఆహారమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి తనను కలుసుకున్న ఐ. ఎన్. టి. యు సి ప్రతినిధి వర్గానికి హామీ విచ్చినట్టు తెలుస్తున్నది.

ఐ.ఎన్.టి.యు.సి. నాయకులతో కూడిన ప్రతినిధివర్గం మంత్రిని ఆయన గృహంలో కలుసుకొని ఒక మెమొరాండం సమర్పించారు.

ఆ మెమొరాండం కొన్ని అక్రమాలను గురించి తెలియజేస్తున్నది. ఐ.ఎన్.టి.యు.సి. అనుబంధ సంస్థగా వున్న ఆంధ్రప్రదేశ్ పెంపర్స్ అండ్ యూనియన్ హ్యాండ్లూమ్ వర్కర్స్ యూనియన్ కార్యకలాపాలను గురించి కూడా అది పేర్కొన్నది.

ఈ ప్రతినిధి వర్గానికి భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు రాష్ట్ర కార్యదర్శులు శ్రీ జి. వెంకటరెడ్డి నాయకత్వం వహించారు.

కంభంలో శ్రీ బహదూర్ వెంకటదాసు మృతి

గుంటూరు, సెప్టెంబరు 21— గుంటూరు జిల్లా బోయలిస్టు పార్టీ కార్యవర్గం సభ్యులుగా అనేక సంవత్సరాలు పనిచేసి జిల్లా ఇన్పెక్టరు ఉద్యోగానికి రాజీనామా చేసి ఆ తరువాత కంభంలో కాపీబోర్డు ఉద్యోగిగా పనిచేస్తున్న శ్రీ బహదూర్ వెంకటదాసు 18వ శేదీన అక్కడే హఠాత్తుగా మృతి చెందారు.

శ్రీ వెంకటదాసు కన్నవారిగూడా అయి కూడా ఆంధ్రరాష్ట్రోద్యమంలో పాల్గొని కారాగార శిక్ష అనుభవించారు. తన స్వస్థలమైన బ్రాహ్మణ ఆంధ్రరాష్ట్రంలోనే ఉండవలెనని అక్కడి బోయలను నాయకులు శ్రీ దాసన్ సాంబయ్యతో కలసి అనేకసార్లు సత్యాగ్రహం చేసి జైలుశిక్ష అనుభవించారు. గోవా సత్యాగ్రహంలో పాల్గొన్నారు. వీరికి భార్య, ఇద్దరు సోదరులు, చెల్లెలు, భార్య, ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుళ్ళు వున్నారు.

పట్టణ పార్టీ కార్యదర్శి కొంకలూరి అంకయ్య, జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ నంబూరి పద్మారావు, రాష్ట్ర సోషలిస్టు యువజన సంఘం కార్యదర్శి శ్రీ కర్లపాలెం సంతానం ప్రభృతులు సంతాపం తెలిపారు.

పాల్వంచలో శ్రీ కోరాడ, బృందం నృత్య ప్రదర్శనలు

కొత్తగూడెం, సెప్టెంబర్ 21— "నాట్యాచార్య" శ్రీ కోరాడ రామచంద్రరావు తమ బృందంతో ఇటీవల పాల్వంచలో నృత్య ప్రదర్శనలిచ్చారు. తర్వాత రిక్రియేషన్ క్లబ్బు ఆధ్వర్యాన ఈ ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. కుమారి కె. జి. విజయి, ఆర్. నాగమణి శ్రీయుతులు కోరాడ, లక్ష్మణరావు, ఎస్. వెంకటరమణ, మణికుమార్, వీరు మూర్ ప్రదర్శనలలో పాల్గొన్నారు.

క్లబ్బు తరపున శ్రీ కోరాడను, బృందాన్ని ఉచితరీతిన సత్కరించారు. సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ రాజరత్నం కళాకారులను అభినందించారు.

హోటళ్లకు సరకుల సరఫరాలో జాప్యం

తొలగింపుకు బందరులో విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, సెప్టెంబరు 21— స్థానిక కాపీ, టిఫిన్ హోటళ్ళ యజమానుల సంఘం వారు మొన్న తమ సమావేశంలో శ్రీ పి. వెంకన్న అధ్యక్షతన సమావేశమై ప్రతి హోటలుకు కావలసిన కంట్రోలు సరుకులు జాప్యంలేకుండా ప్రత్యేకం సరఫరా చేయవలెనని కోరుతూ తీర్మానించారు.

తమ సంఘం మూడవ వార్షికోత్సవం అధ్యక్షులు శ్రీ పి. వెంకన్న అధ్యక్షతన సమావేశమై ప్రతి హోటలుకు కావలసిన కంట్రోలు సరుకులు జాప్యంలేకుండా ప్రత్యేకం సరఫరా చేయవలెనని కోరుతూ తీర్మానించారు.

తమ సంఘం మూడవ వార్షికోత్సవం అధ్యక్షులు శ్రీ పి. వెంకన్న, ఉపాధ్యక్షులుగా శ్రీ హెచ్. కృష్ణారావు, ప్రధాన కార్యదర్శిగా, శ్రీ పి. కృష్ణ బదగ, కోశాధికారిగా శ్రీ ఎస్. ఆదోర్యరావు లను కొనసాగించి కొత్తగా కార్యనిర్వాహక వర్గం సభ్యులుగా ఎన్నుకొన్నారు.

కృష్ణాజిల్లా పరిషత్తు హైస్కూళ్ళలో విద్యాస్థాయి

బందరు, సెప్టెంబరు 21— కృష్ణాజిల్లా పరిషత్తు యాజమాన్యంలో నిర్వహిస్తున్న పురాతనమైన హైస్కూలు గత మార్చి హయ్యర్ సెకండరీ, మధ్యతరగతి స్కూళ్ళ పరీక్షలో 84 శాతం విద్యార్థులు కృతకృత్యులై సదరు "ఎం. ఆర్. అప్పారావు రోలింగ్ షీల్డు"ను గెలుచుకున్నారు. ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలో 94.2 శాతం కృతార్థులైన గొడవర్రు పరిషత్తు హైస్కూలుకు రోలింగ్ షీల్డును బహుమతిగా పొందినది. మైలవరం హైస్కూలు 79.5 శాతం సాధించి రోలింగ్ షీల్డును బహుమతిగా పొందినది.

బందరులో స్వర్ణకార సంఘం నాయకులకు సన్మానం

బందరు, సెప్టెంబరు 21— ఆంధ్రప్రదేశ్ స్వర్ణకారుడు శ్రీ వెలిచర్ల విశ్వనాథాచారి శ్రీ ఎం. రామయ్యర్మ ఢిల్లీ పార్లమెంటు సభ్యుడుగా ఎన్నికయినందు ఇటీవల జరిగిన ప్రదర్శన విజయోత్సవంగా నేటి 17 వ శేదీన ఇక్కడకు విచ్చిన సందర్భంగా పట్టణ స్వర్ణకారుల సంఘం వారికి సన్మానంచేసి పురవీధులలో వారిని ఊరేగించారు. సభకు శ్రీ సన్మాన చేసి గోపాలరావు అధ్యక్షత వహించారు.

పట్టణ స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ముక్కపూడి సూర్యశేషేశ్వరరావు, శ్రీయుతులు వెలిచర్ల విశ్వనాథాచారి, రామయ్యర్మ, ఎస్. వీరాచారి, ఎం. గోపాలాచారి, బోడపరపు రఘుపాదాచారి సన్మానించారు. శ్రీయుతులు ఆర్. కె. నూకరాజు, రామయ్యర్మ, ఎస్. ఎస్. శేఖర్, వీరాచారి ఉపన్యసించారు.

కైకలూరు తాలూకా ఆఫీషియల్ క్లబ్బు నూతన కార్యవర్గం ఎన్నిక

కైకలూరు, సెప్టెంబరు 21— కృష్ణాజిల్లా కైకలూరు తాలూకా ఆఫీషియల్ క్లబ్బు సర్వసభ్య సమావేశం 18 వ శేదీ సాయంత్రం ఇక్కడి మున్సిఫ్ మాజిస్ట్రేటు అధ్యక్షతన జరిగినది. నూతన సంవత్సరానికి తాము కొందరు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షులు: శ్రీ కె. ఎస్. పాయగ్రీడమూర్తి, ఉపాధ్యక్షులు: శ్రీ వి. రామావధానం, శ్రీ పి. కృష్ణంరాజు, కార్యదర్శి: శ్రీ ఎస్. శేషయ్య, ఉపకార్యదర్శి: శ్రీ ఎం. ఎస్. కృష్ణ, కోశాధికారి: శ్రీ ఎ. చంద్రధరరావు.

కెప్టెన్ రఘునందన్ శౌర్యప్రతాపాలు

ఆదిలాబాద్ సంస్మరణ సభలో రణవీరునికి ప్రముఖుల శ్రద్ధాంజలి

ఆదిలాబాద్, సెప్టెంబర్ 21—

ఇక్కడ నిన్నటి శనివారంనాడు భక్తి ప్రపత్తులతో జరిగిన ఉత్సవంలో సివిల్ సప్లయిల మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి "కెప్టెన్ రఘునందన్ రోడ్డు"కు ప్రారంభోత్సవం చేశారు.

కెప్టెన్ రఘునందన్ రణవీరుడు. ఆయన ఇండో-పాకిస్తాన్ యుద్ధంలో దేశరక్షణకు ఆత్మార్పణ కావించాడు.

కెప్టెన్ రఘునందన్ ప్రదర్శించిన వైర్యసాహసాలు యువకులకు ఆదర్శప్రాయమైనవని మంత్రి కొనియాడారు.

కలెక్టర్ శ్రీ పి. బి. రావు తన ఆధ్యక్షోపన్యాసంలో కెప్టెన్ రఘునందన్ తన స్వప్రాంతమైన కరీంనగర్ జిల్లాకే కాక మొత్తం దేశానికే గర్వకారణమన్నారు. సమరయోధులు కటుంబానికి తోడ్పడడానికి రాష్ట్ర ప్రభుత్వం సకల చర్యలు గైకొంటున్నదని ఆయన అన్నారు.

కెప్టెన్ రఘునందన్ తండ్రి శ్రీ కుమరగిరిరావుకు మునిసిపల్ చైర్మన్ పదవీకాలం పదవీకాలం సమర్పించారు. ఎం. ఎల్. మిశ్రా సందేశాలను చదివి వినిపించారు.

శ్రీ రామగోపాలరెడ్డి (ఎం. ఎల్. సీ) శ్రీ వై. హనుమంతరావు, జిల్లా పరిషత్ అధ్యక్షులు, శ్రీ చలపతిరావు, ఎస్. ఆర్. ఎస్. గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజి ప్రిన్సిపాల్, శ్రీ ఆనందరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, శ్రీ పి. హెచ్. వెంకట రామారావు, శ్రీ పి. హెచ్. రాజేశ్వరరావు, యుద్ధవీరుని గుణగణాలను కొనియాడారు.

బోణాలలో

కరీంనగరం, సెప్టెంబరు 21— కీర్తిశేషులు కెప్టెన్ విజయ రఘునందన్ జన్మస్థానమైన పెద్దపల్లి తాలూకాకు చెందిన బోణాలలో 17వ శేదీ ఆయన తొలి వర్ధంతి కార్యక్రమం విజయవంతంగా పంచాయతీ అధ్యక్షులు శ్రీ వై. హనుమంతరావు కెప్టెన్ విజయరఘునందన్ చిత్రపటాన్ని ఆవిష్కరించారు. పెద్దపల్లి ఉపతహశీల్దారు శ్రీ సంగెపు వేణుగోపాలరావు అధ్యక్షత వహించారు.

పంచాయతీ కార్యాలయం వద్ద పెద్దపల్లి తాలూకా తహశీల్దారు శ్రీ సంగెపు రావు అధ్యక్షతన జరిగిన సభలో కాసనపల్లి సర్పంచు శ్రీ జె. సదానందరావు, శ్రీ వై. హనుమంతరావు, శ్రీ కె. భూమయ్య, జిల్లాలోకల్ బైలాకి అథారిటీ చైర్మన్ శ్రీ పి. వెంకటరామారావు ఉపన్యసిస్తూ కెప్టెన్ విజయరఘునందన్ చేత సంతకాలకై ధైర్యసాహసాలను ప్రదర్శించి వీరస్వర్గ మైనందుకు వీరయోధుడని అభివర్ణించారు.

కెప్టెన్ తండ్రి కుమారగిరిరావును సన్మానించారు. శ్రీ పి. హెచ్. రాజేశ్వరరావు తమ సందేశాలను చెప్పారు. జిల్లా పౌరసంబంధాల శాఖ దర్శకులు కెప్టెన్ విజయరఘునందన్‌ను గురించిన బుర్రకథను చెప్పారు.

కరీంనగరం

ఆదివారం సాయంత్రం కరీంనగరం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో కెప్టెన్ విజయరఘునందన్ వర్ధంతి సమావేశం జరిగినది. శ్రీ పి. వెంకట రామారావు విజయరఘునందన్ జీవిత చరిత్రను వివరించారు.

వరంగల్లులో పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రం ఏర్పాటు

ఉస్మానియా వైస్-ఛాన్సలర్ చేత త్వరలో స్థల పరిశీలన

వరంగల్లు, సెప్టెంబర్ 21— ఉస్మానియా యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ డి. ఎస్. రెడ్డి అక్టోబర్ మొదటి వారంలో వరంగల్లు సందర్శించి, అక్కడ పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రాన్ని స్థాపించడానికి సూచితమైన స్థలాన్ని పరిశీలిస్తారు.

డాక్టర్ రెడ్డి ఈ విషయాన్ని తెల్పుతూ జిల్లాకలెక్టర్‌కు ఒక లేఖ వ్రాశారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇటీవల అసెంబ్లీలో మాట్లాడుతూ, వచ్చే విద్యా సంవత్సరంనుంచి వరంగల్లు, గుంటూరు, అనంతపురంలలో పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రాలను స్థాపించవలసినట్టు తెలియజేశారు.

విజయవాడలో గృహ యజమానుల సంఘం స్థాపన

విజయవాడ, సెప్టెంబరు 21— ఈ నెల 18 వ శేదీన ఇక్కడి సూర్యారావుపేట, దుర్గాఅగ్రహారం గృహ యజమానుల సంఘం శ్రీ తుందేరు సత్యనారాయణ అధ్యక్షతన సమావేశమై ఈ కింది వారితో కూడిన కార్యనిర్వాహకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షులు: డాక్టరు కంతంపాటి సుబ్బరత్నరావు, ఉపాధ్యక్షులు: శ్రీ అప్పల చంద్రయ్య, కార్యదర్శి: శ్రీ ఇప్పాల సత్యనారాయణ. సహాయ కార్యదర్శి: శ్రీ పాలకుంటి చంద్రయ్య అల్పస్వామి, ప్రధాన కార్యదర్శి: డాక్టర్ కె. వి. ఎస్. అప్పారావు, సహకార్యదర్శి: శ్రీ పి. పూర్ణచంద్రరావు, కోశాధికారి: శ్రీ వేమూరి రామమూర్తి, సభ్యులు: శ్రీయుతులు తలపనేని లక్ష్మీనారాయణ, మల్లెల శ్రీరామమూర్తి, పాతూరి ఆకయ్య, పోలిశెట్టి కృష్ణమూర్తి, అన్నాప్రగడ లక్ష్మీనారాయణ, పింగళి కృష్ణమూర్తి, అంబటి పూడి గోపాల కృష్ణమూర్తి, శ్రీ టి. ఆర్. సేతురాయ్యర్.

టాక్స్ రేట్ పెంచకూడదని పురపాలక సంఘం వారిని కోరుతూ ఈ సంఘం వారు తీర్మానించారు. పట్టణంలోని రోడ్లు దొడ్డగుమ్మ, వాగుకమ్మకు పెద్దవి పరిశీలించి తగు సూచనలేవని, వారిని ఆరు నెలల కొకసారి ఒక వార్డునుంచి మరొక వార్డుకు మార్చుతూవుండి కోరుతూ, వారు పక్షపాతం చూపిస్తున్నారే లేదని వారిని కొకసారి ఆయా వీధులలోని ప్రముఖుల వద్దనుంచి సంతకాలు చేయించి తెప్పించుకొనవలసినదిగా సూచిస్తూ వీరు తీర్మానించారు.

చేర్యాల వర్తక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

చేర్యాల, సెప్టెంబర్ 21— జనగామ తాలూకా చేర్యాల వర్తక సంఘం 18 వ వార్షికమహాసభ ఇటీవల స్థానిక కచేరీలయంలో జరిగినది. శ్రీ కేసాల రాములు అధ్యక్షత వహించారు. శ్రీ టి. టి. యాదగిరిరావు సభను ప్రారంభించారు. శ్రీయుతులు ఇప్పకాయల సత్యనారాయణ, పోలోజు సాయన్నదారి, కప్పల లింగయ్య ప్రసంగించారు.

తమ కీర్తి నూతన కార్యనిర్వాహకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు: అధ్యక్షులు: శ్రీ కేసాల రాములు, ఉపాధ్యక్షులు: శ్రీ ఇప్పల చంద్రయ్య, కార్యదర్శి: శ్రీ ఇప్పాల సత్యనారాయణ. సహాయ కార్యదర్శి: శ్రీ పాలకుంటి చంద్రయ్య కోశాధికారి: శ్రీ వగుల్ల నారాయణ. సభ్యులు: శ్రీయుతులు తంగవల్లి నాగయ్య, కేసాల రాజమ్మ, కందుకూరి భద్రయ్య, కేసాల నారాయణ, పసనూరి లక్ష్మీనారాయణ, పూసాల నారాయణ, పసుపోలు రాములు, శ్రీ ఇప్పల లింగయ్య.

పల్లెలు : బస్తీలు

తాడేపల్లిగూడెం : రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇక్కడికు వచ్చిన సందర్భంలో మొన్న కావనమంత్రి సభ్యులు, ఆంధ్రప్రదేశ్ సంగీత, నాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ పసలపూర్యచంద్రరావు విందు ఏర్పరిచారు. విందు పిదప ఏలూరు బారిలు సంగీత, నృత్యప్రదర్శన లిచ్చారు.

భీమవరం : స్థానిక లయన్స్ క్లబ్బు వారు నిర్వహిస్తున్న ఉచిత వైద్యశిబిరాన్ని వార్షికోత్సవం 19వ శేదీ సాయంత్రం శ్రీ జోళ్ళుల అచ్యుతరామయ్య అధ్యక్షతన జరిగినది. ప్రారంభంలో కార్యదర్శి శ్రీ శేషావతారం వార్షిక వివేదికను సమర్పిస్తూ వైద్యశిబిరాన్ని ఆవరణమైన గదులు ఉచితంగా ఇచ్చిన శ్రీ జాపూడి సూర్యనారాయణ మూర్తిని అభినందించారు. డాక్టర్ ఏ. పద్మవతిగారు ఉపన్యసించారు.

రాష్ట్ర ముస్లిం సదస్సు

గుంటూరులో జరుపనిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పొన్నూరు, సెప్టెంబరు 21— ఈ నెల 18వ శేదీ సాయంత్రం ఆంధ్రప్రదేశ్ ముస్లిం కన్వెన్షన్ ఆహ్వాన సంఘం కార్యదర్శి జనాబ్ మహమ్మద్ మస్తాన్ సాహెబ్ అధ్యక్షతన జరిగినది. ఆహ్వాన సంఘం కార్యదర్శి జనాబ్ మహమ్మద్ బాషా సంఘం ఆశయాలను వివరించారు.

ఆంధ్రప్రదేశ్ ముస్లిం కన్వెన్షన్‌ను గుంటూరులో వచ్చే నెలలో జరుపవలెనని తీర్మానించారు. కేంద్ర మంత్రులు శ్రీ పక్రుద్దీన్ అలీఅహ్మద్, ఎ. ఐ. సి. సి. కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ, ఇతర ప్రముఖులను ఆహ్వానించవలసినదిగా నిర్ణయించారు.

జనాబ్ షేక్ మొహిద్దీన్ సాహెబ్ వందన సమర్పణంతో సమావేశం ముగిసినది.

వివాహమహోత్సవాలు

తెనాలి, సెప్టెంబరు 21— బ్రాహ్మణ కోదూరుకు చెందిన ప్రముఖులు శ్రీ రాయపాటి వీరయ్య ప్రథమ పుత్రుడు డాక్టరు అప్పన్న (అమెరికాలోని నార్త్‌లాండ్ కాలేజి ప్రొఫెసరు), చేబ్రోలుకు చెందిన శ్రీమార్కండేయ లక్ష్మీనారాయణప్రసాద్ ప్రథమ పుత్రిక సౌభాగ్యవతి సుగుణకు 18 వ శేదీన కన్యాదాత స్వగృహమందు వివాహమహోత్సవాలు వైభవోపేతంగా జరిగినవ

శిక్షణపొందే ఉపాధ్యాయులకు పూర్తిజీతం సౌకర్యం

—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరువు

శిక్షణ పొందే ఉపాధ్యాయులందరికి జీతాన్ని చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరువు జారీ చేసి

హైదరాబాద్, సెప్టెంబర్ 21— శిక్షణ కాలంలో పూర్తి

గుంటూరులో హర్తాళ్ కొనసాగింపు

పరిస్థితిని చక్కదిద్దడానికి ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబర్ 21—పట్టణంలో మొన్న జరిగిన అల్లర్లులకు నిరసనగా నేడు కూడా వర్తకులు పూర్తి హర్తాళ్ చేశారు.

గత రెండు రోజులుగా దుకాణాలను తెరవకపోవడంతో చుట్టుప్రక్కల పల్లెల నుంచి దినపత్రికలు కొనుక్కు వెళ్ళడానికి వచ్చే ప్రజలతోపాటు, పట్టణంలోని సామాన్యులు, పేదలు, విన్నవిన్న హోటెల్వారు పెక్కు ఇబ్బందులకు గురవుతున్నారు.

శ్రీయుతులు మద్ది సుదర్శనం, జూపూడి యజ్ఞనారాయణ, లక్కరాజు సూర్యనారాయణశర్మ ప్రభృతులు నేటి మధ్యాహ్నం జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నంను కలుసుకొని స్పెషల్ సి.ఐ.డి. శాఖవారు దరల పట్టికలు లేవనే నెపంతో కేసులు పెట్టడం, అక్రమంగా అరెస్టులు చేయడం జరిగినదని వివరించారు. ఈ నెల ఎనిమిదవ తేదీన తాత కంపెనీవారు ప్రచురించిన ధరపటాలు ఇస్తే ప్రజాశాంతి పట్టుబడ మొదలైన వారిని వదలడం అమ్ముతున్నట్టు వీరు కలెక్టరుకు స్పష్టం చేశారు.

వర్తక ప్రతినిధుల విజ్ఞప్తిని కలెక్టరు సావధానంగా విని, ఈ నెల 27 వ తేదీన సివిల్ సప్లయిస్ కమిషనరు శ్రీ జె. వి. ఎల్. స్వీన్ గుంటూరు వస్తున్నారని, వారితో పరస్పరం సంప్రతింపులు జరిపి సమస్యలను పరిష్కరించుకొనవచ్చునని సూచించారు. ఈ లోపుగా పోలీసు అధికారులతో మాట్లాడి వర్తకులకు అన్యాయం జరగకుండా చూడగలమని శ్రీ వెంకటరత్నం హామీనిచ్చారు. దుకాణాలు తెరిచి వెంటనే తెరవేసుకోవలసి నదిగా అయన విజ్ఞప్తిచేశారు.

రేపటి కార్యక్రమం గురించి నిర్ణయాలు తీసుకోవడానికై వర్తక ప్రతినిధులు నేటి సాయంత్రం మరల సమావేశం కానున్నారు.

ముఖ్యమంత్రి హామీ

ఇదిలా వుండగా శ్రీ మద్ది సుదర్శనం నేటి ఉదయం ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డితో ఫోన్‌చేసి, పట్టణ పరిస్థితులను వివరించారు. శాంతిభద్రతలు కాపాడేటట్లు చక్కదిద్దవలసినదిగా కోరారు. ఈ విషయం ఐ. జి. తో సంప్రతించి, తక్షణ పరిష్కారానికి యత్నించగలమని, ఈ విషయం కలెక్టరుకు కూడా తెలియచేసి తగు చర్యలు గైకొనగలమని ముఖ్యమంత్రి హామీనిచ్చారు.

ఈ నిర్ణయం విద్యాశాఖ డైరెక్టరుచే నియుక్తులైనవారేకాక ప్రత్యక్షపద్ధతిపై ఎన్నుకొనబడి, ట్రెయినింగ్ కాలేజీల ప్రిన్సిపాల్స్ అనుమతితో శిక్షణపొందే ఉపాధ్యాయులకు కూడా వర్తిస్తుంది.

శిక్షణ కాలం విధి నిర్వహణ కాలంగా పరిగణనను పొందుతుంది.

శిక్షణార్థం వెళ్ళిన ఉపాధ్యాయుల స్థానంలో నియమితులయ్యేవారికి జీతాలు చెల్లించడానికి కాగల ఖర్చును ప్రభుత్వం భరిస్తుంది.

శ్రీ ఆకాపు ముత్తారెడ్డి (ఎం. ఎల్. సి.) విన్నాక ప్రకటన చేస్తూ ప్రభుత్వ నిర్ణయాల పట్ల హర్షం వెలిబుచ్చారు.

ఈ సౌకర్యాలు శాశ్వతోపాధ్యాయులకే కాక కాంట్రాక్టుపోపాధ్యాయులకు కూడా అనువర్తిస్తాయి.

ధరపటాలు

విజయవాడ, సెప్టెంబర్ 21—

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో కొత్తవి	320.00
పాతవి	360.00
పాలకొల్లులో కొత్తవి	310.00
పాతవి	350.00
నరసాపురం పాతవి	320.00
కొత్తవి	300.00

బులియన్ మార్కెట్

నిండు 1 కిలోగ్రాము	344.0
,, 10 గ్రాములు	3.50

బియ్యం ధరలు

సంబర్లు (కిచిడి) 100 కిలోగ్రా	76.02
అమ్మకపు	63.45

ధాన్యం ధరలు

అమ్మకపు 75 కిలోగ్రా	29.20
సంబర్లు (కిచిడి)	31.20

అపరాలు

కందులు 100 కిలోగ్రా	75.00
మినుములు	114.00
పెసలు	100.00
శనగలు	140.00
కేడుకనగకాయ	139.10
కేడుకనగమూలి	432.03
కేడుకనగపప్పు	208.25

మచ్చాపు మార్కెట్

(ఓపెనింగ్)

మద్రాసు, సెప్టెంబర్ 21—

కడలనగమూలి	385.01
ఆముదంమూలి	350.00
కేడుకనగపింది	44.00
కేడుకనగపప్పు	155.00

హైదరాబాద్

హైదరాబాద్, సెప్టెంబర్ 21—

శ్రీ కె.విజయప్రకాశ్‌రావు అండ్ కో వారి పద్ద నేటి ధరపటాలు తాత్కాలికంగా వున్నాయి. ఫోన్ నెం.43939).

(ధరలు 100 కె. జి. లకు)

మసూరు	120.00 128.00
కందులు	80.00 85.00
పెసరకందులు	75.00 78.00
పెసలు	98.00 102.00
మినుములు	108.00 112.00
శనగలు	150.00 165.00
నల్ల తువరలు	78.00 80.00
తెల్ల తువరలు	75.00 78.00
పల్లం	62.00 80.00
కెడుకలు	— 65.00
పుట్టి	450.00 600.00
వంతవండు	180.00 170.00
నువ్వులు (ఎర్రవి)	— 185.00
తెల్లగడ్డలు	34.00 46.00
ఆముదము	120.00 125.00
నువ్వులు (తెల్లవి)	— 250.00
వత్తిగింజలు	— 80.00
పెద్ద కందిపప్పు	— 110.00
చిన్న కందిపప్పు	— 110.00
పరికనగపప్పు	— 128.00
పసియాలు	— 250.00
ఇలాతికాయ (కొత్తది)	— 150.00
ఇలాతి పలుకులు (పెద్దవి)	250.00 260.0
ఇలాతి పలుకులు (చిన్నవి)	— 180.00
జీలకర్ర	— 135.00
మిరపపప్పు	— 148.00
గోధుమలు	— 145.00
ఎర్ర గోధుమలు	— 115.00
మక్కగోధుమలు	— 135.00
పెసరపప్పు	— 135.00

స్వర్గీయ శ్రీ బ్యాంతరాయ్ మెహతా కీర్తిని చిరస్థాయి కావించడానికి ఆయనపేరూ న్ని పాకిస్తానీయ కూల్చివేసిన చోట స్మారక చిహ్నాన్ని నెలకొల్పాలని గుజరాత్ ప్రభుత్వం నిశ్చయించినట్టు అహ్మదాబాద్ వార్త.



వరద నీటిలో మునిగిపోయిన శ్రీనగర్ లోయను విమానం నుంచి పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్

మన ఇంజనీరింగ్ వస్తువులకు బ్రిటన్‌లో మార్కెట్ అవకాశాలు

హైదరాబాద్ సభలో శ్రీ నాగేశ్వరరావు వివరణ

హైదరాబాద్, సెప్టెంబర్ 21—రాష్ట్రంలోని పెక్కు ఇంజనీరింగ్ పరిశ్రమికోత్పత్తులు ఇంగ్లాండులో మార్కెట్‌ను పొందే అవకాశాలు కలవని శ్రీ ఎన్. నాగేశ్వరరావు ఇక్కడ తెలియజేశారు.

లండన్ ఆఫీసులో ఇంజనీరింగ్ ఉత్పత్తుల ఎగుమతుల అభివృద్ధిమండలి విదేశ విభాగాధికారి శ్రీ నాగేశ్వరరావు ఇటీవల ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమాన్య సభ్యుల సమావేశంలో ప్రసంగించారు.

శ్రేష్ఠమైన వస్తువులను సకాలంలో సరఫరా చేసినట్లయితే ఇంగ్లాండులో గిరాకీ మరింత పెరగగలదని అయనతెలిపారు.

ఇండియాలో ఉత్పత్తి అయ్యే ఇంజనీరింగ్ సాధనాలు శ్రమ నివారకమైనవని బ్రిటన్‌లో శ్రమ అధిక వ్యయకరమైనందున అవి మిక్కిలి ఆదరణ పొందగలవని, పొంద్రీ పరిశ్రమలను స్థాపించి, వాతావరణాన్ని కలుషితం చేయడాన్ని బ్రిటన్‌వారు వాంఛించడంలేదని, అందుచేత ఆ దేశంలో కాస్టింగ్స్‌కు కూడా విశేషమైన మార్కెట్ లభించగలదని అయన వివరించారు.

కొనగోలుదారులు నాణ్యాన్ని కోరతారని, మన వస్తువుల ధరలలో కూడా కొంత తగ్గుదల అవసరమన్న అభిప్రాయం వారిలో కలదని అయన చెప్పారు.

ఉత్పత్తి వ్యయాన్నిగురించి మాట్లాడుతూ భవనాల నిర్మాణ వ్యయం హెచ్చుగా వుండడంవల్ల ధరలు అధికంగా వుంటున్నవని, భవన నిర్మాణాన్ని చౌకగా సాగించడానికి అనువైన పద్ధతులను తమగొనాలని శ్రీరావు సూచించారు.

తెనాలి రైల్వేస్టేషన్ ఓవర్-బ్రిడ్జి విస్తరణ

శ్రీ పి. ఆర్. చోప్రా వివరణ

తెనాలి, సెప్టెంబరు 21 — విజయవాడలోని సదరన్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ పి. ఆర్. చోప్రా తెనాలి రైల్వే స్టేషన్ భవనం మొదటిఅంతస్తులో నిర్మించిన నలుగు ప్లాట్‌ఫారంగు రూములకు విస్తరణ ఉదయం ప్రారంభోత్సవం చేశారు.

స్టేషన్‌మాస్టర్ శ్రీ ఎం. హనుమంతరావు స్వాగతం చెప్పారు.

శ్రీ ఎం సత్యనారాయణస్వామి రైల్వే స్థానిక ఉద్యోగుల తరపున డివిజనల్ సూపరింటెండెంట్‌కు మెమొరాండం సమర్పించారు. స్టేషన్‌లోని ఫుట్ ఓవర్-బ్రిడ్జిని పశ్చిమ భాగంలోని గూడ్సు షెడ్‌కు, రైల్వే క్వార్టర్స్‌కు విస్తరింపచేయాలని ఆ మెమొరాండంలో కోరారు.

శ్రీ చోప్రా బదులుపలుకుతూ, ఫుట్ ఓవర్-బ్రిడ్జి విస్తరణ కార్యక్రమం మంజూరైనదని, వచ్చే సంవత్సరం జనవరినాటికి దాన్ని పూర్తిచేయడానికి శక్తికొద్దీ కృషి చేయగలమని తెలిపారు.

రైలు పెట్టెల పారిశుద్ధ్య సమస్యలను పరిరక్షించదలచిన అవసరాన్ని అయన స్మరించారు.

రైల్వే వినియోగదారులకు ఉత్తమ సేవ చేయడం ఉద్యోగుల లక్ష్యం కావాలని అయన ఉద్బోధించారు.

డివిజనల్ ఇంజనీరు శ్రీ కె. సూర్యనారాయణ వందనసమర్పణం చేశారు.

సంజీవయ్య, రఘురామయ్యగార్ల మద్రాసు పయనం

హైదరాబాద్, సెప్టెంబర్ 21— కేంద్ర మంత్రులు శ్రీ డి. సంజీవయ్య, శ్రీ కె. రఘురామయ్య, రాష్ట్రమంత్రి శ్రీ ఎన్. కుర్మారెడ్డి నేడు మద్రాసు వెళ్ళారు.

శ్రీ రఘురామయ్య శుక్రవారంనాడు తిరిగి హైదరాబాద్ వస్తారు. శ్రీ సంజీవయ్య ఎఐసిసి. సమావేశంలో పాల్గొనడానికి ఎన్నికలకం వెడతారు.

క్రీడాభిరామం

ఇండియాలో ఫిలిప్పీన్స్ జట్టు కార్యక్రమం

మద్రాసు, సెప్టెంబరు 21— అక్టోబర్ రెండవ తేదీన ఇక్కడకు రానున్న ఫిలిప్పీన్స్ బ్యాస్కెట్‌బాల్ జట్టు ఇండియాలో నీడు పెట్టులలో పాల్గొంటుంది.

ఈ విషయాన్ని భారత బ్యాస్కెట్ బాల్ సమాన్య కార్యదర్శి శ్రీ జె. వి. పాలీవాల్ పత్రికలవారికి తెలియజేశారు.

ఫిలిప్పీన్స్ జట్టు అక్టోబర్ 3, 9 తేదీల మధ్య జరగనున్న ఫ్రీ ఆసియన్ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొంటుంది.

ఇండియాలో ఫిలిప్పీన్స్ జట్టు పర్యటన కార్యక్రమం:

అక్టోబర్ 2— మద్రాసు ఆగమనం; అక్టోబర్ 3-9 తేదీలమధ్య ఫ్రీ-ఆసియన్ ఛాంపియన్ షిప్ పోటీలు. మొదటి రెండు మద్రాసులో అక్టోబర్ 11వ తేదీన, రెండవ రెండు 14వ తేదీన కోయంబత్తూరులో, మూడవ రెండు 17వ తేదీన బెంగుళూరులో, నాల్గవ రెండు 21వ తేదీన విల్వారా (రాజస్థాన్)లో, 23వ తేదీనధిల్లీలో అయిదవ రెండు, 26వ తేదీన అలహాబాద్‌లో ఆరవ రెండు (దీన్ని ఇంకా అమోదించవలసి వుంది) ఏడవ రెండు 31వ తేదీన కలకత్తాలో, కలకత్తా నుంచి ఈ జట్టు మనీలా వెళుతుంది.

జూనియర్ క్రికెట్ పోటీలో ఆంధ్రపై కేరళ పైచేయి

వెంకటగిరి, సెప్టెంబర్ 21— ఇంటర్ స్టేట్ జూనియర్ క్రికెట్ పోటీలో ఆంధ్ర జట్టుపై కేరళ 15 పరుగుల అధికత సంపాదించింది.

ఆదివారం రెండవ రోజు ఆట ముగిసే సరికి కేరళ జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో మూడు వికెట్ల నష్టానికి 68 పరుగులు చేసింది.

మొదటి ఇన్నింగ్స్‌లో కేరళ 244, ఆంధ్రా 239 పరుగులు చేశాయి.

రైల్వేక్రికెట్ పోటీలలో దక్షిణమండల ఆధిక్యం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21— ఫిరోజ్‌షా కోట్లామైదానంలో జరుగుతున్న రైల్వే క్రికెట్ పోటీలలో తూర్పుమండలంపై దక్షిణమండలం విన్న అధిక్యత సంపాదించింది.

దక్షిణమండలంలో మీడియమ్ పేస్ బౌలర్ చంద్రశేఖరరావు విన్న తూర్పుమండలంలో నాల్గువికెట్లను నష్టపరచి తన జట్టుకు అధిక్యత సంపాదించారు.

విన్న ఆట ముగిసేసరికి దక్షిణమండలం జట్టు ఆరు వికెట్ల నష్టానికి 245 పరుగులు చేసింది. ఆ తర్వాత తూర్పుమండల జట్టును 175 పరుగులకు ఔట్‌చేసింది. ఈ పోటీలో మొదటి ఇన్నింగ్స్ అధిక్యతవల్ల అయిదు పాయింట్లు సాధించిన దక్షిణమండలం జట్టు రెండు పోటీలలోను మొత్తం ఎనిమిది పాయింట్లు గెలుచుకొన్నది.

స్కోర్: దక్షిణ మండలం: అత్త 6 వికెట్లకు 245 పరుగులు; తూర్పుమండలం: 170 పరుగులు.

సైక్లింగ్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టు

హైదరాబాద్, సెప్టెంబర్ 21—పాటియాలా, చండీఘర్‌లలో అక్టోబర్ 10 నుంచి 19 వ తేదీవరకు జరగనున్న 21వ జాతీయ సైక్లింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టు పాల్గొంటుంది.

ఆంధ్రప్రదేశ్ పురుషుల జట్టులో ఈ క్రింది వారు వుంటారు: పి. సి. లారెన్స్ (కైసైన్) బి. లక్ష్మణరావు, కె. బాబు ఎస్. మోహనరావు, ముంతాజ్ అహమ్మద్, షేక్ బాబుజా.

బాలికల జట్టు: మీరాషిండే, జయశ్రీ ఆర్డార్.

ఈ జట్టు అక్టోబర్ తొమ్మిదవ తేదీన బయలుదేరి ఢిల్లీ వెళుతుంది.

డేవిస్‌కప్ తూర్పుమండలం ఫైనల్స్ పోటీలకు ఆర్. కృష్ణన్

మద్రాసు, సెప్టెంబర్ 21—ఇండియన్ డేవిస్ కప్ జట్టు నాయకుడు ఆర్. కృష్ణన్ ఈ నెల సెప్టెంబర్ 30, అక్టోబర్ 1, 2 తేదీలలో టోక్యోలో జరగనున్న తూర్పుమండలం ఫైనల్స్‌లో పాల్గొనగలనని చెప్పారు.

ఈ 23వ తేదీన కలకత్తావెళ్ళి మిగిలిన ఆటగాళ్ళతో కలసి టోక్యో వెళ్ళనున్నట్టు అయన తెలియజేశారు.

భారతజట్టులో ప్రేమ్‌జిత్‌లాల్, జైదీప్ ముఖర్జీలు సభ్యులు.

టెహరాన్‌లో జరిగిన అంతర్జాతీయ పోటీలలో తన కాలికి తగిలిన గాయం మానిపోయినదని, టోక్యో పోటీలలో పాల్గొనగలనని ఆర్. కృష్ణన్ విన్న ఒక ప్రకటనలో వివరించారు.

అయిదవ అంధ్రప్రదేశ్ నేతాజీ టోర్నమెంట్స్

కొత్తగూడెం, సెప్టెంబరు 21— అయిదవ ఆంధ్రప్రదేశ్ నేతాజీ టోర్నమెంట్స్ ఇక్కడ అక్టోబరు 27 నుంచి 30 వ తేదీ వరకు జరుగుతాయి.

ఫుట్‌బాల్, వాలీబాల్, బాడ్మింటన్, టేబుల్‌టెన్నిస్ సింగిల్స్, డబుల్స్ పోటీలకు ఎంట్రీలను అక్టోబర్ 12 వ తేదీలోగా సెక్రటరీకి పంపవచ్చు.

పూర్ణ-బాబు మెమోరియల్ చెస్సుగుడు పోటీలు

విజయవాడ, సెప్టెంబర్ 21— పూర్ణ-బాబు మెమోరియల్ అధ్యర్యాన విజయవాడ సత్యనారాయణపురంలో అక్టోబరు 20, 21, 22 తేదీలలో "చెదరంగము, (సీనియర్స్ మాత్రమే), నాలు పోటీలు (కృష్ణా) జిల్లా స్థాయిలో జరుగుతాయి.

పోటీలలో పాల్గొనే టీములుగాని సంఘాలుగాని, అక్టోబరు 10వ తేదీ లోపల దరఖాస్తులను ఈ క్రింది చిరునామాకు పంపవచ్చు. పూర్ణ-బాబు మెమోరియల్, నెహ్రూ చౌక్, సత్యనారాయణపురం, విజయవాడ-3

మార్కాపురం తాలూకాలో మంచినీటి ఎద్దడి

తీర్చడానికి కలెక్టరు ఉత్తర్వు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మార్కాపురం, సెప్టెంబరు 21— ఇక్కడకు మొన్న కర్నూలుజిల్లా కలెక్టరు శ్రీ ఎన్. వి. సదాశివన్ వచ్చిన సందర్భంగా మార్కాపురం తాలూకా కొలుకుల పంచాయతీ అధ్యక్షులు శ్రీ యక్కలి సత్యనారాయణ తదితరులు అయనను కలిసి, త్రాగడానికి నీరు లేని దుస్థితిలో గ్రామప్రజలు వున్నారని రెండు మైళ్ళ దూరం వెళితేనే తప్ప నీరు లభించడంలేదని తెలియజేశారు.

కలెక్టరులారీద్వారా నీటివినరపరాచేయించవలసినదిగా స్థానికాధికారులకు వెంటనే ఆదేశమిచ్చారు.

తాలూకా చాల గ్రామాలలో బావులు పట్టిపోతున్నాయి. పైరులకుకూడా నీరులేక ఎండిపోయే దుస్థితిలో వున్నాయి.

మార్కాపురంలో కాలేజి భవనాల నిర్మాణానికి స్థలం

మార్కాపురంలో కాలేజి భవనాల నిర్మాణానికి తగు స్థలం మంజూరుచేయించవలసినదిగా శ్రీ వానపల్లి సత్యనారాయణ కాలేజి కమిటీ తరపున శ్రీయుతులు జి. మురారిగుప్త, రామదుగు రామయ్య ప్రభృతులు కలెక్టరును అభ్యర్థించారు. కలెక్టరు స్థలాలను పరిశీలించారు.

ఆక్రమణల తొలగింపు సమస్య

కలెక్టరు పట్టణంలో రెవెన్యూ డివిజనల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు.

పట్టణ వహకార గృహ నిర్మాణ సంఘం అధ్యక్షులు శ్రీ ఓ. వి. రమణయ్య, ఇతర సభ్యులు కలెక్టరును కలుసుకొని తాము తలపెట్టి, నిర్మాణాలు కొనసాగిస్తున్న జవహర్ నగర కాలనీలో తూర్పు వైపున వున్న ఆక్రమణలు తొలగిస్తే అందరికీ ఉపయోగిస్తుందని, దానిని పబ్లిక్ స్కూల్, పార్కు, ఆట స్థలం, మార్కెటు నిర్మాణానికి ఇప్పించవలెనని విజ్ఞప్తిచేశారు. కలెక్టరు శ్రీ ఎన్. వి. సదాశివన్ సావధానంగా విని, 28వ తేదీన కర్నూలులోఈ సమస్యను పరిష్కరిస్తామని వాగ్దానం చేశారు.

ఆహార కల్తీ నిరోధక చట్టం సవరణ

అవసరమని కిరాణా వర్తక సమావేశంలో సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబర్ 21—రాష్ట్ర పరిస్థితులకు అనుగుణంగా ఆహార కల్తీ నిరోధక చట్టంలో మార్పులు, చేర్పులు చేసుకునేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఇవ్వాలని కావలసిన ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఇక్కడ జరిగిన సభలో పేర్కొన్నారు.

రాష్ట్ర కిరాణా వర్తకుల కార్యాచరణ సమితి ఆధ్వర్యాన ప్రజా ప్రతినిధుల సమావేశం గుంటూరు జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ మేడూరి నాగేశ్వరరావు అధ్యక్షతన మంగళవారంలో జరిగింది.

గుంటూరు, కృష్ణా జిల్లాలకోసం వర్తకులు, శాసనసభ్యులు శ్రీయుతులు వెల్లంకి విశ్వేశ్వరరావు, పేట బాపయ్య, డాక్టర్ టి. వి. ఎస్ కలవతిరావు, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు శాసనమండలి సభ్యులు శ్రీయుతులు వెవిగళ్ళ సత్యనారాయణ, అప్పికట్ల జోసెఫ్, శ్రీరామమూర్తి, పార్లమెంటుసభ్యులు శ్రీ వి. సి. కేశవరావు ప్రభృతులు సభకు హాజరయారు.

కార్యాచరణసమితి కన్వీనర్ శ్రీ కోళయ్య స్వాగతం చెబుతూ ప్రజాప్రతినిధులు వర్తకుల సమస్యలను అవగాహనచేసుకునేందుకు ఈ సభ ఏర్పాటు చేయబడిందని అన్నారు.

ఆహార కల్తీ నిరోధక చట్టంలోని సాధక బాధకాలను అయనవి వరించారు. చట్టాన్ని అమలుపరచే అధికారుల చర్యలవల్ల తమ తీవ్రఇబ్బందులని వెలిబుచ్చారు.

ఉత్పత్తి స్థానంలో జరిగే కల్తీని అరికట్టాలన్నారు. అవతికాలంలోనే వ్యాపారం స్తంభించవచ్చే పరిస్థితి వచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వాన్ని బెదరించే దృష్టితో తాము ఈ నడికి పంకల్పించడంలేదని పేర్కొన్నారు.

అధ్యక్షులు శ్రీ మేడూరు నాగేశ్వరరావు ప్రసంగిస్తూ ఆంధ్ర రాష్ట్రంలోనే కాకుండా భారతదేశంలో ప్రతి చోటా కల్తీ నిరోధక చట్టం విషయంలో ఆందోళన నెలకొందన్నారు. వర్తకులు ప్రభుత్వానికి సూచనలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

వర్తకసంఘం కార్యదర్శి శ్రీ కొనిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉత్పత్తి స్థానంలో కల్తీ జరిగితే చిల్లర వర్తకులను అరెస్టుచేసి భయోత్పాతం కలుగజేయడం న్యాయంకాదని అన్నారు.

వర్తకసంఘ అధ్యక్షులు శ్రీ పువ్వాడ వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ, వర్తకులకు ప్రజలకు విరళాలు నుంచి అవినాభావ సంబంధాలు కలవని, వారిని ఇబ్బంది పెట్టడం, తమ అభిమతం కాదని, ప్రజలు, ప్రజా ప్రతినిధులు తమ సమస్యలవల్ల సహకారం చూపాలని కోరారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ వర్తకులు జాతీయ ఉద్యమానికి లోగడ నట్టుకొమ్మగా వున్నారని, వారికికూడా దేశాభిమానం కలదని అన్నారు. చిన్నవర్తకులను ప్రభుత్వం విర్లా, తాత్కాలికంగా భావించకూడదని అన్నారు.

దేశ ద్రోహకరమైన విషయాలలో అరెస్టులు చేయవల్సిన ఉన్నలో మట్టి కలిసిపోయిందని కేసులు పెట్టడం భావ్యంకాదన్నారు.

చట్టాన్ని తయారుచేసేటప్పుడు ప్రభుత్వం తీసుకునే శ్రద్ధ చట్టాన్ని అమలుజరిపేటప్పుడు కూడా చూడాలని అన్నారు.

ఉత్పత్తి స్థానంలోనే కల్తీని నిరోధించాలని అన్నారు. పోలీసులకు అధికారాలు ఎక్కువ చేయడంవల్ల ఈ అనర్థకం వచ్చిందని అన్నారు.

ముఖ్యమంత్రి, వర్తకులు, అధికారుల సమావేశమై సమస్యలను చర్చించి కొన్ని నిర్ణయాలకు రావడం మంచిదని సూచించారు.

వర్తకులను ఇరకాటపరచడంవల్ల ఆహార కల్తీని అరికట్టలేమని పేర్కొన్నారు.

కావలసమ్యులు డాక్టర్ టి.వి.ఎస్ కలవతిరావు ప్రసంగిస్తూ, ఈ సమావేశంలో వర్తకులు కొన్ని నిర్మాణాత్మకమైన సూచనలు చేస్తారని భావించామని, అలా జరగలేదని అన్నారు.

బ్లాక్ మార్కెట్ అంటే వర్తకులనే భావించరాదని, చెయ్యకూడని పని చేసిన వారందరు అ వర్గానికే చెందుతారని అన్నారు.

దేశం పాత వ్యవస్థలోంచి కొత్త వ్యవస్థలోకి మారేటప్పుడు కొన్ని అసుకొని చిక్కులు ఎదురవుతాయని అన్నారు. ఈ జటిల సమస్యా పరిష్కారానికి వర్తకులు, ప్రజాప్రతినిధులు, ప్రజా ప్రతినిధులతో కలసిన ఒక రాయబార వర్గం ముఖ్యమంత్రిని కలవడం అవసరమని సూచించారు.

శ్రీయుతులు వెవిగళ్ళ సత్యనారాయణ, రాంకర్ అధ్యక్షులు శ్రీ పర్చిపుడను వెంకటసుబ్బారావు, వి. సి. కేశవరావు, అప్పికట్ల జోసెఫ్, వెల్లంకి విశ్వేశ్వరరావు, పేట బాపయ్య ప్రభృతులు ప్రసంగించారు.

అదిలాబాద్‌లో కవి సన్మానం

అదిలాబాద్, సెప్టెంబర్ 21 — కిందటవారం ఇక్కడ నిర్మల్ కవి శ్రీ పెరుమాళ్ళ అవధ్యులకు సన్మానం జరిపారు.

జిల్లా విద్యాధికారులు గవర్నమెంట్ మల్టీపర్పస్ హైస్కూలులో ఈ ఉత్సవాన్ని ఏర్పాటుచేశారు. కలెక్టర్ శ్రీ కె. రంగారావు కవికి సన్మానం జరుపుకుంటారు.

జిల్లా విద్యాధికారి శ్రీ రాధాకృష్ణమూర్తి సభికులకు స్వాగతం చెప్పారు. అయన విద్యార్థుల సాంస్కృతిక సంఘానికికూడా ప్రారంభోత్సవం చేశారు.

భవిష్యత్తులో నీకు సహాయ పడడానికి ఒక చిన్న బహుమానం ఇస్తున్నాను. తీసుకో, అబ్బాయి!

చాల సంతోషం నాన్నా! అయితే ఇదేమిటి?

పదుహేను వందల రూపాయలు. నగదుగా రూపంలో కాదు నుమా! యూనిట్లలో ఇస్తున్నాను!

యూనిట్లా? అవేమిటి?

అవును. యూనిట్ ట్రస్ట్‌నుంచి వచ్చిన యూనిట్లు. ప్రతి యూనిట్ పది రూపాయల విలువచేస్తుంది. యూనిట్లలో వున్న డబ్బు అంతా వివిధ కంపెనీలలో పెట్టుబడి పెట్టబడి వుంది. ఇలాంటి సౌకర్యం ఒకప్పుడు కేవలం పెద్ద ధనవంతులకు మాత్రమే వుండేది.

అయితే యూనిట్లపై వచ్చే ఆదాయం ఏమిటో?

నేను కొన్న యూనిట్లపైన గత సంవత్సరం 7 శాతం ఆదాయం వచ్చింది. నాకు వచ్చిన డివిడెండు మొత్తాన్ని తిరిగిపెట్టుబడి యూనిట్లు కొనడానికి ఉపయోగించాను. నీవుకూడా ఇదేవిధంగా చేయాలని నా కోరిక—ఉ విధంగా చేస్తే నీ డబ్బు వృద్ధి అవుతుంది. నీ మూలధనం పెరగడానికి వీలవుతుంది. యూనిట్లలో పెట్టుబడి ఆదర్శవంతమైనదని అనుభవంవల్ల నీకే తెలుస్తుంది. నీకు శ్రమం తప్పకుండా ఆదాయం వస్తుంది. అంతేకాదునుమా! రూ. 1000/-ల వరకు ఆదాయపు పన్ను వుండదు. వివిధ కంపెనీలలో పెట్టుబడి పెట్టడం జరుగుతుంది కనుక నీ మూలధనానికి భద్రతవుంటుంది. ఇంకో విశేషమేమంటే, నీకు డబ్బు చాల అవసరమైనప్పుడు యూనిట్లను యూనిట్ ట్రస్టుకు తిరిగి అమ్మివేయవచ్చు.

మంచిది నాన్నా, యూనిట్లద్వారా డబ్బు పొదుపు చేయడం ఒక మంచి ఆలోచన అని అనుకొంటాను!

యూనిట్లు ఎట్లు కొనాలి: యూనిట్లను మీ పోస్టు ఆఫీసునుంచి కానీ, ప్రముఖ బ్యాంకుల బ్రాంచీలనుంచి కానీ, లేక అనుమతించబడిన స్టాక్ బ్రోకర్లవద్దనుంచి కానీ, లేక ట్రస్ట్ ఏజెంట్ల వద్దనుంచి కానీ కొనవచ్చును. క్రయ విక్రయాల వివరాలు పత్రికలలో యూనిట్‌చేత ప్రతి దినం ప్రకటించబడుతాయి.

యూనిట్ ట్రస్ట్‌లో పెట్టుబడి పెట్టండి ఈ పెట్టుబడి అత్యుత్తమమైనది

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా

45, వీర్ నారిమన్ రోడ్, ఫోర్ట్, బొంబాయి-1
*రిజర్వు బ్యాంకు బిల్డింగు, మద్రాసు-1
*3, కౌన్సిల్ హౌస్ స్ట్రీట్, కలకత్తా-1

UNIT TRUST OF INDIA

DVM-66/356

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., VIJAYAWADA—2.
Editor: Maria Vankateswara Rao.

సేల్స్‌టాక్స్ సవరణ చట్టంవల్ల నష్టాలు

రెవిన్యూ బోర్డు సభ్యులకి అద్దె వర్కింగ్ రైస్‌మిల్లర్ల వివరణ

విజయవాడ, సెప్టెంబర్ 21—ఆంధ్రప్రదేశ్ అద్దె వర్కింగ్ రైస్‌మిల్లర్స్ తరపున శ్రీయుతులు తుమ్మల గోపాలకృష్ణయ్య, పేకేటి కృష్ణమూర్తి, గద్దె వెంకటకృష్ణయ్య, కొల్లి సుబ్బయ్య రెవిన్యూ బోర్డు ప్రథమ సభ్యులు శ్రీ ఎం.టి.ఇ జాను కలుసుకొని అయనకు విజ్ఞప్తి పత్రం సమర్పించారు.

1963 సంవత్సరంలో సేల్స్ టాక్స్ సవరణ చట్టం ద్వారా అద్దె వర్కుమిల్లుల వారికి కలుగుతున్న ఇబ్బందులను వారు శ్రీ రాజుకు వివరించారు. చంటనే తగు చర్య తీసుకుంటామని శ్రీ రాజు వారికి హామీ ఇచ్చారు.

అద్దె వర్కుమిల్లర్ల సమస